# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

# DEBATES

**అధికార నివేదిక**

OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 22, 2016

**TUESDAY, THE 22nd MARCH, 2016**

14వ శాసన సభ 7 వ సమావేశం, వాల్యూం– 12 నంబరు–6

**14TH L.A. VII – SESSION, VOL-12 No.6**

శక సంవత్సరం–1937, ఫాల్గుణ–14

**14-** Phalguna**, 1937 – S.E.**


**శాసన సభ సచివాలయం**

**పబ్లిక్ గార్డెన్స్**

**హైదరాబాదు– 500 004.**

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS, NAMPALLY**

**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**

(ఏడవ సమావేశము ః పదకొండవ రోజు )

**మంగళవారం, మార్చి 22, 2016**

**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు –సమాధానములు | ..... | 5–45 |
| 3. | జీరో అవర్ | ..... | 46–55 |
| 4. | వాయిదా తీర్మానం | ..... | 55 |
| 5. | ఆర్థిక పద్దులు సభకు సమర్పణ | ..... | 56–57 |
| 6. | ఆర్థిక పద్దుల పై చర్చ | ..... | 57–86 |
| 7. | జలదినోత్సవం సందర్భంగా గౌ.ముఖ్యమంత్రిచే ప్రకటన మరియు చర్చ | ..... | 86–110 |
| 8. | సభా వాయిదా ( మధ్యాహ్నం గం. 2.17 ని.లకు. ) | ..... | 110 |


**అనుబంధం:**


I) కోత ప్రతిపాదనలు సభకు సమర్పణ(87-110)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## మంగళవారం, 22వ తేది, మార్చి 2016

* * *

**(సభ ఉ.9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)**

(వైఎస్సార్‌సీపీ సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు వచ్చారు)

MR.SPEAKER: Now Question Hour. Question No.2280 (101). Minister for Municipal Administration.

ప్రశ్న నెం.2280 (101)

శ్రీ వాసుపల్లిగణేష్ కుమార్, ఎమ్మెల్యే.

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;

అ) వైజాగ్‌లోని మునిసిపలు స్టేడియం (ఇందిరా ప్రియదర్శిని స్టేడియం) స్థాయిని పెంచి, ఆధునీకరించడంకోసం ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) ఉడా బృహత్ ప్రణాళిక ప్రకారం ప్రపంచ బ్యాంకు సహాయం క్రింద జివిఎంసి నగర అభివృద్ధి ప్రణాళిక (సిడిపి) క్రింద ఏదేని కేటాయింపును చేయడమయిందా; అయితే ఆ వివరాలేమిటి?

**గౌ. పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి.నారాయణ):**

అ) లేదండీ, ప్రస్తుతం, విశాఖపట్నంలోని మునిసిపలు స్టేడియం గ్రౌండుల (ఇందిరా ప్రియదర్శిని స్టేడియం) స్థాయిని పెంచడానికి లేదా ఆధునికీకరించడానికి అట్టి ప్రతిపాదన ఏదీ లేదు. పెవిలియన్ భవనం మరియు గ్యాలరీలు ఉడా భారీ మరమ్మత్తులను చేపట్టింది. అంతేగాక, కార్పోరేషనులో బడ్జెట్ లభ్యత ఆధారంగా స్టేడియం ఆధునికీకరణ పనులను చేపట్టడమవుతుంది.

ఆ) లేదండీ, నగర అభివృద్ధి ప్రణాళిక (సిడిపి) క్రింద మునిసిపలు స్టేడియం గ్రౌండుల (ఇందిరా ప్రియదర్శిని స్టేడియం) అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఎటువంటి కేటాయింపు చేయలేదు. ఉడా బృహత్ ప్రణాళికకు తగినట్లుగా సిడిపిని రూపొందించడమయింది.

శ్రీ వాసుపల్లిగణేష్ కుమార్(విశాఖపట్నం-దక్షిణం) : అధ్యక్షా, ధన్యవాదాలు. రెండు ప్రశ్నలకు మంత్రిగారి నుంచి లేదండీ అని సమాధానం రావడంతో చాలా బాధ అనిపించింది. మంత్రిగారు ఈ విషయం  పునరాలోచించాలి. జీవీఎంసీ కమీషనర్ కూడా దీని విషయంలో దృష్టి పెట్టాలి. ముఖ్యంగా చెప్పాలంటే 1987లో జరిగిన అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్  ఇందిరా ప్రియదర్శిని మునిసిపలు క్రికెట్ స్టేడియం విశాఖపట్టణాన్ని ప్రపంచ స్థాయిలోకి తీసుకెళ్లినది. దాని సీటింగ్ సామర్థ్యం 25వేలు. మనం ముందుగా కృతజ్ఞతలు తెలపాల్సి వస్తే అప్పటి మేయర్ డి.వి.సుబ్బారావుగారికి చెప్పాలి. బిసిసిఐ కోరిక మేరకు కేవలం మూడు నెలలలోనే దాని నిర్మాణం పూర్తి చేసి మూడు రోజుల అంతర్జాతీయ మ్యాచ్‌ను వెస్ట్ ఇండీస్‌తో ఆడించడం జరిగింది. వివ్ రిచర్డ్స్, వివియన్ రిచర్డ్స్, మాల్కం మార్షల్ లాంటి దిగ్గజాలు ఆ స్టేడియంలో ఆడారు. ఆ తరవాత దానిలో  ఆంధ్రా క్రికెట్ ఆసోసియన్ ద్వారా అంతర్జాతీయ మ్యాచ్‌లు కూడా ఆడారు. మొదటి అంతర్జాతీయ వన్ డే క్రికెట్ మ్యాచ్ న్యూజిలాండ్-ఇండియా మధ్య జరిగింది. కృష్ణమాచార్య శ్రీకాంత్ గారు ఆ మ్యాచ్‌లో 70 పరుగులుచేసి 5 వికెట్లు తీసి, ఒక క్యాచ్ పట్టి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. అప్పటినుంచి ఇంటర్నేషనల్ మ్యాచ్‌లకు స్టేడియంగా దానిని పరిగణించడం జరిగింది. 5 అంతర్జాతీయ మ్యాచ్‌లు అక్కడ జరిగాయి. 2003 సంవత్సరంలో అక్కడ విడిసిఏ కొత్త స్టేడియం నిర్మాణం చేయడంతో ఈ స్టేడియాన్ని ఎవరూ పట్టించుకోలేదు. కొత్త ఒక వింత పాత ఒక రోత అన్నట్లుగా ఈ క్రికెట్ స్టేడియాన్ని జీవిఎంసీకి అప్పగించారు. అప్పటినుంచి అది నిరాదరణకు గురైనది. అప్పటి పోలీసు కమీషనర్ కోరిక మేరకు రెండు నెలల కోసం సీఆర్‌పిఎఫ్‌కు అప్పగించగా వారు 2013 వరకు ఆ క్రికెట్ స్టేడియాన్ని ఖాళీ చేయలేదు. 2013లో అక్కడ జోనల్ కమీషనర్‌గా పనిచేసిన వై.శ్రీనివాస్ చొరవవల్ల సీఆర్‌పిఎఫ్ వారు ఆ స్టేడియాన్ని ఖాళీ చేశారు. ఆ తరవాత సుమారు 5కోట్లు ఖర్చు చేసి ఆ స్టేడియానికి మరమ్మతులు చేశారు. కొత్తగా నిర్మించిన స్టేడియానికి రూ.20 కోట్లు అయితే పాత స్టేడియం రిపేర్లకు రూ.5కోట్లు వెచ్చించారు. కానీ ఏమాత్రం ప్రమాణాలకు అనుగుణంగా లేదు. ఆ స్టేడియాన్ని మునిసిపల్ కార్పోరేషన్ వారు ఎందుకు వాడుతున్నారో జీవిఎంసి కమీషనర్ చెప్పాలి. ఆ క్రికెట్ స్టేడియాన్ని డంపింగ్ యార్డుగా, లేదంటే మునిసిపల్ కార్పోరేషన్‌కు చెందిన పాత వాహనాలు పెట్టడానికి, డంపింగ్ మెషీన్ల రిపేర్లు చేయడానికి వినియోగిస్తున్నారు. దీనిపై క్లారిటీ

కావాలి. ఆ స్టేడియం సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో నగరం నడిబొడ్డున ఉంది కానీ దానిని నగర కార్పోరేషన్ డంపింగ్ యార్డుగా తయారుచేసింది.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఘన చరిత్ర ఉంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా నేషనల్ గేమ్స్, ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, ప్రపంచ మిలటరీ గేమ్స్, వరల్డ్ చెస్ కాంపిటీషన్స్ నిర్వహించింది. కాబట్టి తెలుగుదేశం పార్టీ మరలా అధికారంలోకి రావడంతో ప్రజలందరూ అటువంటి క్రీడలు రాష్ట్రంలో నిర్వహిస్తారని ఆశిస్తున్నారు. ఈ క్రికెట్ స్టేడయానికి పూర్వ వైభవం చంద్రబాబు నాయుడుగారు తీసుకువస్తారని ఆశిస్తున్నారు. అటువంటి స్టేడియం గురించి మంత్రిగారు పునరాలోచించి దానిలో మంచి సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం చేయాలి. మన రాష్ట్రం విడిపోయిన తరవాత మన రాష్ట్రానికి సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ లేదు కాబట్టి మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు, అథ్లెటిక్స్ ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి సైక్లింగ్ ట్రాక్, టెన్నిస్ కాంప్లెక్, జిమ్నాసియం, బాక్సింగ్, రెజ్లింగ్, బాడీ బిల్డింగ్ వసతులు లేవు. ఫుట్‌బాల్ స్టేడియం కానీ, తదితర సౌకర్యాలు లేవు. కావున వీటన్నింటికీ అనువైన ప్రదేశం విశాఖపట్నం నగరం నడిబొడ్డున ఉన్న ఇందిరా ప్రియదర్శిని క్రికెట్ స్టేడియం. ఆ స్టేడియం 15 ఎకరాల విస్తీర్ణంలో సరిపోయేంత పార్కింగ్ స్థలం కూడా ఉంది. విశాఖపట్నం వాతావరణం బాగుంటుంది. ఆ ప్రాంగణంలో 100 మంది క్రీడాకారులకు సరిపడేలా అకామిడేషన్ నిర్మిస్తే బాగుంటుంది. తద్వారా మంచి అంతర్జాతీయ ప్రమాణాలతో ఆ స్టేడియంను తీర్చిదిద్దవలసిందిగా కోరుతున్నాను. రాబోయే రోజులలో అంతర్జాతీయ క్రీడలు నిర్వహించడానికి అనువైన ప్రాంతం కాబట్టి అక్కడ క్రీడాసౌకర్యాలు పెంచవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రశ్న గురించి విశాఖపట్నం నగర మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ కూడా హైదరాబాదుకు రావలసి ఉంది. నిన్న రాత్రి ఫోన్ చేసి ఈ ప్రశ్నను వాయిదా వేసుకోమని కోరారు. దానిని బట్టి కమీషనర్‌కు ఈ స్టేడియంపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అర్థం అవుతుంది. ఈ సేడియాన్ని అభివృద్ధి చేయడానికి గతంలో 17వ తేదీన కూడా ఈ ప్రశ్న చర్చకు రావలసి ఉన్నా హెరిటేజ్‌పై చర్చ వలన ఆ రోజు చర్చకు రాలేదు. మంత్రిగారు ఈ విషయంలో దృష్టి పెట్టాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం-ఉత్తరం)ః అధ్యక్షా, గౌరవసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్‌గారు ఇంతకు ముందు మాట్లాడారు. నేను చూసిన కమీషనర్లలో ప్రస్తుత కమీషనర్ చాలా మంచి కమీషనర్. ఆయన ఏమైనా ఇతర కారణాలతో రాకపోయి ఉండవచ్చు. కానీ ఆయన కమీషనర్‌గా వచ్చిన తరవాత విశాఖపట్నాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందనే మాట మాత్రం వాస్తవం. విశాఖపట్నంలో ఇందిరా ప్రియదర్శిని ఇండోర్ స్టేడియం ఉంది. దానిని కూడా అభివృద్ధి చేయాల్సిన

బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. విశాఖపట్నంలో మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మిత్రులు గణేష్ కుమార్ గారు చెప్పిన విధంగా ఒక స్టేడియం వారి నియోజకవర్గంలో ఉంది, రెండో స్టేడియం నా నియోజకవర్గంలో ఉంది. కానీ వాటిలో బాత్‌రూమ్స్ గానీ సరైన మౌలికవసతులు సరిగా లేవు. దానికి కొంత ప్రత్యేక గ్రాంటు ఇచ్చి అభివృద్ధి చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఆ స్టేడియంలో ఎయిర్ కండిషన్ ఉంది గానీ లోపల కూర్చుంటే చెమటలు పడతాయి. ఎ.సి. ఆన్ అయి ఉంటుంది కానీ చెమటలు పడతాయి ఎందుకంటే వాటి నిర్వహణ సరిగాలేదు. కిటికీలు తెరిచే ఉంటాయి. అక్కడ బాత్‌రూంల నిర్వహణ కూడా సరిగా లేదు. లోపలికి వెళితే బయటకు రావడం కష్టం, స్పృహ కోల్పోయే పరిస్థితి వసుంది. దయచేసి ఆ స్టేడియంలో మరమ్మతులు నిర్వహించి క్రీడాకారులకు సాధనకు అనుకూలంగా ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయాల్సిన అవసరముంది. విశాఖపట్నంలో క్రీడలు అభివృద్ధి చేయడానికి పూర్తిగా ప్రభుత్వం సహకరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.నారాయణ(పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామంత్రి)ః అధ్యక్షా, హుద్‌హుద్ తుపాను వచ్చినపుడు ఆ స్టేడియం చాలావరకు దెబ్బతిన్నది. ఆ తరవాత రూ.1.3కోట్లు ఖర్చు పెట్టి పెవిలియన్, గ్యాలరీ రెండింటినీ మరమ్మతు చేశారు. ఇపుడు సభ్యులు మాట్లాడుతూ అక్కడ టాయిలెట్స్, ఎ.సి. సరిగా లేవని అంటున్నారు. వెంటనే వాటిని సరిచేయడానికి ఆదేశాలివ్వడం జరుగుతుంది. క్రీడా ప్రాధికార సంస్థతో మాట్లాడి ఏ విధంగా చేస్తే బాగుంటుందో చూసి చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now Question No.2443 (102), Deputy Chief Minister for Home.

ప్రశ్న నెం.2443(102)

డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చింతల రామచంద్రరెడ్డి, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (హోం వ్యవహారాలు) గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలే కాకుండా మహిళలు, ఎస్సీలు, ఎస్టీలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;

ఆ) నేరాలను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలు ఏమిటి;

ఇ) రాష్ట్రంలో రోజురోజుకు ఆర్థిక సంబంధ నేరాలు, సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్న విషయం వాస్తవమేనా?

**గౌ. ఉప-ముఖ్యమంత్రి (హోం వ్యవహారాలు) (శ్రీ నిమ్మకాయల చినరాజప్ప)ః**

అ) లేదండీ. మహిళలపై జరిగే నేరాలు తగ్గాయి. ఎస్సీ, ఎస్టీలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలలో స్వల్ప పెరుగుదల ఉన్నది.

ఆ) అన్ని రకాల నేరాలను తగ్గించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకుంటున్నది.

ఇ) లేదండీ. ఆర్థిక సంబంధ నేరాలు తగ్గాయి. సైబర్ నేర రేటులో స్వల్ప పెరుగుదల ఉన్నది.

శ్రీ చింతల రామచంద్రరెడ్డి(పీలేరు)ః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి చెప్పారంటే, ఈ రాష్ట్రంలో మహిళల రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటుచేస్తామని, అందులో భాగంగా రాష్ట్రంలో ఐ.జి. స్థాయి అధికారిని, జిల్లా స్థాయిలో అదనపు ఎస్పీ స్థాయి అధికారిని, సబ్ డివిజన్ స్థాయిలో డీఎస్పీ స్థాయి మహిళా అధికారిని, మండల స్థాయిలో సి.ఐ. స్థాయి మహిళా పోలీసు అధికారిని, పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ స్థాయి మహిళను నియమించడం జరుగుతుందని చెప్పారు. అయితే మంత్రిగారు మహిళలపై నేరాలను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అంటున్నారు. కానీ వాస్తవంగా చూస్తే ఈ రాష్ట్రంలో క్రైమ్ రేటు పెరిగింది. శాంతిభద్రతల సమస్య, క్రైమ్ రేటు రాష్ట్రంలో పెరిగింది. శాంతిభద్రతల సమస్య చాలా ఎక్కువగా మన రాష్ట్రంలో ఉంది. అత్యవసరంగా మహిళలకు సంబంధించి ఏదైనా సమస్య పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు చేస్తామన్నారు. ఇంతవరకు అందుకు ప్రభుత్వం ఏమాత్రం ప్రయత్నం చేయడంలేదని తెలుస్తున్నది. నిర్భయ, గృహహింస చట్టాన్ని ఇతర మహిళల రక్షణ చట్టాలను కఠినంగా అమలుచేసి విద్యార్థినులు, మహిళలపై అత్యాచారాలు అరికట్టడానికి చట్టాలు చేస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు ఆ దిశగా పోలీసు యంత్రాంగం పనిచేస్తున్నట్లు కనిపించడంలేదు. అంతేకాదు జీపీఎస్ టెక్నాలజీని వినియోగించి ప్రమాదంలో ఉన్న మహిళలకు సెల్‌ఫోన్ ద్వారా పనిచేసే అలారం వ్యవస్థను

పోలీసు స్టేషన్‌కు అనుసంధానం చేసి అయిదు నిమిషాలలో ప్రమాదంలో ఉన్న మహిళలకు, విద్యార్థినులకు రక్షణ కల్పిస్తామని, అటువంటి ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది.

**9.10 am (2)**

అధ్యక్షా, ఈరోజు ముఖ్యంగా కార్పోరేట్ కాలేజీల్లో, ప్రభుత్వ కాలేజీల్లో, యూనివర్సిటీల్లో కూడా ర్యాగింగ్ విపరీతంగా పెరిగిపోయింది. ఉదాహరణకు ఇటీవల నాగార్జున యూనివర్సిటీలో రిషితేశ్వరి అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది. నిందితుడైన ప్రిన్సిపాల్‌ను దాదాపుగా 9 నెలల తరువాత అరెస్టు చేయడం జరిగింది. ఈ మధ్య సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. చాలా మందికి సెల్‌ఫోన్‌కు మెసేజీలు వస్తున్నాయి. మీకు రూ.10 కోట్లు లాటరీ తగిలింది. మీ అకౌంట్ నెంబరు తెలియచేయండి, మీకు ఆ డబ్బును బహుమతిగా అందచేయడం జరుగుతుందని మెసేజ్‌లు వస్తున్నాయి. ముఖ్యంగా నైజీరియా దేశస్తులు ఇంకా కొంత మంది ఒక ముఠాగా ఏర్పడి రాష్ట్రంలోని చాలా మంది అమాయకులను మోసం చేస్తున్నారు. కాబట్టి మహిళలపై అత్యాచారాల నిరోధానికి, నేరాల సంఖ్యను తగ్గించడానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటారో తెలియచేయాలని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పీడిక రాజన్నదొర(సాలూరు): అధ్యక్షా, ఈరోజు గౌరవ మంత్రిగారు తమ మొదటి ప్రశ్నకు సమాధానంలో ఎస్సీ, ఎస్టీలపై జరిగే నేరాలు స్వల్పంగా పెరిగాయని చెప్పడం జరిగింది. నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఒక్క సాలూరు నియోజకవర్గంలోనే జనవరి నెలలో ఇద్దరు గిరిజనులను సజీవ దహనం చేయడం జరిగింది. ఫిబ్రవరి నెలలో సాలూరు నియోజకవర్గంలోని మెంటాడ మండలంలో గిరిజన మహిళలపై లైంగిక దాడి జరిగింది. ఇదే నెలలో మొన్న 19వ తేదీన ఒక గిరిజనుడి హత్య జరిగింది. అంటే ఈ విధంగా గిరిజనులపై, హరిజనులపై, దళితులపై దాడులు, నేరాలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించవలసిన అవసరముంటుంది. ఒకసారి చేసిన నేరం, తిరిగి జరుగకుండా ఉండేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి.

అధ్యక్షా, రెండవ అంశం...... ఎవరైతే గిరిజనులు, హరిజనులున్నారో వారిని ఆర్థికంగా ఆదుకోవాలి. వీరిపై నేరానికి పాల్పడిన నిందితులు ఎవరైతే ఉన్నారో వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి నష్టపోయిన హరిజనులు, గిరిజనులకు ముఖ్యంగా మహిళలకు న్యాయం చేయవలసిన అవసరముంది. నేను చెప్పిన మూడు కేసుల్లో మహిళలు, చిన్న పిల్లలున్నారు. ముఖ్యంగా జనవరి నెలలో ముగ్గురు అమ్మాయిలను సజీవ దహనం చేశారు. వారికి ఉపాధి చూపించాలి. ఇంత వరకూ వారి

గురించి ఎవరూ మాట్లాడలేదు. మొన్న ఒక మహిళ మీద లైంగిక దాడి జరిగితే రూ.50,000 ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకున్నది. కానీ మొన్న 19వ తేదీన జరిగిన అంశంలో వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ చట్టం వారికి అప్లై చేసి, వాళ్లందరినీ ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ పి.రామాంజనేయులు(భీమవరం) : అధ్యక్షా, బాల నేరస్తులు 13, 14 సంవత్సరాల లోపు పిల్లలు దొంగతనాలు చేస్తే వారిని ఆరు నెలలు జైలుకి పంపించడం తరువాత వదిలేయడం జరుగుతున్నది. వాళ్లు మరలా తరువాత అవే కార్యక్రమాలు చేస్తున్నారు. మొన్న మా భీమవరం పట్టణంలో 14 సంవత్సరాల పిల్లవాడు ఇల్లు తగులపెట్టి, ఆ ఇంట్లోవాళ్లు కంగారు పడుతుంటే ఆ ఇంట్లోని వస్తువులు పట్టుకెళ్లిపోయాడు. అంతకు ముందు ఆరు నెలలు జైల్లో ఉండి వచ్చాడు. మరలా వచ్చి అదే కార్యక్రమం చేస్తున్నాడు. కాబట్టి అలాంటి పిల్లల కొరకు ఒక స్కూలు గానీ, ఏదో ఒక సిస్టమ్‌ను పెట్టి వారికి ట్రైనింగ్ ఇచ్చే విధంగా ఉండాలి తప్ప, ఏదో ఆరు నెలలు శిక్ష వేస్తే వాళ్లు ఆ నేరాలకు అలవాటుపడేలా ఈ వ్యవస్థని అలవాటు చేస్తే సమాజానికి ఎంత నష్టం జరుగుతుందో మంత్రి గారు ఆలోచించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప(పెద్దాపురం): అధ్యక్షా, మహిళల మీద, ఎస్సీల మీద వారి బాగోగుల కోసం, అట్రాసిటీ కేసులు పెట్టినప్పుడు గానీ, మహిళల మీద దాడులు చేసినప్పుడు ప్రభుత్వం చాలా సీరియస్‌గా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఎందుకంటే దీంట్లో కొన్ని గైడ్‌లైన్స్ ఇచ్చాం. స్త్రీలపై జరిగిన నేరాల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. కేసులు త్వరితగతిన పూర్తి చేయాలని, కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలివ్వడం జరిగింది. అన్ని జిల్లాల్లో పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. సిఐడితో మహిళా రక్షణ సెల్ ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలకు సంబంధించి ఐ క్లిక్ గానీ, అభయ గానీ టెక్నాలజీ ఉపయోగించి మహిళా కేసులన్నీ ఛేదించాలనే ఉద్దేశంతో సీరియస్‌గా తీసుకోవడం జరిగింది. డిఎస్పీ స్థాయి అధికారి డివిజన్ లెవిల్లో ఉంటారు, ఎస్పీ లెవిల్లో జిల్లాలో కోఆర్డినేట్ చేసుకుని మహిళా కేసులన్నీ సీరియస్‌గా తీసుకోవడం జరుగుతుందని మీ అందరికి తెలియచేస్తున్నాను.

ఎస్సీ కేసులకు సంబంధించి డిఎస్పీ స్థాయి అధికారిని నియమించి కేసులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలివ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాల్లోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కమిటీలు ఎప్పటికప్పుడు రెవ్యూ చేసి కేసులన్నీ త్వరితగతిన డిస్పోజ్ చేసి శిక్ష పడే విధంగా అన్ని చర్యలు

తీసుకోమని ఆదేశాలివ్వడం జరిగింది. మహిళలకు, ఎస్సీలకు రక్షణ కల్పించాల్సిన కేసుల్లో కూడా ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. తద్వారా ఇప్పటికే అన్ని మహిళల మీద గానీ, ఎస్సీల మీద గానీ దాడులు జరిగితే వాటిని సీరియస్‌గా తీసుకుని కేసులు త్వరితగతిన డిస్పోజ్ చేసి శిక్షపడేలాగా అన్ని చర్యలు తీసుకోవాలని పట్టుదలగా ప్రభుత్వం ఉందని తెలియచేస్తున్నాను.

ప్రశ్న నెం.2500 (103) శ్రీ ఐతాబత్తుల ఆనందరావు, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణం & పారిశుద్ధ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2005-06 సంవత్సరంలో రాజీవ్ గృహకల్ప పథకం క్రింద తూర్పుగోదావరి జిల్లాలోని పట్టణ ప్రాంతాలకు మంజూరు చేసిన బహుళ అంతస్తు భవనాల సంఖ్య ఎంత ;

ఆ) అయితే, అందులో, పూర్తి చేసి, లబ్ధిదారులకు అప్పగించిన భవనాల సంఖ్య ఎంత, ఇప్పటికి కూడా, పూర్తి కాకుడా మిగిలిపోయిన భవనాల సంఖ్య ఎంత ;

ఇ) అయితే, 2005-06 సంవత్సరంలో రాజీవ్ గృహకల్ప పథకం క్రింద అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం పట్టణ ప్రాంతాలు మరియు నల్లమిల్లి గ్రామంలో మంజూరు చేసిన 240 గృహాలను పూర్తి చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి?

**గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణం & పారిశుధ్య శాఖ మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని)ః**

అ) తూర్పు గోదావరి జిల్లా పట్టణ ప్రాంతాలలో 2005-06 సంవత్సరంలో రాజీవ్ గృహకల్ప పథకం క్రింద 6312 నివాస యూనిట్లను మంజూరు చేయడమయింది.

ఆ) మంజూరు చేసిన 6312 నివాస యూనిట్లకు గాను 5644 నివాస యూనిట్లను పూర్తి లబ్దిదారులకు అందించడమయింది. 668 నివాస యూనిట్లు తుది దశలో ఉన్నాయి.

ఇ) రాజీవ్ గృహకల్ప పథకం క్రింద, యూనిట్ వ్యయంలో 90 శాతాన్ని బ్యాంకు రుణాలతో అనుసంధానం చేసి, 10 శాతాన్ని లబ్దిదారు భరించడమవుతుంది. బ్యాంకు రుణాలను సకాలంలో విడుదల చేయని కారణంగా అమలాపురం, నల్లమిల్లి గ్రామంలో చేపట్టిన 240 గృహాలు తుది దశలోనే ఆగిపోయాయి. అంటే, పెయింటింగ్ పనులు, అంతర్గత పారిశుద్ధ్యం లైన్లు, అంతర్గత నీటి సరఫరా లైన్లు, బాహ్య పారిశుద్ధ్యం పనులు రూ.180.00 లక్షల రుణం అవసరముండగా, బ్యాంకులు రూ.75.70 లక్షలను మాత్రమే విడుదల చేశాయి. అందువలన పట్టణ యూనిట్ వ్యయాన్ని ఒకదానితో మరొకటి చేర్చడం ద్వారా బ్యాంకర్లు రుణాలను మంజూరు చేయకపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ రుణంగా ఒక్కో గృహానికి రూ.48,500/-ల చొప్పున ప్రభుత్వం రూ.116.40 లక్షల మొత్తాన్ని మంజూరు చేసింది. గృహాలను పూర్తి చేయడానికి అన్ని చర్యలను చేపట్టడమయింది.

శ్రీ ఐతాబత్తుల ఆనందరావు( అమలాపురం): నమస్కారం అధ్యక్ష. రాజీవ్ గృహకల్ప పథకంలో తూర్పు గోదావరి జిల్లాలో గౌరవ మంత్రి గారు చెప్పినట్లుగా 6000 పైనే గృహాలు మంజూరు చేయడం జరిగింది. కానీ ఆరోజు ఒక్కో గృహానికి రూ.75,000 చొప్పున బ్యాంకు రుణంగానూ, రూ.7500 లబ్ధిదారుని వాటా గానూ, మొత్తం రూ.82,500/- తో యూనిట్ ధరగా నిర్ధారణ చేసి ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమలాపురం నియోజకవర్గంలోని నల్లమిల్లి అనే గ్రామంలో సుమారు 240 కుటుంబాలకు ఈ గృహాలను కట్టించే కార్యక్రమంలో రూ.1.98 కోట్లతో ప్రాజెక్టును టేకప్ చేశారు. తరువాత 2008 లో ఇందిరమ్మ అర్బన్ హౌసెస్ కింద మార్చి మరలా ఒక్కో యూనిట్‌కు సుమారుగా రూ.36,000/- కలిపి మరలా యూనిట్ ధరను రూ.1,19,000 కింద ప్రాజెక్టు ధరను రూ.2.85 కోట్లకు మార్చారు. ఇలా మార్చిన తరువాత గృహాలు సుమారు 70, 80 శాతం పూర్తయ్యాయి. కానీ ఏదైతే బ్యాంకులోను పెట్టారో ఆ బ్యాంకులు 50 శాతం అంటే రూ.75 లక్షలు ఇచ్చిన తరువాత బ్యాంకులన్నీ ఇవ్వడం మానేశాయి. అలా మానేసిన తరువాత మా జిల్లాలో ఏదైతే ఇదే పథకం అమలులో ఉన్న కొన్ని నియోజక వర్గాల్లో ప్రభుత్వం హడ్కో రుణాలుగా మార్చి ఆ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ప్రస్తుతం ఆ నిర్మాణాలు తొందరలోనే పూర్తవుతాయి. గతంలోనే సదరు విషయాన్ని నేను గౌరవ మంత్రిగారి దృష్టికి తెచ్చాను. గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి కూడా తీసుకు వచ్చాను. ఇప్పుడు నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే జిల్లాలో ఏ విధంగానైతే మిగిలిన నియోజకవర్గాల్లో ఇదే పథకానికి సంబంధించి హడ్కో నుంచి రుణాలు మంజూరు చేసి ఆ పనులు పూర్తి చేస్తున్నారో అదేవిధంగా అమలాపురంలో హడ్కో ద్వారా రుణాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నాను.

ఎవరైతే లబ్ధిదారులున్నారో వారికి ఇంకా గృహాలు హ్యాండోవర్ చేయనప్పటికీ బ్యాంకులు మాత్రం వారికిచ్చిన రుణాలకు సంబంధించి పేమెంటు కొరకు వేధింపులకు గురి చేస్తున్నారు. కాబట్టి ఇది తక్కువ మొత్తమే కాబట్టి 85 శాతం పూర్తై ఇంకా 15 శాతం నిధులు మాత్రమే కావాలి కాబట్టి అందుకొరకు హడ్కో ద్వారా నిధులు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి పేదలకు ఆ ఇళ్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురుపల్లి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియచేసినట్లుగా బ్యాంకర్ల నుంచి సకాలంలో రుణాలు రాకపోవడం వలన ఈ విధంగా అసంపూర్తిగా ఉన్నాయి. ప్రభుత్వం దృష్టిలో ఈ విషయాలు పెట్టిన వెంటనే ఇలాంటి అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల కొరకు రూ.39 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అందువలన ఈ ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తి చేయడం జరుగుతుంది. హడ్కో రుణాల ద్వారా కాకుండా ప్రభుత్వమే నిధులు మంజూరు చేసింది కాబట్టి ఈ ఇళ్లను పూర్తి చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

**9.20 AM (3)**

ప్రశ్న నెం.2385 (104) శ్రీ కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు దగ్గరలో ఉన్న శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం (ఏపీ జన్కో) యొక్క పనులను టెండర్లను పిలవకుండా నామినేషన్ ప్రాతిపదిక పై అప్పగించిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) సామాజిక పనులను నామినేషన్ ప్రాతిపదికన అప్పగించే అవకాశం ఏదైనా ఉందా?

ఇ) లేనట్లయితే, ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**కార్మిక మరియు ఉపాధి శాఖా మంత్రి (శ్రీ కె.అచ్చెన్నాయుడు)ః**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాలేదు.

శ్రీ కాకాని గోవర్ధన్‌రెడ్డి(సర్వేపల్లి) : అధ్యక్షా మేము అడిగిన ప్రశ్న ఏమంటే, కృష్ణపట్నం దగ్గరలో ఉన్న శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రంలో టెండర్లను పిలవకుండా నామినేషన్ ప్రాతిపదికపై పనులు అప్పగించిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని అడిగితే, లేదండీ అని మంత్రిగారు సమాధానం చెప్పారు. అయితే నా దగ్గర దానికి సంబంధించి ఆధారాలున్నాయి. ఇది వాళ్లు ఇచ్చిన సమాచారమే అధ్యక్షా. Right to Information Act ప్రకారం వాళ్లు ఇచ్చిన సమాచారంలో ఈ పనులకు సంబంధించి ఒకటే ఆప్షన్ Total dry yard system up to target box of syro one from 6-8-2014 to 5-9-2014, Rs.4,84,401/- basis of agency allotment enquiry టెండరేమి లేకుండా, అదే విధంగా టోటల్ basis of agency allotment enquiry tender total Vat System from 6-8-2014 to 5-9-2014, Rs. 4,84,512/- అది కూడా కేవలం ఎంక్వైరీ ద్వారా, అదేవిధంగా బిట్లు బిట్లుగా చేశారు. దీనికి ఉన్న ఆధారాలతో సహా మీకు ఈ లెటర్‌ని నేను పంపిస్తాను. మంత్రిగారేమో లేదని సమాధానం చెప్పారు. నా దగ్గర ఉన్న ఆధారాల ప్రకారం, టెండర్లను పిలవకుండానే రూ.5 లక్షల విలువైన పనులను తీసుకెళ్లి వాళ్లకు సంబంధించిన వాళ్ల ద్వారా, అంటే అక్కడ స్థానికంగా ఉండే వారు పాపం చాలా మంది నిరుద్యోగులుగా ఉన్నారు. వాళ్ల భూములను తీసుకున్నారు. వాళ్ల భూములను తీసుకొని, వాళ్లు జీవనోపాధిని కోల్పోయిన తర్వాత, వాళ్లకు ఉద్యోగాలను ఇవ్వలేదు, స్థానికులను టెంపరరీగా తీసుకున్న వారిని పర్మనెంటు చేయలేదు, ఇవన్నీ ఏమి చేయకుండా కనీసం స్థానికంగా వచ్చిన వాటిల్లో ఏదైనా అవకాశం కల్పిస్తారేమో అంటే, వాటిల్లో కూడా అవకాశం కల్పించకుండా, ఒక 300 మందికి నోటిఫికేషన్ ఇస్తామని ఆ నోటిఫికేషన్‌ను కూడా ఇవ్వకుండా, ఎవరినో బయటి వాళ్లను తీసుకొచ్చి అధికారులైతేనేమి, అక్కడ ఉన్న అధికార పార్టీ నాయకులైతేనేమి దౌర్జన్యం చేసి, స్థానికులను రానివ్వకుండా నామినేషన్ పద్ధతుల మీద తొలి సంవత్సరం ఒక పద్ధతిపైన ఇచ్చి, తర్వాత వాళ్లైతేనే చేయగలరు మీరు చేయలేరన్నట్లుగా మీరు తయారు చేసే దాని వల్ల, ఈరోజు అధిక భారం పడే పరిస్థితి ఏర్పడుతుంది. దీని పర్యవసానం, ఇవన్నీ చూసిన తర్వాత, ఈరోజు మనం గమనిస్తే కృష్ణపట్నం పోర్టుకు సంబంధించి ఒక్కొక్క మెగావాట్‌కు 6.32 కోట్లు అదే విధంగా విటిపిఎస్‌కు సంబంధించి 5.89 కోట్లు పర్ మెగావాట్‌కి టెండర్లను పిలవడానికి సిద్ధపడ్డారు. ఈరోజు similar super critical power plants ఏవైతే తెలంగాణ మరియు గుజరాత్ రాష్ట్రాల్లో ఉన్నాయో, అవి కేవలం 4.4 కోట్లకు వస్తుంటే, కృష్ణపట్నం మీద

రూ.1600 కోట్లు, విటిపిఎస్ మీద రూ.1200 కోట్లు డిఫరెన్స్ వస్తుంది. ఈరోజు కోర్టులు ఇన్వాల్వ్ అయిన తర్వాత ఆ ప్రాసెస్ ఆగిపోయింది తప్ప, ఈరోజు pre-requirement ఏదైతే ఎన్‌టిపిఎస్ ఉందో దానికంటే ఎక్కువ pre-requirements పెట్టి మీరు ఇంటెన్షనల్‌గా అక్కడ వచ్చే కాంపిటీషన్‌ని తగ్గించి, వాటిని క్లియర్ చేయడానికి మరలా టెండర్లను రద్దు చేసి టెండర్లను పిలుస్తామనే ఆలోచనలు చేయకుండా, ఏదో కన్సల్టెన్సీని అపాయింట్ చేసుకొని ఆ కన్సల్టెన్సీ ద్వారా ఈ నిర్ధారణ చేసిన రేట్లు సరిగ్గా సరిపోయాయి అనే ఆలోచన చేసి వాళ్లకే కాంట్రాక్ట్ అప్పగించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. కాబట్టి ప్రతి విషయంలో కూడా కాంట్రాక్టర్ల దగ్గర నుంచి టెండర్ల దగ్గర నుంచి ప్రతి విషయంలో కూడా ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి ఇదొక ఉదాహరణ అని తెలియజేస్తున్నాం.

మీ దగ్గర ఏదైనా ఆధారాలు ఉంటే తీసుకురండని పోయినసారి ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈరోజు ఆధారాలతో సహా స్పీకర్ గారికి ఇస్తాము అక్కడ మీరు విచారణ చేయిస్తారా? మీరు విచారణ జరిపించి అక్కడ ఎన్ని విధాలుగా, అక్కడి అధికారులు చేసే విచ్చలవిడితనం చూస్తే ఇవన్నీ బాటా రేట్లు మాదిరిగా రూ.4 లక్షల 90 వేలకు కుదించి ఇవ్వవలసిన అవసరం ఏమి వచ్చింది? స్థానికంగా ఉండే వాళ్ల దగ్గరకు పోతే అధికారుల అండదండలతో వాళ్ల మీద దౌర్జన్యం చేయాల్సిన అవసరం ఏమి వచ్చింది? ఏ స్థాయిలో ఉన్నారంటే అక్కడ స్థానికంగా ఉన్న వాళ్లకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే, ఏవైనా చిన్న చిన్న గొడవలు వస్తే ప్రభుత్వం కలుగజేసుకొని సర్దుబాటు చేసే పరిస్థితి లేదు. కాంట్రాక్టర్లే జోక్యం చేసుకొని మేమే మీకు ఎంత కావాలంటే అంత ఇస్తాం, అంతేతప్ప ప్రభుత్వం దగ్గరకు మీరు వెళ్లాల్సిన అవసరం లేదని అంటున్నారు. అటువంటి వారిని అధికారులు ఏర్పాటు చేసుకొని వాళ్ల దగ్గర నుంచి వీళ్లు కాస్త కుమ్మక్కై అందరూ కలిసి ఈరోజు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే పరిస్థితులు ఉన్నాయి. మీరు టెండర్లను పిలవకుండా, ఇ-టెండర్లను పిలవకుండా ఇటువంటి పరిస్థితిని ఎందుకు తీసుకురావాల్సి వచ్చింది? అదే పరిస్థితి పనులకు ఉంది, ప్రాజెక్టులకు కూడా ఉంది. తద్వారా దాదాపు రూ.2800 కోట్లు ప్రజల మీద భారం పడే పరిస్థితి ఉంది. కాబట్టి దీనిని విచారించి దీనికి బాధ్యులైన వ్యక్తుల మీద చర్యలు తీసుకుంటారా? అదేవిధంగా ఏదైతే అదనంగా వేశారో వాటిని రద్దు చేసి మరలా పిలిచే అవకాశం ఉందా లేదా? స్పష్టంగా చెప్పాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి) : అధ్యక్షా నేను చాలా స్పష్టంగా సమాధానంలో చెప్పాను. నెల్లూరు జిల్లా దామోదర సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ అనేది సుమారుగా 1600 మెగావాట్లు ఉత్పత్తి

చేయడానికి రూ.12 వేల కోట్లతో ఈ స్టేషన్‌ని ఏర్పాటు చేయాలని ఆ రోజు నిర్ణయించారు. మొదటి యూనిట్ 05.02.2015 నాడు ప్రారంభించబడింది. రెండో యూనిట్ మొన్ననే మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కేంద్ర విద్యుత్ శాఖా మంత్రి పియూష్ గోయల్‌గారు 24.08.2015వ తారీకున జాతికి అంకితం చేశారు. అయితే గతంలో జరిగిన పనులు గానీ ఈరోజు జరిగిన పనులు గానీ చెప్పాల్సివస్తే గతంలో ప్లాంటు ఏర్పాటు గురించి ఇంటర్ నేషనల్ బిడ్డింగ్ పిలిచి, టెండర్లను పిలిచి కార్యక్రమాలను చేశాము. కొన్ని నేషనల్ బిడ్డింగ్ పిలిచి టెండర్లను పిలిచాము. అయితే ప్లాంటు తయారైన తర్వాత మెయింటెనెన్స్ ఉంటుంది. బాయిలర్స్ గానీ, అక్కడ ఉన్న ప్లాంటు మెయింటెనెన్స్ పనులకు కూడా టెండర్ బిడ్డింగ్‌కి వెళ్లి ఓపెన్ టెండర్లను పిలిచి ఏర్పాటు చేశాము. ఎక్కడా ఒక్క పైసా కూడా నామినేషన్ మీద ఎవ్వరికీ ఇవ్వలేదు. టెండర్ ఎంక్వైరీ పిలిచాము, ఓపెన్‌గా టెండర్ పిలిచి ఈ అయిదు లక్షలు, పది లక్షలు ఎక్కడ కూడా నామినేషన్ పద్ధతి లేకుండా ఇచ్చాము. ఇంకొక విషయం, ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఆ ప్రాంతంలో సామాజిక అవసరాల గురించి సిఎస్ఆర్ క్రింద కొంత డబ్బు ఖర్చు పెట్టాలి. ఇది చాలా ఇంపార్టెంటు. సిఎస్ఆర్ క్రింద ' సిఎస్ఆర్ వర్క్స్ కూడా నామినేషన్ మీద ఎక్కడా ఇవ్వలేదు. సిఎస్ఆర్ వర్క్స్ కూడా అయిదు లక్షలైనా, రెండు లక్షలైనా, లక్ష రూపాయలైన ఓపెన్‌గా టెండర్లను పిలిచి పూర్తిగా ఇచ్చాము. టెండర్లను పిలవకుండా ఇచ్చినట్లు మీ దగ్గర ఏదైనా సమాచారం ఉంటే స్పీకర్ గారి ద్వారా మాకు ఇవ్వండి, ఒక వేళ ఎక్కడైనా తప్పు జరిగితే తప్పకుండా నేను ఎంక్వైరీ చేయిస్తాను. తప్పు జరిగితే మళ్లీ మీకు సమాధానం చెప్పి సరిచేస్తాం తప్ప ఈ ప్రభుత్వానికి అడ్డగోలుగా ఏ ఒక్కరికీ నామినేషన్ మీద పనులు ఇచ్చే అవకాశం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రెండోది విటిపిఎస్ మరియు కృష్ణపట్నం గురించి గౌరవ సభ్యులు ప్రశ్న వేశారు. దాని మీద మొన్ననే శాసనసభలో చాలా ఎక్కువ సమయం మనం చర్చించాం. కోర్టు పరిధిలో ఉందని మీరే చెప్పారు. దానిని ఇప్పుడు మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు. సరైన సమయంలో తప్పనిసరిగా సమాధానం చెబుతాను. శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ విషయంలో ఒక్క పైసా కూడా ఏ ఒక్కరికి నామినేషన్ పద్ధతి పైన ఇవ్వలేదు. ఏవైతే మెయింటెనెన్స్ వర్కులు ఉన్నాయో వాటి విషయంలో కూడా ఓపెన్ టెండర్లను పిలిచి ఇచ్చాము. ఏదైతే సిఎస్ఆర్‌లో ఖర్చు పెడుతున్న డబ్బు కూడా టెండర్ విధానంలో ఇస్తున్నాం తప్ప ఏ ఒక్కరికి కట్టబెట్టే ప్రశ్న లేదు. ఒకవేళ అలాంటి సమాచారం మీ దగ్గర ఏమైనా ఉంటే మాకు స్పీకర్ గారి ద్వారా అందిస్తే మేము ఎంక్వైరీ చేసి మళ్లీ మీకు సమాచారం ఇస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కాకాని గోవర్ధన్‌రెడ్డి : అధ్యక్షా నా దగ్గర ఆధారాలు ఉన్నాయి. మీ ముందు పెడతాను. నా దగ్గర ఉన్న ఆధారాలు బాటా రేట్ల ప్రకారం నాలుగు లక్షలకు ఇచ్చినటువంటిది. దీని మీదం మీరేదో చెప్పారు ఈరోజు. సార్ విజిలెన్స్ ఎంక్వైరీ జరిగింది పుంఖానుపుంఖాలుగా వార్తలు కూడా వచ్చాయి. ఈరోజు సిఎస్‌ఆర్ గురించి క్వశ్చన్ లేదు కాబట్టి నేను మాట్లాడలేదు. మంత్రిగారే ఆ విషయాన్ని ప్రస్తావించారు. సిఎస్‌ఆర్ పనులకు సంబంధించి ఒక హౌస్ కమిటీని వేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? వేస్తే, అసలు పనులే చేయకుండా ఎన్ని కోట్ల రూపాయలను డ్రా చేశారనేది నేను నిర్ధారణ చేస్తాను. మీరు సిఎస్‌ఆర్‌కి సంబంధించి ఒక హౌస్ కమిటీని వేయడానికి సిద్ధపడ్డారేమో చెప్పండి. ఈరోజు స్పష్టంగా అవినీతి జరుగుతున్నది. అక్కడ అధికారులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. మీరిచ్చిన రిపోర్టు ప్రకారం టెండర్ లేకుండా on enquiry basis మీద ఇచ్చారు. కొన్నింటిని టెండర్ మీద ఇచ్చారు, కొన్నింటిని ఎంక్వైరీ బేసిస్ మీద ఇచ్చామన్నారు. బాటా రేట్లు మాదిరిగా అయిదు లక్షలకన్నా తగ్గించాలి కాబట్టి అయిదు లక్షల కంటే తగ్గించి ప్రతి ఒక్కటి నాలుగు లక్షల తొంబై, నాలుగు లక్షల ఎనభై ఏడు, ఈ విధంగా ఇవ్వాల్సిన అవసరం ఏమి వచ్చిందండీ? ఒక వేళ ఇవ్వాలన్నా బయటి వాళ్లను తీసుకొచ్చి వాళ్ల ద్వారా పాపం స్థానికుల్ని బెదిరించి.. వాళ్ల భూములను తీసుకున్నారు, వాళ్లు ఉపాధిని కోల్పోయారు. ఏవైనా చిన్న పనులు ఉంటే స్థానికంగా ఉండే వాళ్లకు అప్పజెప్పాలి గానీ, బయటి నుంచి ఎవర్నో తీసుకొచ్చి దానిని ముక్కలు చెక్కలు చేసి నాలుగు లక్షలు, నాలుగున్నర లక్షలు ఎకరానికి, ఈరోజు దానికి సంబంధించిన ఆధారాలు నా దగ్గర ఉన్నాయి సార్. మీరు ఇప్పుడే విచారించాలి. లేకపోతే రాంగ్ సిగ్నల్ పోతుంది. మంత్రిగారు అసలు జరగనే జరగలేదు అంటున్నారు. మేము తీసుకొచ్చింది తప్పా? లేక అధికారులు మాకు ఇచ్చింది తప్పుడు సమాచారమా? దీని వైపు చూడండి మీరు (దానికి సంబంధించిన ప్రతిని సభకు చూపిస్తూ) ఎంక్వైరీ అని రాసారా? టెండర్ అని రాసారా?

**9.30 a.m. (4)**

Wrong signal పోతుంది. మంత్రి గారు అసలు జరగనే జరగలేదని అంటున్నారు. మేము తీసుకువచ్చినది తప్పా? లేదా మాకు అధికారులు ఇచ్చినటువంటి సమాచారం తప్పా? దీని ప్రక్కన ఇప్పుడే చూడండి మీరు? ఎంక్వైరి అని వ్రాశారా, టెండర్ అని వ్రాశారా? కాబట్టి దీని మీద కనీసం స్పష్టత లేకుండా మంత్రిగారు ఇక్కడ, ఈ అసెంబ్లీలో కూడా అధికారులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంతకంటే, దౌర్భాగ్యం, దురదృష్టకరం మరొకటి ఉంటుందా? అసెంబ్లీ సాక్షిగా ఈరోజున జరిగినటువంటి వాస్తవాలన్నింటిని నేను బయటపెడుతుంటే, ఈరోజున మీరిచ్చిన రిపోర్ట్ ప్రకారమే ఈ

విధంగా జరిగింది, టెండర్లు పిలవలేదు, ఎంక్వైరీ మీద పనులను అప్పగించారనేటటువంటిది ఇక్కడ స్పష్టంగా అర్థమవుతుంటే, ఇక్కడ మీరు జరగలేదు అని చెబుతుంటే, ఇంతకన్నా దౌర్భాగ్యం, దురదృష్టం మరొకటి ఉండదు కాబట్టి నేను మీ ద్వారా కోరేదేమిటంటే, జరిగినటువంటి సి.ఎస్.ఆర్. పనుల మీద, జరిగినటువంటి ఈ పనుల మీద, ఈరోజున విజిలెన్స్ మీద వచ్చినటువంటి వాటి మీద తదితర వాటిపైన విచారణ చేసే పరిస్థితి ఉందా? లేదంటే, ఒక హౌస్ కమిటీని వేయండి. తద్వారా నిజానిజాలు, వాస్తవాలు తెలుస్తాయి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, నేను స్పష్టంగా చెప్పాను. ఎక్కడ కూడా violate లేకుండా టెండర్లు పిలిచాం. మీ దగ్గర ఏమైనా సమాచారం ఉంటే, మీ ద్వారా నాకు పంపించమని గౌరవ సభ్యులను నేను కోరుతున్నాను.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి(చంద్రగిరి): సమాచారం ఉంది............

శ్రీ కె.అచ్చెన్నాయుడు: ఉంటే ఇవ్వమని స్పష్టంగా చెప్పాను. చేతిలో పెట్టుకుని కాదు, సమాచారం ఇస్తే, దాని పైన నేను ఎంక్వైరీ చేయించి సదరు సమాచారాన్ని మళ్లీ సభ్యులకు తెలియజేస్తానని చెప్పాను కదా! స్పష్టంగా చెప్పాను.

(ఆ సందర్భంగా సభ్యులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి తన దగ్గర ఉన్న సమాచారాన్ని గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

అధ్యక్షా, ఈరోజు సి.ఎస్.ఆర్. క్రింద జరిగిన పనుల్లో కొన్నివేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. సి.ఎస్.ఆర్. క్రింద ఏదైతే థర్మల్ పవర్‌ప్లాంట్ ఉందో ఆ పనుల నిమిత్తం రూ.7.00 కోట్లు జిల్లా కలెక్టర్ గారికి ఇవ్వడం జరిగింది. ఆ కార్యక్రమాలను థర్మల్ పవర్ ప్లాంటు వాళ్లే చేయలేదు. రూ. 7 కోట్లు జిల్లా కలెక్టర్ గారికి ఇవ్వగా, జిల్లా కలెక్టర్ గారు రహదారులు మరియు భవనాల శాఖ, పంచాయితీ రాజ్ శాఖల ద్వారా టెండర్లు పిలిచి కార్యక్రమాలను నిర్వహించారు. ఒకవేళ స్పష్టంగా ఈ పవర్ ప్లాంట్‌లో గానీ, సి.ఎస్.ఆర్. పనుల్లో గానీ, మెయింటెనెన్స్ టెండర్లల్లో గానీ ఎక్కడైనా సరే ఫలానా వ్యక్తికి ఫలానా వర్క్ నామినేషన్ పద్ధతిన ఇచ్చారు అనే సమాచారం ఏదైనా మీ దగ్గర ఉంటే, వివరాలు మీ దగ్గర ఉంటే, స్పీకర్ గారి ద్వారా మీరు నాకు అందించండి. నేను వాటిపైన ఎంక్వైరీ చేయిస్తాను. అందులో వాస్తవాలుంటే మళ్లీ నేను మీకు చెబుతాను. అవసరముంటే, మేం ఎంక్వైరీ వేయడానికి కూడా ఏమి వెనకడుగు వేయడం లేదు. మేం ట్రాన్స్‌పరెంట్‌గా చేస్తున్నాం.

ఒకవేళ క్రింది స్థాయిలో ఎవరైనా అధికారులు తప్పుచేస్తే, వారి మీద యాక్షన్ తీసుకుంటాం. వెనకడుగు వేసే ప్రశ్నే లేదు. మీరు మాకు చెప్పారు. ఒకసారి వివరాలు ఇవ్వండి. నేను కూడా హైదరాబాద్ నుంచి ఒక అధికారిని క్షేత్ర స్థాయికి పంపించి ఎంక్వైరీ చేయిస్తాను. అక్కడ లోకల్‌గా ఉండే ఆఫీసర్‌ను కాదు, హైదరాబాద్‌లో ఉండే ఒక సీనియర్ ఆఫీసర్‌ను పంపించి మీరు ఏవైతే ఆరోపణలు చేశారో, అన్నింటిపైన ఎంక్వైరీ చేయడం జరుగుతుంది. సమాచారాన్ని మళ్లీ మీకు నేను తెలియజేస్తాను. ఆరోపణల్లో వాస్తవాలుంటే, మళ్లీ మనం వాటిని చర్చించి, ఏ రకమైనటువంటి నిర్ణయం తీసుకున్నా మాకేమి అభ్యంతరం లేదు. వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. ఒక పైసా ప్రభుత్వ సొమ్ము వృథా కాకుండా ఏదైతే ప్రభుత్వం ఖర్చు పెడుతున్నటువంటి ప్రతి పైసా ప్రజ ల అవసరాలకు వెళ్లాలని చాలా సిస్టమ్స్ అన్నీ పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. వెనకడుగు వేసే ప్రశ్నే లేదు. సభ్యులకు మళ్లీ, మళ్లీ కోరుతున్నాను. మీ ద్వారా సమాచారాన్ని మాకు పంపించమనండి. ఒక ఆఫీసర్ ద్వారా అలిగేషన్స్ పైన ఎంక్వైరీ చేయిస్తాను. మళ్లీ ఎంక్వైరీ రిపోర్ట్‌ను కూడా మీకు నేను ఇస్తాను. ఒకవేళ అవసరముంటే, మళ్లీ సదరు అంశాన్ని సభలో చర్చించి మనమందరం కలిసి ఒక నిర్ణయం తీసుకుని ముందుకు వెళ్దామని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR SPEAKER: Question No. 2403 (105) is postponed at the request of the Member.

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (సర్వేపల్లి): అధ్యక్షా...............

మిస్టర్ స్పీకర్: అయిపోయింది కదా! మంత్రి గారు సమాధానం చెప్పారు కదా! You have given this one. (సభ్యులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు పంపిన సమాచారాన్ని చూపిస్తూ మాట్లాడారు). సరే, మాట్లాడండి గోవర్ధన్ రెడ్డి గారు.......

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారు చెప్పారు. ఎక్కడ కూడా అక్రమాలు జరగలేదని మంత్రి గారు చెప్పడం జరిగింది. అంటే, సి.ఎస్.ఆర్. సబ్జెక్ట్ మంత్రి గారికి ఇచ్చారు కాబట్టి మీ దృష్టికి ఒక విషయాన్ని తీసుకువస్తున్నాను. ఈరోజున కోర్టు ఆదేశాలిచ్చింది. నేను చెప్పడం కాదు. కోర్టు తీర్పు ఇచ్చింది. "Any Government work has to be executed by issuance of tenders but the Respondents 2 to 4 cannot split in the works for the purpose of granting the same on nomination basis against the public interest which effects the public exchequer. First

Respondent is to ensure that the Respondents 2 to 4 should follow G.O.Ms.No. 124, Dated: 25.08.2014 for awarding of work in question though it is subsequent to G.O.Ms.No. 124, Dated: 25.08.2014 and to take appropriate action as per G.O.Ms.No. 124".

అధ్యక్షా, దీంట్లో ఏకంగా సి.ఎస్.ఆర్.కు సంబంధించి రూ.1.51 కోట్ల వర్క్స్‌ను 43 భాగాలుగా విభజించారు. దానికి సంబంధించి కూడా మీ దగ్గర నేను ఆధారాలు పెడతాను. కోర్టు జడ్జిమెంట్ ఫిబ్రవరి మాసం, 8వ తేది, 2015న వస్తే, ఈరోజు వరకు కూడా అంటే దాదాపు ఒక సంవత్సర కాలం అయినా సరే, వాళ్లను కోర్టుకు పంపించి, కోర్టు ద్వారా మీరు ఉత్తర్వులను తెచ్చుకోండి, అప్పటిదాకా మేం పనులను ఆపుతామని చెప్పి రూ.1.50 కోట్లకు సంబంధించి జిల్లా కలెక్టర్ గారికి మీరిచ్చినటువంటి గ్రాంట్‌కు బాటా రేట్ల లాగా అక్కడ కూడా తగ్గించి దానికి సంబంధించి ఇచ్చారు. మంత్రి గారు చెప్పారు కాబట్టి అది కూడా మీకు పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్: ఓ.కె.

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి: అధ్యక్షా, మీరు కోర్టు ఆర్డర్ ప్రకారం వెరిఫై చేసి, రెండింటిపైన విచారణ జరిపించమని మంత్రి గారికి చెప్పండి. ఎందుకంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు ఏది మాట్లాడినా, నోటి మాటలతో కాదు, ఆధారాలతో నా దగ్గరకు రమ్మన్నారు కాబట్టి ఈ రెండు ఆధారాలను సభా సమక్షంలో స్పీకర్ గారికి పంపిస్తున్నాం. దీని మీద చర్యలు తీసుకుని మాకు చెబితే సంతోషిస్తాం.

(ఆ సందర్భంగా సభ్యులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి తన దగ్గర ఉన్న సమాచారాన్ని గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

MR SPEAKER: O.K. Question No. 2403 (105) is postponed at the request of the Member.

Next Question No. 2504 (106) Minister for Backward Classes........

ప్రశ్న నెంబర్: 2504 (106) శ్రీ పి.విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్యే

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :-

అ) బి.సి.కార్పొరేషన్, బి.సి.ఫెడరేషన్‌తో విశ్వబ్రాహ్మణ ఆర్థిక సహాయ సంస్థను విలీనం చేసినప్పటి నుండి, వెనుకబడిన తరగతులలో బి.సి.-బి (21వ కేటగిరీ) లో చేర్చిన విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం వారు ఏ విధమైన ఆర్థిక సహాయాన్ని అందుకోవడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, విశ్వబ్రాహ్మణ ఆర్థిక సహాయ సంస్థను పునరుద్ధరించి, సదరు సామాజిక వర్గం యొక్క సంఘం నాయకులలో ఒకరిని దాని అధ్యక్షునిగా నియమించడానికి ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఇ) స్వర్ణకారులు, వడ్రంగులపై వరుసగా పోలీస్ శాఖ మరియు అటవీ శాఖ తప్పుడు కేసులను నమోదు చేస్తున్న విషయం వాస్తవమేనా ;

ఈ) చేతివృత్తుల వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

గౌరవ వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు సాధికారత, చేనేత మరియు ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర) గారి సమాధానం:

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. అధ్యక్షుని నియామకానికి సంబంధించి, ప్రస్తుతం ఏ విధమైన ప్రతిపాదన పెండింగులో లేదు.

ఇ) లేదండి.

ఈ) 1. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గ ప్రాథమిక సహకార సంఘాలకు ఆర్థిక సహాయ పథకాలను అమలు చేయడమయింది.

2. నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడమయింది.

మిస్టర్ స్పీకర్: విష్ణుకుమార్ రాజు గారు..........

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఈ క్వశ్చన్ చాలా అణగారిన వర్గాలకు సంబంధించినది. వారి వాయిస్‌ను కూడా ఎప్పుడూ అసెంబ్లీలో వినిపించే నాధుడే లేడు. విశ్వబ్రాహ్మణులు బి.సి. (బి) క్యాటగిరీలో ఉన్నారు. విశ్వబ్రాహ్మణులు కమ్మరి, వడ్రంగి, కంచరం, శిల్పం, స్వర్ణకార వృత్తుల వంటి ఐదు రకాల చేతివృత్తులను చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పదమూడు జిల్లాల్లో విశ్వబ్రాహ్మణులను వేరు వేరు పేర్లతో పిలుస్తారు. విశ్వకర్మ, ఆచారి, బ్రహ్మం, వడ్రబత్తులు, కంసలి, షరాబు, అవుసల అనే పేర్లతో పిలుస్తారు. జి.వో.నంబర్: 85 ద్వారా ఇదివరకు 2009వ సంవత్సరంలో ప్రభుత్వం విడుదల చేసిన కారణంగా Andhra Pradesh State Viswa Brahmana Co-operative Corporation Limited ను ఏర్పాటుచేస్తున్నట్టుగా ఆ జి.వొ.ను 01.03.2009వ తేదీన ప్రభుత్వం జారీ చేయడం జరిగింది. ఆ జి.వొ.ను రిలీజ్ చేసిన తరువాత దాన్ని మళ్లీ ఫైనల్‌గా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పోరేషన్ క్రింద..... మళ్లీ బి.సి.ఫెడరేషన్‌లో కలిపారు . ఆ విధంగా బి.సి.ఫెడరేషన్‌లో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌ను కలిపిన మూలాన కొంత ఇబ్బంది కల్గింది. జి.వొ.రిలీజ్ చేయడంలోని ఉద్దేశమేమిటంటే, ఆ కార్పొరేషన్‌కు ఎంతో కొంత డబ్బును కేటాయించి, వాళ్లకు సపరేట్‌గా ఒక కోఆపరేటివ్ కార్పొరేషన్ లాగా చేద్దామనేదే జి.వొ. ఉద్దేశం. ఈ జి.వొ. ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 45 లక్షల మంది విశ్వబ్రాహ్మణులు లబ్ధిపొందుతారని వాళ్లు ఆశించినప్పటికి కూడా, అటువంటి ప్రయోజనాలు కల్పించేందుకే జి.వొ.ను ప్రభుత్వం రిలీజ్ చేసినా కూడా ఆశించిన ప్రయోజనం విశ్వబ్రాహ్మణులకు చేకూరలేదు. కాబట్టి నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, బి.సి. ఫెడరేషన్‌లో విలీనం చేసిన ఆ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌ను ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించి తప్పనిసరిగా వాళ్లకు ఎంతో కొంత నిధులను కేటాయింపు చేసి, చేతి వృత్తులతో జీవనోపాధి సాగిస్తున్న విశ్వబ్రాహ్మణులకు మనం ప్రభుత్వం తరఫున చేయూతనివ్వవల్సిన అవసరముంది.

అట్లాగే చాలా ఇంపార్టెంట్ ఇష్యూ మరియు అందరికి కూడా తెలిసిన ఇష్యూనే. కానీ, పైకి ఎవరూ మాట్లాడలేరు. ఎక్కడైనా దొంగతనం జరిగితే ముందు తక్షణమే పోలీస్‌లు వెళ్లేది స్వర్ణకారుల దగ్గరికే. ఎక్కడైనా రికవరీ అయితే పర్వాలేదు. కానీ, రికవరీ అవ్వకపోతే, పోలీసులు స్వర్ణకారుల దగ్గరకు వెళ్లి, వాళ్లను విపరీతమైన ఇబ్బందులకు గురిచేసి, తరువాత blackmail చేసో, వారికున్న పద్ధతుల ద్వారా పోయిన సొమ్మును రికవరీ చేయకపోతే డబ్బులైనా తీసుకుని కేసును క్లోజ్ చేసే పరిస్థితి మాత్రం ఏర్పడింది. అది నూటికి నూరు పాళ్లు కరెక్టు.

అధ్యక్షా,  స్వర్ణకారులపై జరిగే పోలీస్ దాడులే కాకుండా వడ్రంగులపై కూడా అటవీ శాఖాధికారులు తప్పుడు కేసులు బనాయించి వాళ్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారు.  ఎక్కడైనా దొంగతనం జరిగితే పోలీస్ వాళ్లు మా ఇండ్లమీద పడతారా అన్న పరిస్థితి వడ్రంగులకు ఏర్పడటం వల్ల చాలా horrible conditions లో వాళ్లు జీవనం సాగిస్తున్నారు. కారణం వాళ్ల బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియదు. పోలీస్ అధికారుల దగ్గరకు వెళ్లి బాధలు చెప్పుకునే దమ్ము, ధైర్యం వాళ్లకు ఉండదు. వాళ్లకు రాజకీయ నాయకులతో పెద్దగా పరిచయాలుండవు. చాలా ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి పోలీస్ యంత్రాంగాన్ని అటు అటవీ శాఖామాత్యులు కూడా ఇక్కడ సభలో ఉన్నారు కాబట్టి కొంచెం ఆయా వర్గాల వారి దగ్గరకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా,  పక్కాగా proofs  లేకుంటే వెళ్లకుండా చూడవల్సిందిగా మీ ద్వారా నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:  కానివ్వండి. Why you are in hurry?  త్వరగా చెప్పండి.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, అట్లాగే, ప్రభుత్వం వారు ఏదైనా కలప వేలం వేసినప్పుడు వాళ్లకు, వడ్రంగులకు 100 c.f.t. కలపను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఇప్పించేందుకు చర్యలు చేపట్టవల్సిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకొక విషయం ఏమిటంటే, ఈ విశ్వబ్రాహ్మణ శిల్పాచార్యులను కూడా ప్రభుత్వం ప్రోత్సహించవల్సిన అవసరముంది. శిల్పాలను ప్రభుత్వం శిల్పాచార్యులతో చెక్కించి, అందుకు గాను ప్రభుత్వం ధరను నిర్ణయించి, తద్వారా వాటిని కొనుగోలు చేసినట్లైతే వాళ్లకు కూడా ప్రభుత్వం కొంత మేలు చేసినట్టు అవుతుంది. ఈ old traditions ను మనం మరచిపోకుండా ఉండేట్టుగా ప్రభుత్వం తోడ్పాటునందించడానికి అవకాశం ఉంటుంది. అట్లాగే దేవాలయాలకు సంబంధించిన ధ్వజస్తంభాలు, ఉత్సవ విగ్రహాలు వంటివి కూడా విశ్వబ్రాహ్మణ కాంస్య శిల్పులైన కంచర పనివాళ్లకు ప్రభుత్వమే నేరుగా పనులను అప్పజెప్పి, తద్వారా ప్రభుత్వం వాళ్ల దగ్గరే కొనుగోలు చేసినట్లైతే ఆ వర్గానికి కూడా జీవనోపాధి దొరుకుతుంది.అట్లాగే తిరుమల తిరుపతి దేవస్థానం వారు "కళ్యాణమస్తు" అనే ప్రొగ్రామ్ ద్వారా చాలా శుభకార్యాలు చేస్తున్నారు.

**9.40AM (5)**

మంగళసూత్రాల తయారీలను స్వర్ణకారులైన విశ్వబ్రాహ్మణులతోనే చేయించి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసినట్లైతే ఆవిధంగా కూడా వారికి జీవనోపాధి దొరుకుతుందని తమద్వారా కోరుతున్నాను. ఆధునిక యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చిన కారణంగా విశ్వబ్రాహ్మణ కమ్మరి పనివార్ల జీవనోపాధి కుంటుపడుతుంది, వారు చేపట్టే వృత్తికి సంబంధించి ఎక్కడైనా కాంట్రాక్టు పనులు ఉన్నచోట ఆ పనులను కూడా వారికి ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను. అదేవిధంగా జిల్లాకు ఒక విశ్వబ్రాహ్మణ సామాజిక భవనం ఏర్పాటు చేసినట్లైతే వారు కోల్పోయిన మనోధైర్యాన్ని మళ్లీ కల్పించినట్లౌతుంది. వయస్సు దాటిపోయిన చేతి పనివారైన విశ్వ బ్రాహ్మణులకు ప్రత్యేక పింఛను సదుపాయం కూడా కల్పించాల్సిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR.SPEAKER: Ok, yes.

శ్రీ పి. అనీల్‌కుమార్(నెల్లూరు నగరం) : ధన్యవాదాలు అధ్యక్షా, ముందుగా ఈ ప్రశ్న వేసినందుకు సభ్యులు విష్ణుకుమార్ రాజు గారికి కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మన విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్ణకారులు దాదాపు లక్షా యాభైవేల మంది ఉన్నారు. నా నియోజకవర్గంలో 25వేల మందికి పైగా ఉన్నారు. ఇందులో విశ్వ బ్రాహ్మణులే కాకుండా చాలా మంది ముస్లిమ్స్ ఇతర కులాలు కూడా ఈ పనిలో ఉన్నారు. ఒక్క విశ్వబ్రాహ్మణులనే కాకుండా స్వర్ణకారు పని వార్లందరికీ ఒక ఫెడరేషన్ ఏర్పాటుచేయాలి. పెద్దపెద్ద గోల్డ్‌షాప్స్ వచ్చి స్వర్ణకారులకు పనులు తగ్గిపోయే పరిస్థితులు వచ్చాయి కాబట్టి వారి పనిలో నైపుణ్యం పెంచుతూ శిక్షణ ఇచ్చి, గుర్తింపు కార్డులు ఇచ్చి, మిషనరీ కొనుగోలు నిమిత్తం రుణాలు కూడా ఇప్పించాలని, నిత్యం వారు దగ్గరగా ఉండి ఆపనులు చేస్తుంటారు. వారికి కొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది కాబట్టి వారికి ఫించను సదుపాయాన్ని కూడా కల్పించాలని కోరుకుంటున్నాను. పోలీసులు స్వర్ణకారులను వేధింపులకు గురిచేస్తూ కేసులు నమోదు చేయడం జరుగుతుంది. వేధింపులను అరికట్టాల్సి ఉంది. తక్కువ ధరకే ఆభరణాలు తయారు చేస్తామంటూ బెంగాలీస్, ఇతర రాష్ట్రాల పనివాళ్లు నెల్లూరుకు రావడం జరుగుతుంది, తద్వారా స్థానిక స్వర్ణకారులు పనులు కోల్పోతున్నారు. స్థానికేతర పనివార్ల నుండి రక్షణ కల్పించాల్సి ఉంది. కాబట్టి స్థానిక స్వర్ణకారులకే గుర్తింపు కార్డులు ఇచ్చి పనులు కల్పించాలని కోరుకుంటున్నాను.

శ్రీ కె.ఎస్.జవహర్(కొవ్వూరు) : ధన్యవాదాలు అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి, గతంలో ఆదరణ పథకం ద్వారా బడుగు, బలహీన వర్గాల వారికి వారి వృత్తుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు, వారి వృత్తిని కొనసాగించుకునేందుకు "ఆదరణ పథకం" తీసుకొచ్చి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేసిన పరిస్థితి ఈ ప్రభుత్వానికి ఉంది. తిరిగి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా గత రెండు సంవత్సరాలుగా వడ్రంగులు గాని, కంసాలీలు కానీ ఏదైతే కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ప్రజలున్నారో వారికోసం వారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా (స్కిల్ డెవలప్‌మెంట్) చేయాలని, ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసింది. వ్యాపారం అనేది మార్కెట్‌లో కుల ప్రాతిపదికగా కాకుండా డబ్బు ప్రాతిపదికగా జరుగుతున్న నేటి పరిస్థితుల్లో వారి వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం దానితోపాటుగా ఆయా వృత్తి పనివాళ్లకు కావల్సిన పనిముట్లను కార్పోరేషన్ ద్వారా కొనుగోలు చేసి ఇచ్చే విధంగా కృషి చేయాలని, పట్టుకొమ్మలైన బీసీలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి, వారి వృత్తి, జీవన ప్రమాణాలు పెంచేందుకు ఏదైతే కాపు కార్పోరేషన్‌కు నిధులు ఇచ్చి, రుణాలు అందచేస్తున్నామో అలాగే బీసీలకు కూడా ఇవ్వాలి. బీసీల విషయానికి వచ్చేసరికి పరిమితంగా నిధులు ఇచ్చే పరిస్థితులు ఉన్నందున, బీసి కార్పోరేషన్‌కు కూడా నిధులు కేటాయించి, బీసీలకు ప్రత్యేకంగా రుణాలు మంజూరు చేసేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలని తమద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీకాంత్‌రెడ్డి

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి(రాయచోటి) : రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణకారులు వారివారి నియోజకవర్గ శాసనసభ్యులకు రిప్రజంటేషన్ కూడా ఇచ్చారు. దానిపై మంత్రి గారు పోలీసుల వేధింపులు లేవు అని చెప్పారు. పోలీసుల వేధింపులు ఎక్కువగా ఉన్నాయి కాబట్టే, మానిఫెస్టోలో కూడా చెప్పారు, అందుకే చెప్పాల్సి వస్తుంది. స్వర్ణకారులను పోలీసుల వేధింపుల నుండి విముక్తులను చేయడానికి 1986 పోలీసు మెమోను జిఓగా మార్చి అమలు చేస్తామని చెప్పారు. అది జరగలేదు. వాళ్లు చేయని తప్పుకు కూడా వేధింపులకు గురౌతున్నారు. అదేవిధంగా బీసీలపై మాకున్న ప్రేమ అపారమైనది అని చెప్పుకోడానికే కాని, ఏరకంగా ఎక్కడా కూడా ఏవిధమైన సౌకర్యాలు కల్పించలేని పరిస్థితి ఉంది. బీసీ కులస్తులపై విధించిన వృత్తి, సేవలపన్నులను కూడా రద్దు చేస్తామని చెప్పారు ఇంత వరకు ఆచరణకు నోచుకోలేదు. వీటన్నింటిపై మాటలు చెప్పకుండా ఆచరణలో పెట్టాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్(విశాఖపట్నం-దక్షిణం ) ః ధన్యవాదాలు అధ్యక్షా నా నియోజకవర్గంలో చాలామంది చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే స్వర్ణకారులు ఉన్నారు. ముఖ్యంగా ఈమధ్యకాలంలో PAN Card Purchases అనేది తీసుకొని రావడం వలన చిన్నచిన్న వ్యాపారస్తులు ఇబ్బంది పడుతున్నారు. షాప్స్ మూతపడుతున్నాయి. దీనిని లిబరలైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Of course, it is out of books, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకొంటూ జీవిస్తున్న వ్యాపారస్తులు నిలద్రొక్కుకునేంత వరకు ప్రభుత్వం వారికి తోడుగా ఉండాల్సిన అవసరం ఉంది. కాబట్టి వారిపట్ల ప్రభుత్వ పునరాలోచన చేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ..

శ్రీ కొల్లు రవీంద్ర(మచిలీపట్నం) ః ధన్యవాదాలు అధ్యక్షా విశ్వబ్రాహ్మణ కోఆపరేటివ్ కార్పోరేషన్ లిమిటెడ్ మొట్టమొదట జిఓ.ఎం.ఎస్నం.85 ద్వారా 01-03-2009సంవత్సరంలో Industries and Commerce Department పరిధిలో ఉండేది. కానీ ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌లో కేటాయించక పోవడం దురదృష్టకరం. తరువాత జి.ఓ.నం.143, తేది.16-10-2010 Industries and Commerce Department నుండి తొలగించి BC welfare Department తో కలపడం జరిగింది.

విశ్వబ్రాహ్మణ వర్గాలు చాలా పేదవర్గాలు. ముఖ్యంగా వీరు ఐదు రకాల వృత్తులో పనిచేస్తుంటారు, అవి బంగారంపని, వడ్రంగిపని, కంచరి పని, కమ్మరం, శిల్పాలు చెక్కడం వంటివి వీరు చేసేపనులు. ఈనాటి పోటీ ప్రపంచంలో ఆపనివారు చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. పూటగడవని పరిస్థితుల్లో వారున్నారు. గత ప్రభుత్వం కేవలం  కార్పోరేషన్ ఏర్పాటు చేయడం, ఫెడరేషన్స్ ఏర్పాటు చేయడం,  ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో పది ఫెడరేషన్స్ ఉన్నాయి వాషర్‌మెన్ ఫెడరేషన్, నాయిబ్రాహ్మణ ఫెడరేషన్, వడ్డెర కోపరేటివ్ ఫెడరేషన్, సగర ఫెడరేషన్, వాల్మీకి బోయ, కృష్ణబలిజ భట్రాజ, కుమ్మరి శాలివాహన, మేదర ఫైనాన్స్ కార్పోరేషన్. ఇవన్నీ 1981నుండి దాదాపు 30-35 సంవత్సరాలుగా ఉన్నప్పటికీ  వాటికి  ఖర్చు చేసింది ఇప్పటికి కేవలం రూ.27కోట్లు మాత్రమే. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదటి సారిగా, ఫెడరేషన్స్ విషయమై బ్యాంకర్స్‌తో మాట్లాడి గత సంవత్సరం ప్రారంభించిన ఒక్కసంవత్సరంలోనే రూ.28కోట్లు ఖర్చుపెట్టి ఫెడరేషన్స్‌ను బలోపేతం చేయడానికి  నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

ఇదే కాకుండా బి.సి.ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు రూ.310కోట్లు ఖర్చుపెట్టాం. మొదటి విడతగా 36589మందికి రూ.126.79కోట్లు రెండవ విడత రూ.114కోట్లు 34183మంది సభ్యులకు, మూడవ విడత రూ.69.49కోట్లు 25303మందికి అంటే 96,75000మందికి రూ.310కోట్లు సబ్సిడీ రూపేణా, రూ.310కోట్లు బ్యాంకుల నుండి రుణాలిప్పించాం.

గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు బి.సి.ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఖర్చుపెట్టింది కేవలం రూ.71కోట్లు మాత్రమే. ఈ కార్పొరేషన్‌ను తెలుగుదేశం ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే రూ.310కోట్లు ఖర్చుపెట్టాం అంటే, అదే బడుగు బలహీన వర్గాల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చేతిపనివారలకు పాత విధానాలు అవలంభించడం మూలాన ప్రొడక్షన్ తగ్గిపోయి, కనీస గిట్టుబాటు వేతనాలు కూడా పొందలేకపోవడాన్ని గమనించి, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా వచ్చే నెల నుండి ప్రారంభించి ప్రతి నెలలో 5-6 ఫెడరేషన్స్‌ను తీసుకొని ఆ ఫెడరేషన్ పరిధిలో వారికి పనిలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ ఇప్పించడమే కాకుండా ఫెడరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ.25000లు చొప్పున ఇస్తున్నాం. ఒక్కొక్క గ్రూప్ సభ్యులు దాదాపు 15మందికి 7.5లక్షలు సబ్సిడీ రూపేణా, రూ.7.5లక్షలు బ్యాంకు రుణం రూపేణా మొత్తం గ్రూప్‌కు రూ.15.00లక్షలతో ఒక యూనిట్‌ని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**9.50 am (6)**

ఈ కార్యక్రమాన్ని కూడా తీసుకుని, బడుగు బలహీన వర్గాలలో చైతన్యం తీసుకురావడం, వృత్తిలో కూడా నైపుణ్యం తీసుకొచ్చేందుకు ఈ కార్యక్రమాలన్నీ కూడా తీసుకోవడం జరుగుతుంది.

అలాగే ఇప్పుడు పెద్దలు, శ్రీ పి.విష్ణుకుమార్‌రాజుగారు పోలీసుల నుంచి ఇబ్బంది ఉందని చెప్పారు, అలాంటేదేమైనా మా దృష్టికి వచ్చినట్లయితే కచ్చితంగా దానిమీద కూడా చర్యలు తీసుకుంటాం. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానంలో విశ్వ బ్రాహ్మణులకు సంబంధించి తాలిబొట్టు విషయం అడిగారు. తప్పకుండా, దానిని కూడా వారి దృష్టికి తీసుకెళ్తాం. కమ్మరి వృత్తికి సంబంధించి, వాళ్లల్లో కూడా skills develop చేసి తప్పకుండా, ఆ కార్యక్రమాలు కూడా తీసుకోవడం జరుగుతుంది. ఇప్పుడు సామాజిక భవనం గురించి అడిగారు. ఇప్పుడు దాదాపుగా 138 కులాలు ఉన్నాయి. ఈ

138 కులాలకూ కలిపి ఈరోజున ప్రతీ జిల్లాలో కూడా రూ.5 కోట్లతో బిసి భవన్ ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. (అధికార పార్టీ చప్పట్లు) ఈరకంగా బలహీన వర్గాల కోసం చేస్తున్నాము. అలాగే సభ్యులు శ్రీ అనిల్‌గారు Federations విషయం చెప్పారు. Federations ను ఈరోజున బలోపేతం చేసుకునేదానికి కార్యక్రమం తీసుకున్నాం. అలాగే skill development కార్యక్రమాలు కూడా ఏర్పాటుచేయడం జరుగుతుంది. అలాగే సభ్యులు శ్రీ కొత్తపల్లి సామ్యూల్ జవహర్, శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డిగారు, శ్రీ వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడారు. తప్పకుండా వాళ్లు ఇచ్చిన సూచనలన్నీ పరిగణలోకి తీసుకుని బడుగు, బలహీన వర్గాల కోసం తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలియజేస్తున్నాను.

MR SPEAKER: Question No.2079, Minister for Municipal Administration.

ప్రశ్న నెం. 2079 (107)

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :-

ఎ) రాష్ట్రంలోని పలు పురపాలక సంఘాలలో చేపడుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత లోపించిన విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడిందా ;

బి) నాణ్యతా నియంత్రణ శాఖ చేసిన తనిఖీలో, తనిఖీ చేసిన పనులు, నాణ్యత లోపించిందని కనుగొన్న పనుల వివరాలు ఏమిటి ;

సి) వివిధ మునిసిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాల పనులలో నాణ్యతను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

## సమాధానం

ఎ) లేదండీ, నాణ్యతా ప్రమాణాలను తగురీతిగా పాటిస్తూ, అన్ని మునిసిపల్ కార్పొరేషన్లలో, అన్ని అభివృద్ధి పనులను మంచి నాణ్యతతో చేపట్టడమయింది.

బి) ప్రజా ఆరోగ్య శాఖకు అనుబంధంగా ఉన్న నాణ్యతా నియంత్రణ విభాగం, మెటీరియల్స్‌తో సహా పనుల తనిఖీని చేపట్టి, మెరుగుదలకు నియతకాలికంగా సలహాలు ఇచ్చి, ఏదైనా లోపం ఉన్నట్లయితే ప్రశ్నిస్తుంది కూడా. నాణ్యతా నియంత్రణ విభాగం నుండి నివేదిక అందినప్పుడల్లా చేసే పనులలో నాణ్యత ఉండే విధంగా చేయడానికి శాఖ వెంటనే దిద్దుబాటు చర్యను తీసుకుంటున్నది. ఒకవేళ పురపాలక సంఘాలు, మునిసిపల్ కార్పొరేషన్లు పనులను చేపడితే, ఆయా పట్టణ స్థానిక సంస్థలు, తృతీయ పక్షం నాణ్యతా నియంత్రణ సంస్థల సేవలను వినియోగించుకొని పనుల నాణ్యతను పాటిస్తాయి.

-2-

సి) పనులలో నాణ్యత ఉండే విధంగా చేయడానికి ప్రజా ఆరోగ్య శాఖకు అనుబంధంగా ఉన్న నాణ్యత నియంత్రణ కేంద్రం మరియు పట్టణ స్థానిక సంస్థలు నియమించుకున్న తృతీయపక్షం సంస్థ చేసిన సూచనలను ఖచ్చితంగా అమలు చేయాలని అన్ని పట్టణ స్థానిక సంస్థలకు, ప్రజా ఆరోగ్య శాఖకు సలహా ఇవ్వడమయింది.

డా. పి. నారాయణః అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానం లేదండి, రెండవ ప్రశ్న ఉత్పన్నం కాదు, మూడవ ప్రశ్నకు క్వాలిటీ కంట్రోల్ ద్వారా ఈ క్వాలిటీని మెయింటెన్ చేయడం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్ః ప్రభాకర్ చౌదరి గారు.

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి(అనంతపూర్-అర్బన్)ః ధన్యవాదాలు అధ్యక్షా, అనేక నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలలో అక్కడ నాణ్యత లోపించి, సిమెంట్ రోడ్లు అన్నీ పగుళ్లు, డ్రైయినేజీలు కూడా వేసిన రెండు మూడు నెలలకే మొత్తం శిథిలమయ్యే పరిస్థితిని చాలా ప్రాంతాలలో చూస్తున్నాము. నేను ఒకసారి క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించిన వ్యక్తులతో మాట్లాడదామంటే, మాకు సంబంధం లేదని అన్నారు. సంబంధిత అధికారులను బిల్స్ ఎట్లా ఇచ్చారని అడిగితే, Third Party Quality Control ఉందని, వాళ్లు ఇది సర్టిఫై చేశారని చెప్పారు. ఎవరీ Third Party Quality Control అంటే, ప్రైవేటు వ్యక్తులను పెట్టి, వాళ్లకేదో కొంత ముట్టజెప్తే వాటిని సర్టిఫై చేసి ఇచ్చేటువంటి ఒక దుష్ట సంప్రదాయం ఉంది. దాంట్లో ముఖ్యంగా, ఆయా ప్రాంతాల్లో ప్రజలు పన్నులు కట్టి, మాకు రోడ్లు, కాలువలు వేస్తారు, మా నిధుల ద్వారా ఇక్కడ అభివృద్ధి చేస్తారనే భావన అక్కడున్న ప్రజల్లో ఉంది. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్రం నుంచి వచ్చిన నిధులు, పలు రకాల నిధుల వల్ల ఆ ప్రాంతంలో స్థానిక సంస్థలను బలోపేతం కావడానికి, అక్కడ మౌలిక సదుపాయాలు కలుగజేయడానికి దోహదపడే విధంగా ఈ నిధుల్ని దుర్వినియోగం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద, ప్రజా ప్రతినిధుల మీద ఉంది. అనేక ప్రాంతాల్లో చూస్తే, నాకు నిజంగానే బాధ గలుగుతుంది. నేను మంత్రిగారికి ఒకటే అడుగుతున్నాను. ఉత్పన్నం కాదు అని సమాధానం చెప్పారు కాబట్టి, నేను ఆ certified copy ను తెప్పించాను. ఏవిధంగా ఇచ్చారంటే, స్థానికంగా కార్పోరేటర్లు, కౌన్సిలర్లు ఉంటారు, బెదిరిస్తారు, మేము బలవంతంగా చెప్పే పరిస్థితిలో మీరు చేయలేని పరిస్థితి. గౌరవ ముఖ్యమంత్రిగారు

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు అన్ని శాఖల్లో కూడా ఈ క్వాలిటీని బాగా సూపర్‌వైజ్ చేయాలి, ఈ అవినీతి, అక్రమాలను నియంత్రించాలని చెప్పి శ్రీ సుబ్బిరామిరెడ్డి అనే ఒక చీఫ్ ఇంజినీర్‌ని వేసి, ప్రత్యేకంగా ఒక నిఘాను ఏర్పాటుచేసిన మూలాన ఈరోజు కూడా అక్కడక్కడ రోడ్లు, భవనాలు మంచిగా కనపడుతున్నాయి. నేను మంత్రిగారిని మీద్వారా కోరేదేమంటే, మనమేదో Third Party Quality Control అని చెప్పి వదిలేసే పరిస్థితి మూలాన అన్ని ప్రభుత్వ శాఖలలో కూడా నియంత్రించడానికి, నిఘా పెంచడానికి, Quality ని control చేయడానికి ఆయా ప్రాంతాలలో డిపార్ట్‌మెంట్ల వైపు కొన్ని cells ఉన్నాయి. మునిసిపాలిటీలలోనూ, అదేవిధంగా నగరపాలక సంస్థల్లో కూడా పురపాలక సంఘాలతోపాటు ప్రభుత్వపరంగా ఉండేటువంటి సాంకేతిక పనులు.. ఇవాళ Public Health ఉంది. Public Health కూడా మునిసిపాలిటీ ఆధీనంలో ఉంది. వాళ్లని ఈ క్వాలిటీని నియంత్రించడానికి ఆదేశాలిస్తే తప్పేంటి? దీంట్లో మేము సలహా ఇవ్వడం లేదని చెప్పి నాకు రిప్లై ఇచ్చారు. అంటే మంత్రిగా, ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న మనం, సలహాలు కాదు అధ్యక్షా, మనం ఆదేశాలు ఇవ్వాలి. ఆదేశాలివ్వాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నాను. తక్షణమే ఆదేశాలు జారీ చేసి ఈ ప్రభుత్వ ధనం ఏదైతే ఉందో, ప్రజల యొక్క నిధులు ఏవైతో ఉన్నాయో, వాటిని కాపాడవలిసిన బాధ్యతను గుర్తెరిగి పనిచేద్దాం, దానికి మీరు సరైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః డా. దేశాయ్ తిప్పారెడ్డి .......

డా. దేశాయ్ తిప్పారెడ్డి (మదనపల్లె)ః అధ్యక్షా ధన్యవాదాలు. మదనపల్లె మునిసిపాలిటీలో చాలావరకు పనులు కూడా స్టార్ట్ చేయడం లేదు. చేసిన పనులు కూడా నాసిరకంగా ఉన్నాయి. మంత్రిగారి దృష్టికి కూడా చాలాసార్లు తీసుకొచ్చాము. మదనపల్లె మునిసిపాలిటీలో సానిటేషన్‌లో, ఇతర అన్ని పనులలో జరుగుతున్న అవినీతి గురించి కూడా చెప్పాము. అక్కడున్న పాలకవర్గం వారు కాంట్రాక్టర్లను కూడా భయభ్రాంతులు చేసి, వాళ్లకు కొంత పర్సెంటేజి ఇస్తే తప్ప కాంట్రాక్టర్లు పనులు చేయలేని పరిస్థితులున్నాయి. దానిని rectify చేయాలని మేము కోరుకొంటున్నాము. ఇప్పటికీ కూడా, ఈ సంవత్సరంలో మూడు నెలల క్రితం పడిన వర్షాలకు రోడ్లు డ్యామేజ్ అయ్యాయి. రిపేర్లు కూడా చేయలేని పరిస్థితి ఉంది. కాంట్రాక్టర్లను అడిగితే అక్కడున్న పాలక పక్షం మమ్మల్ని బెదిరిస్తుంది సర్ అని ఏవేవో సాకులు చెప్తున్నారు. కొంత డబ్బులిస్తే తప్ప చేయలేని పరిస్థితులున్నాయి. దానిని rectify చేసి, దానిమీద దృష్టి పెట్టాలని కోరుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః రాజేంద్రప్రసాద్‌గారు.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్(తెనాలి)ః అధ్యక్షా, అభివృద్ధి అనగానే నాణ్యతపైన, అదేవిధంగా అవినీతి గురించి చర్చకు రావడం అనేది, ఈ మధ్య కాలంలో చాలా సహజమైపోయింది. అయితే ప్రభుత్వ పరంగా కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. దీనికొక Central Vigilance అనేది ఏదైనా constitute చేస్తున్నారా అని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అంతేగాకుండా, లోకల్‌గా Quality Control System ఒకదానిని constitute చేసి, దీనికొరకు టెండరు పిలిచి, కొంత డబ్బును కేటాయించడం, అక్కడ నుంచి certificate తెచ్చుకోమని కాంట్రాక్టరుకి చెప్పడం, ఆ Quality Control వ్యవస్థ ఎక్కడో ఉండడం, అక్కడికి వెళ్లడం, ఇక్కడికి రావడం వల్ల చాలా జాప్యం జరుగుతోంది. అసలు మునిసిపాలిటీ సిస్టంలోనే ఆ సిస్టం ఉంటే బాగుంటుంది. నాకైతే అర్థం కావడం లేదు, నేనైతే గతంలో రూరల్‌లో ఎమ్మెల్యేగా ఉన్నాను, కానీ ఇప్పుడు నేను మునిసిపాలిటీకి ప్రాతినిధ్యం వహించే సందర్భంలో నాకు అనిపించేదేమంటే, ఏ వర్క్సని టేకప్ చేసినా కూడా Identification, works estimate, works o.k. అయిన తర్వాత resolution, తర్వాత దానికి టెండర్లు పిలవడం, తర్వాత work order ఇవ్వడం, తర్వాత MoU ఇవ్వడం, ఇవన్నీ పరిశీలనలోకి తీసుకుని, ఇదంతా కాలిక్యులేట్ చేస్తే, ఒక వర్క్ పూర్తిచేయడానికి కనీసం 10 నెలలు తీసుకుంటుంది. ఈలోపు Quality Control వాళ్లు వచ్చి చెక్ చేయటం, లేకపోతే first bill, second bill, third bill అని చెప్పి, చిన్న చిన్న వర్క్స్ మునిసిపాలిటీల్లో ఉంటాయి. రూ.5 లక్షల వర్క్స్ అనో, రూ.4 లక్షల వర్క్స్ అనో, రూ.10 లక్షల వర్క్స్ అనో, మాగ్జిమమ్ రూ.15 లక్షల కంటే ఎక్కువ ఉండవు. కానీ ఈ సమయమంతా కూడా ఇట్లాంటి వాటికే వృథా అయిపోవడం వల్ల ఈ modus operandi మార్పు చేయడానికి ప్రభుత్వం ఏదైనా ఆలోచిస్తుందా అనేది కూడా ఇందులో పరిగణలోకి తీసుకోవలసిన అవసరం ఉందని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

డా. పి. నారాయణః అధ్యక్షా, Public Health Department లో Quality Control Cell ఉంది. అది Superintendentending Engineer ఆధ్వర్యంలో ఉంటుంది. పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ చేసే వర్క్సని అంతా ఆ క్వాలిటీ కంట్రోలే చూస్తుంది. అదేవిధంగా, ULBs టెండర్ల ద్వారా Third party Quality Control ని తీసుకుని వాళ్ల ద్వారా actual గా చేస్తున్నారు. అదేవిధంగా APUFIDC వాళ్లు కూడా

ఈ Quality Control ని appoint చేసి దానిద్వారా చేస్తున్నారు. గౌరవ సభ్యులు డా. దేశాయ్ తిప్పారెడ్డి గారు మదనపల్లి మునిసిపాలిటీ గురించి చెప్పారు. Immediate గా Chief Engineer కి instructions ఇచ్చి, వాటిని verify చేయడం జరుగుతుంది.

(ఈ సందర్భంలో బిజెపి శాసనసభా పక్ష సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

MR SPEAKER: Question No.2457, Minister for Rural Development.

ప్రశ్న నెం.2457 (108)

సర్వశ్రీ/శ్రీమతి
కిడారి సర్వేశ్వర రావు,
ఈశ్వరీ గిడ్డి,
రాజన్న దొర పీడిక,
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) 2009 నుండి 2014 వరకు పాడేరు, అరకు ఏజెన్సీ ప్రాంతాలలో ఇందిర జలప్రభ క్రింద ఖర్చు చేసిన నిధుల మొత్తం ఎంత ;

బి) ఏఏ మండలాలు, ఏఏ ప్రాంతాలల్లో సదరు పథకాన్ని అమలుచేయడమయింది ; ప్రస్తుతం అవి వినియోగంలోకి వచ్చాయా ;

సి) ఏ పని చేయకుండ స్వాహా చేసిన అట్టి నిధులను తిరిగి రాబట్టే ప్రతిపాదన ఏదైన ఉందా ; అయితే అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి ?

సమాధానం

ఎ) విశాఖపట్టణం జిల్లాలో 10-2-2011నుండి ఇందిర జలప్రభ కార్యక్రమాన్ని అమలు చేయడమయింది. విశాఖపట్టణంలోని ఏజెన్సీ ప్రాంతాలల్లో 2014 వరకు ఈ కార్యక్రమం క్రింద ఖర్చు చేసిన మొత్తం రూ. 235.04 లక్షలు.

బి) పట్టీక రూపంలో మండల వారీ వివరాలును సభాసమక్షంలో ఉంచడమయింది.

సి) విశాఖపట్టణం జిల్లాలో కార్యక్రమాన్ని అమలుచేసిన మండలాలలో నిధుల దుర్వినియోగం చోటుచేసుకున్నట్లుగా నివేదించబడలేదు.

## ప్రశ్న నెం. 2457లోని (బి) ఖండానికి అనుబంధం

## విశాఖపట్నంలో ఇందిర జల ప్రభ పథకం మండలం వారీ వివరాలు

| మండలం పేరు | జి.పి.ల సంఖ్య | జనావాసాల సంఖ్య | వర్తింప చేసిన విస్తీర్ణం (ఎకరాలలో) | వినియోగించిన విస్తీర్ణం (ఎకరాలలో) |
|---|---|---|---|---|
| 1) జి. మాడుగుల | 1 | 1 | 10.17 | 10.17 |
| 2) పాడేరు | 1 | 1 | 16.67 | 16.67 |
| 3) అరకువాలీ | 4 | 5 | 102.5 | 102.5 |
| 4) అనంతగిరి | 2 | 3 | 51 | 51 |
| 5) దుమ్బ్రిగూడ | 1 | 2 | 42 | 42 |
| 6) హుకుంపేట | 3 | 5 | 79 | 79 |
| 7) కొయ్యూరు | 12 | 25 | 780 | 780 |
| 8) చింతపల్లి | 2 | 4 | 50 | 50 |
| **మొత్తం :-** | **26** | **46** | **1131.34** | **1131.34** |

శ్రీమతి కిమిడి మృణాళినిః అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలో అరకు, పాడేరు ఏజెన్సీ ఏరియాలలో 2011, 2014 సంవత్సరాల మధ్య కాలంలో రూ.235.04 లక్షలు సాంక్షన్ చేయడం జరిగింది. ఇందులో 8 మండలాలలో 26 గ్రామ పంచాయతీలు, 46 జనవాసాలలో 1131.34 ఎకరాలలో సాంక్షన్ చేశారు. అయితే (సి) ప్రశ్నలో ఏ పని చేయకుండా స్వాహా చేసిన అట్టి నిధులను తిరిగి రాబట్టే ప్రతిపాదన ఏదైన ఉందా అని అడిగారు. అయితే దీనికి సంబంధించిన కంప్లైంట్స్‌లో ఇంతవరకూ ఎక్కడ misappropriation లేదు అనే విషయాన్ని అధికారులు తెలియజేశారు.

మిస్టర్ స్పీకర్ః సర్వేశ్వరరావుగారు, రాజన్న దొర, ఈశ్వరిగారు.

శ్రీమతి ఈశ్వరి గిడ్డి(పాడేరు)ః ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు " ఇందిర జల ప్రభ " పథకాన్ని "ఎన్.టి.ఆర్ జల సిరి" గా పేరు మార్చడం జరిగింది. ఇదే ఇందిర జల ప్రభ ద్వారా హరిజనులు, గిరిజనులు మరియు ఇతర పేద రైతులు, పోడు భూములు, బీడు భూములను అభివృద్ధి చేసి, నీటి వనరులు కల్పించి, అంటే బోర్లు తవ్వించి, ఆధునిక పంటలు పండించుకొనుటకు ఏర్పాటు చేసినటువంటి పథకం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఈ పథకం కోసం ఇప్పుడే మంత్రివర్యులు ఎంత ఖర్చు చేశారో చెప్పారు. లక్షలాది రూపాయలను ఖర్చు చేశారు. మరి ప్రభుత్వ రికార్డు ప్రకారంగా రూ.235.04 లక్షలు ఖర్చు చేశామని చెబుతున్నారు. పైగా పాడేరు, అరకు నియోజకవర్గాలలో మండలాల వారీగా చూస్తే విస్తీర్ణం ప్రకారంగా 1131.34 ఎకరాలలో వినియోగించిన వివరాలను తెలియజేశారు.

**10.00 AM (7)**

కానీ మాకు తెలిసిన విషయం ఏమిటంటే ఇప్పటివరకు ఈ పథకం పూర్తి స్థాయిలో ఎక్కడ ఇంప్లిమెంట్ చేశారో కనిపించలేదు. ఉదాహరణకు పాడేరు మండలంలో గబ్బంగిలో ఇందిరా జలప్రభ పేరు చెప్పి ఒకే ఒక బోరు వేయించారు. నాకు తెలిసి ఆ ఒక్క బోరు కోసం లక్ష రూపాయలు ఖర్చుఅయి ఉంటుంది. కానీ దానికి సంబంధించి రూ.50 లక్షలుగా మార్చేశారు. అలాగే పెదబాయలు మండలం గంపరాయ్, అరకులో ఉగ్రాడ, హుకుంపేట మండలం గడుగుపల్లె ఇలా 11 మండలాలలో ఎక్కడా కూడా పూర్తి స్థాయిలో ఈ పథకాన్ని అమలు చేయలేదు అధ్యక్షా.

మూడో ప్రశ్నకు విశాఖపట్టణం జిల్లాలో కార్యక్రమాన్ని అమలు చేసిన మండలాలలో దుర్వినియోగం చోటుచేసుకున్నట్లుగా నివేదించబడలేదని మంత్రివర్యులు చెప్పడం జరిగింది. నేను మంత్రివర్యులను మీ ద్వారా ఒకటే అడుగుతున్నాను. గత ప్రభుత్వంలోనున్న రాజకీయ ప్రతినిధులు, అధికారులు అందరూ కలిపి ఏకంగా ఒక పథకాన్ని పెట్టేటప్పుడు కచ్చితంగా ప్రజాప్రతినిధులుగా అక్కడున్న ప్రజలకు తెలియజేయాల్సిన పరిస్థితి ఉంది. కాని గిరిజనుల, పేద రైతుల పేర్లు చెప్పుకొని కోట్లాది రూపాయల నిధులను గత ప్రభుత్వంలోనున్న రాజకీయ ప్రతినిధులు, అధికారులు ఇరువురు కూడా అవినీతి చేయడం జరిగింది.

దానిపై ఒక విచారణ కమిటీని ఖచ్చితంగా వేసి, ఈ నిధులు ఎలా దుర్వినియోగం అయ్యాయో తెలుసుకొని చర్యలు తీసుకోవాలి. ఈరోజువరకు గిరిజన రైతులకు ఎక్కడా కూడా వ్యవసాయపరంగా సాగుబడిచేసే వ్యవసాయ భూమి చూపించలేదు.

ప్రస్తుతం ఉన్న ఎన్టీఆర్ జలసిరిలో కూడా జన్మభూమి కమిటీ సభ్యులే ఆధిపత్యం వహిస్తున్నారు. ఎందుకంటే జిల్లాకు 15,000 బోర్లు వేయించాలని చెప్పడం జరిగింది. కానీ ఇక్కడ జరుగుతున్నదేమంటే, అధికారులను విషయాలను అడుగుతుంటే కనీసం వివరాలు తెలియజేయడానికి భయపడుతున్నారు.

ఈసభ ద్వారా మంత్రివర్యులను నేను విన్నవించేదేమంటే దయచేసి దీనిపై విచారణ కమిటీని వేయండి. ఎవరైతే అవినీతికి పాల్పడ్డారో వారిపై చర్యలు తీసుకోవాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : Yes, Rajannadora garu.

శ్రీ పీడిక రాజన్నదొర : అధ్యక్షా, మా గౌరవసభ్యురాలు చెప్పినట్లు గిరిజన ప్రాంతాలలో ఈ ఇందిరా జలప్రభ పథకం క్రింద కోట్లాది రూపాయలు మంజూరుచేయడం జరిగింది. పోడు భూములు, బీడు భూములు అనేక రకాలు భూములున్నాయి. వాటిని చదునుచేసి, కరెంట్‌తో బోర్లు ఇచ్చి రైతులకు వ్యవసాయం చేయించడం కోసం చేశారు. సాలూరు నియోజకవర్గంలో పాచిపెంట మండలంలో దళితులకు ఒకేచోట 600 ఎకరాల భూములు ఇవ్వడం జరిగింది. అక్కడ గోతులు త్రవ్వారు గానీ బోర్లు వేయలేదు. వేసినచోట కరెంట్ ఇవ్వలేదు.

అదేవిధంగా గిరిజన ప్రాంతంలో గానీ, దళితులకు ఇచ్చిన భూములలో గానీ చాలాచోట్ల ఇందిరా జలప్రభ పథకం ఎక్కడ ఇచ్చారో అందులో చాలా అవినీతి జరిగింది. మంత్రి గారికి, ప్రభుత్వానికి రిపోర్టులు రాకపోవచ్చు కానీ ఎక్కడైతే ఖర్చులు చూపించారో ఆ ఖర్చులకు అనుగుణంగా విచారణ కార్యక్రమం చేపట్టాలి.

అదేవిధంగా ఎన్టీఆర్ జలసిరి పథకం క్రింద ఇస్తున్నారు చాలా సంతోషం. కానీ జన్మభూమి కమిటీల వరకు ఇచ్చినవే కాకుండా నిజంగా అర్హులైన పేదలకు, హరిజనులు, గిరిజనులు, బీసీలు, ఓసీలు కావచ్చు అందరికీ ఇచ్చేటట్లు చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది, సన్నకారు, చిన్నకారు, హరిజనులు, గిరిజనులు అందరూ కూడా మంచి సేద్యం చేయడానికి అవకాశం ఉంటుంది. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి తమరి ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER : Yes, Minister garu.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, గత ప్రభుత్వంలో 2011, 2014 మధ్య కాలంలో misappropriation జరిగిన విషయాన్ని గౌరవసభ్యురాలు శ్రీమతి గిడ్డి ఈశ్వరి గారు చెప్పారు. సభ్యురాలు తెలిపిన గ్రామాలను నోట్ చేసుకున్నాం. ఇంకా అదనంగా ఏ గ్రామాలు ఉన్నా వాటిని కూడా రాతపూర్వకంగా ఇస్తే తప్పకుండా దర్యాప్తు జరిపించి నిధుల దుర్వినియోగం జరిగినదని వాస్తవాలు తెలిస్తే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అయితే, ఎన్టీఆర్ జలసిరి పథకంలో misappropriation అంటే ప్రతీదీ Electronic Fund Transfer System, Aadhar, Job Card, Geo-Tagging ఉంటాయి. ఎలాంటి misappropriation ఉన్నా చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేసే పరిస్థితి ఉండదని గౌరవ సభ్యురాలుకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

రెండవది, ఎన్టీఆర్ జలసిరి పథకం గురించి చెప్పారు. Beneficiaries Selection మండల స్థాయిల్లో జరుగుతోంది. PD DWMA ద్వారా Ground Water Department కు వెళుతుంది. Ground Water Department feasibility చూసుకున్న తరవాత మాత్రమే జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తారు. Successful Bore-well అంటే 4500 lit. per hour ఉంటే తప్ప బోర్‌వెల్ మంజూరు చేయడం జరగదు. సన్న, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ రైతులు అన్ని కులాల వారికి ఎన్టీఆర్ జలసిరి పథకంలో ఇవ్వడం జరుగుతోంది. ఎవరికైతే అర్హత ఉందో తప్పకుండా వారికి న్యాయం జరుగుతుందన్న విషయాన్ని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : Question No: 2479 (109), Minister for Backward Classes Welfare.

ప్రశ్న నెం.2479 (109)

శ్రీ శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్యే.

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) జగ్గయ్యపేట నియోజకవర్గంలో బాలుర నైవాసిక పాఠశాలను మంజూరు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర) ః**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ.

శ్రీ శ్రీరాం రాజగోపాల్(జగ్గయ్యపేట)ః ధన్యవాదాలు అధ్యక్షా. మినిష్టర్ గారు సమాధానం చెబుతూ జగ్గయ్యపేటలో Boys Residential School ఏర్పాటుచేసే ఆలోచన లేదని, వాటి వివరాలకు సంబంధం లేదని తెలియజేశారు. జగ్గయ్యపేటలో Boys Residential School ఏర్పాటుచేయమని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. దానికి కావలసిన ప్రభుత్వ భూములు కూడా ఉన్నాయి. మా దగ్గర చాలామంది పేదవాళ్లు సరైన విద్య లేకపోవడం వల్ల dropouts పెరుగుతున్నాయి. ప్రభుత్వం Residential School ఏర్పాటుచేయడం వల్ల పేద విద్యార్థులు కూడా Private Corporate Education కు పోటీపడే విధంగా మంచి విద్యను అందించవచ్చును.

రామాయణంలో, భారతంలో రామలక్ష్మణులు, పాండవులు గురుకుల పాఠశాలల్లో చదువుకొని విద్యతోపాటు, విలువిద్యలు, పరిపాలనా వ్యవస్థ, సత్ప్రవర్తన ఏవిధంగా నేర్చుకున్నారో మనకందరికీ తెలుసు. ఆవిధంగా మనం Residential Schools ఆవిధంగా ఏర్పాటుచేస్తే చిన్న వయస్సు నుంచి విద్యనూ, అదే పాఠశాలలో ఆటస్థలాలు ఉంటాయి కాబట్టి వారికి చక్కటి విద్యతోపాటు క్రీడలు, cultural activities అన్నీ డెవలప్ చేయడానికి అవకాశం ఉంటుంది. నా నియోజకవర్గంలో గురుకుల నైవాసిక పాఠశాలను ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా మా ప్రాంతంలో Girls Residential School ఉంది గానీ Boys Residential School లేదు. తప్పకుండా Boys Residential School ఏర్పాటు చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, ఈ సమాజంలో అసమానతలు తొలగాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని మహాత్మ జ్యోతిరావు పూలే గారు చెప్పారు. దానిని మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు బలహీన వర్గాల కోసం ఆంధ్ర రాష్ట్రంలో 1986-87వ సంవత్సరంలో మొట్టమొదటి BC Residential School ను ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో మొత్తం 32 Residential Schools ఉన్నాయి. దానిలో 21 స్కూల్స్‌ని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏర్పాటుచేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 11 మాత్రమే ఏర్పాటు చేశారు. ఈ 21 స్కూల్స్‌లలో 19 సొంత భవనాలతో దాదాపు అధునాతనమైన hostel facilities గానీ అక్కడ అన్నీ కూడా ఏర్పాటు చేసి 19 బిల్డింగ్స్ సొంతంగా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం రెండు మాత్రమే ప్రభుత్వ హాస్టల్స్ బిల్డింగ్స్‌లో నడపబడుతున్న పరిస్థితి ఉండేది. ఇది చాలా దురదృష్టకరమైనప్పటికీ ఈరోజున ముఖ్యంగా బలహీనవర్గాలకు ప్రోత్సహిస్తే, వారు ఏవిధంగా ఉత్తీర్ణత సాధిస్తారన్నది గత సంవత్సరం రిజల్ట్స్ చూసుకున్నట్లైతే 10th Class Results State Average 91.4% ఉంది. కానీ BC Residential Schools లో చదువుకున్న విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 98.5 శాతం ఉంది.

ఈరోజు బలహీనవర్గాల పిల్లలకు భవిష్యత్తులో ఆంధ్రరాష్ట్రంలో 897 హాస్టల్స్‌ను కూడా BC Residential Schools గా మార్చడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఆదేశించడం జరిగింది. భవిష్యత్తులో అన్ని బీసీ హాస్టల్స్‌ను తప్పకుండా Residential Schools గా మార్చడానికి అన్ని కార్యక్రమాలు తీసుకున్నాం.

పదవ తరగతి వరకే కాకుండా జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేయడానికి ఒక కార్యక్రమాన్ని తీసుకున్నాం. దీనిని కూడా ఈ సంవత్సరంలో ప్రారంభించడం జరుగుతుంది. ఇదే కాకుండా hostel buildings కూడా Narasannakote, Hampole లో ఒక్కొక్కటీ నిర్మాణం చేస్తున్నాం. దాదాపు ఒక్కొక్కటీ రూ.13 కోట్లతో చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం కూడా పెద్దఎత్తున కనీసం ఒక 16 హాస్టల్స్‌ని భవిష్యత్తులో Residential Schools గా మార్చడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

జగ్గయ్యపేట వంటి వెనుకబడిన ప్రాంతాలలో, బీసీ వర్గాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో తప్పకుండా ఏర్పాటు చేయడానికి కృషిచేయడం జరుగుతుంది.

**10.10am (8)**

మిస్టర్ స్పీకర్ : రాజగోపాల్ గారూ..

(ఆ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన రెడ్డి తమ స్థానంలో లేచి నిలబడి,
'మంత్రిగారు చెప్పిన దానికిక్లారిఫికేషన్ అడిగేందుకు
మైకు ఇవ్వాల్సింది'గా గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ శ్రీరాంరాజగోపాల్ : అధ్యక్షా, మనం కుల,మతాల భేదాలు ఉండకూడదని చెప్పుకుంటున్నాం. కానీ, ఎస్సీ, ఎస్టీ, బిసీ అంటూ వేర్వేరుగా హాస్టల్స్ ఉండడం వలన చిన్న వయస్సులోనే వాళ్ళకి ఆవిధంగా భేదాలు కల్పిస్తున్నాం. కాబట్టి, నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, గతంలో ఉన్నటువంటి హాస్టల్స్ గానీ, రాబోయే రోజుల్లో పెట్టే హాస్టల్స్ గానీ మొత్తం కూడా ఇంటిగ్రేటెడ్‌గా ఉంటే, చిన్న వయస్సు నుండి వాళ్ళలో కుల, మతాల తేడాలు లేకుండా పెరుగుతారు. కాబట్టి, ఆ విధంగా ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్ రెడ్డి గారూ...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల) : అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి మంత్రిగారిని అడుగుతున్నాను. హాస్టళ్ళను మీరు రెసిడెన్షియల్ స్కూళ్ళగా మార్చడం మంచి కార్యక్రమం, కాదని ఎవ్వరూ అనలేరు. అయితే ఒకటే ఒకటి మిమ్మల్ని అడగదలచుకునేదేమంటే, ఈ హాస్టళ్ళని రెసిడెన్షియల్ స్కూళ్ళుగా మార్చే కార్యక్రమంలో ఉన్న హాస్టళ్ళను తగ్గించకుండా, ప్రతీ హాస్టల్‌ను రెసిడెన్షియల్ స్కూల్‌గా మార్చే కార్యక్రమం చేస్తే బాగుంటుంది. దయచేసి తగ్గించే కార్యక్రమం చేయొద్దని రిక్వెస్ట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ...

శ్రీ కొల్లు రవీంద్ర : తప్పకుండా అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు గారు చెప్పినట్లుగా చేయాలని ప్రభుత్వానికి కూడా ఉంది. అదేవిధంగా strength కూడా చూసుకోవాల్సిన అవసరముంది. ఒక్కొక్క హాస్టల్‌లో మనం 350 నుంచి 500 మధ్య strength పెడుతున్నాం. తప్పకుండా strength ఎక్కువగా వచ్చినట్లైతే, దాదాపు 897 హాస్టళ్ళను కూడా రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చడానికి మేము

సిద్ధంగానే ఉన్నాము. కానీ, అక్కడ పిల్లలు వచ్చేదానిని బట్టి, చూసుకొని చేయాల్సి ఉంటుంది. వారు ఇచ్చినటువంటి సలహాకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : Question No.2408 (110), Minister for Municipal Administration.

ప్రశ్న నెం.2408 (110) శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.,

**గౌరవనీయులైన పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

ఎ) ప్రొద్దుటూరు పట్టణానికి భూగర్భ మురుగునీటి పారుదల కోసం రూ.120 కోట్ల మొత్తాన్ని విడుదల చేసిన విషయం వాస్తవమేనా ;

బి) సదరు భూగర్భ మురుగునీటి పారుదల పనులను ప్రారంభించడమయిందా; లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి ;

సి) సదరు పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది **?**

**పురపాలక పరిపాల, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు (శ్రీ పి.నారాయణ)ః**

ఎ) లేదండీ, రూ.8.33 కోట్ల మొత్తాన్ని మాత్రమే విడుదల చేయడమయింది.

బి) అవునండీ, 7.29 కిలో మీటర్ల మేరకు మురుగునీటి కాలువ లైన్‌లను వేయడమయింది.

సి) కేంద్ర ప్రభుత్వం యుఐడిఎస్ఎస్ఎంటి క్రింద ఈ పథకాన్ని మంజూరు చేయనందున రాష్ట్ర ప్రభుత్వ పథకంగా ఈ పథకాన్ని చేపట్టడమయింది. ప్రాజెక్టు వ్యయం రూ.37.50 కోట్లు కాగా, రూ.8.33 కోట్లను మాత్రమే విడుదల చేయడమయింది. ఆ మేరకు పనులను పూర్తి చేసి, వాటిని తగిన సాంకేతిక పరిజ్ఞానంతో వినియోగంలో ఉంచాలని ప్రతిపాదించడమయింది. రాష్ట్ర ప్రభుత్వ నిధుల లభ్యత మేరకు అంచనాలను తిరిగి రూపొందించిన తరువాత మిగిలిన పనులను చేపట్టడమవుతుంది.

శ్రీ పి. నారాయణ ః అధ్యక్షా, మొదటి ప్రశ్న– లేదండీ, రెండవ ప్రశ్న–అవునండీ, మూడవ ప్రశ్న– డి.పి.ఆర్. తయారు చేసి factual గా ఆ works take up చేయబడతాయి.

మిస్టర్ స్పీకర్ః శివ ప్రసాద్ రెడ్డి గారూ...

శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి (ప్రొద్దుటూరు)ః అధ్యక్షా, ధన్యవాదాలు. 2008 వ సంవత్సరంలో రాజశేఖర రెడ్డి గారు బ్రతికున్న సందర్భంలో 37 కోట్ల 50 లక్షలతో భూగర్భ డ్రైనేజి వ్యవస్థకు ఆరోజు sanction చేయడం జరిగింది. దాదాపుగా ఐదున్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసి, కొంత Civil work చేశారు. Sewage line work చేసినారు. కొన్ని పైపులు కూడా కొన్నారు. అప్పటి శాసనసభ్యులు వరదరాజులు రెడ్డి గారు సమర్థవంతమైన పనిచేయకపోవడం వలన, ఆ తరువాత పని ఆగిపోయింది. అప్పట్నించి, ఇప్పటి వరకు ఆ కార్యక్రమానికి మేము నోచుకోలేదు. ఈ సభలో ప్రత్యేకించి భూగర్భ డ్రైనేజి వ్యవస్థకి సంబంధించి చెప్పాల్సిన సందర్భంలో ఒక విషాదకరమైన విషయం మీకు చెప్పాల్సిన అవసరముంది. డ్రైనేజి వ్యవస్థ ప్రొద్దుటూరు పట్టణంలో సక్రమంగా లేకపోవడం వలన, పారిశుధ్య లోపం విపరీతంగా పెరిగిపోయి, ప్రొద్దుటూరు దోమలకు care of address అయ్యింది. విపరీతమైన దోమలు. ఆరు నెలల క్రితం దోమకాటు వలన మా బిడ్డలు 15 మంది ప్రొద్దుటూరు పట్టణంలో మరణించారు. 'దోమ కాటు వలన మా బిడ్డలు 15 మంది ప్రొద్దుటూరు పట్టణంలో మరణించారు' అని ఈ సభ ద్వారా ప్రభుత్వానికి చెప్పడానికి నేను సిగ్గుతో తల దించుకుంటున్నాను. ఆ పరిస్థితి ఉత్పన్నం కాకూడదంటే, పారిశుధ్య లోపాన్ని అధిగమించాల్సిన అవసరముంది. నియంత్రించాల్సిన అవసరముంది. పారిశుధ్యాన్ని నియంత్రించాలి అంటే, దోమలు రాకుండా చేయాలి అంటే డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా ఉండాల్సిన అవసరముంది. మా ప్రొద్దుటూరు పట్టణంలో 2 లక్షల మంది జనాభా ఉన్నారు. 5 ప్రధానమైన కాలువలున్నాయి. దొరసాని పల్లి ఛానల్, మడ్డూరు ఛానల్, ప్రొద్దుటూరు ఛానల్... ఇలా 5 ఛానల్స్ ఉంటే, ఏ ఒక్క ఛానల్‌ను ఆధునీకరించిన పాపాన పోయిన దాఖలా లేదు. ప్రొద్దుటూరులో పారిశుధ్య లోపం ఎంత దరిద్రంగా ఉంది అని చెప్పాల్సి వస్తే, ప్రొద్దుటూరు పట్టణాన్ని రెండే రెండు సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. 1. త్రాగునీరు-మంచి నీళ్ళ సమస్య, 2. దోమలతో ఇబ్బంది. ఉదయం పూట మా అక్కచెల్లెళ్ళందరూ నీళ్ళ కోసం పడరాని పాట్లు పడుతుంటారు. రాత్రి అయితే, దోమ కాట్లకు గురికావలసి వస్తోంది. ఈ పరిస్థితి నుండి ప్రొద్దుటూరు పట్టణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. 2008 వ సంవత్సరంలో 37 కోట్ల 50 లక్షల రూపాయలతో పని పూర్తి కావలసిన పరిస్థితి ఉంటే, 2016 సంవత్సరానికి వచ్చేసరికి, ఈ 8 సంవత్సరాల్లో 70 కోట్ల వరకు పెరిగిపోయింది. కాబట్టి, 70 కోట్ల రూపాయల నిధులను మాకు విడుదల చేసి, ప్రొద్దుటూరు పట్టణానికి భూగర్భ డ్రైనేజి వ్యవస్థను తీసుకువచ్చి పారిశుధ్య లోపం లేకుండా చేసి, మా బిడ్డల ప్రాణాలు కాపాడేందుకు ఈ

ప్రభుత్వం సహరించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గట్టిగా డిమాండ్ చేస్తున్నాను. మంత్రిగారు కూడా సమాధానం చెప్పాల్సిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ : వేణుగోపాల రెడ్డి గారూ...

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి(గుంటూరు పశ్చిమం) : అధ్యక్షా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్‌లో 3వ అతిపెద్ద మునిసిపల్ కార్పొరేషన్. దాదాపుగా 8 లక్షల పాపులేషన్ వుంది. Also, I am happy to inform this house, Sesquicentenary... గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఆవిర్భవించి నేటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 2016 వ సంవత్సరం Sesquicentenary celebrations చేసుకుంటున్నాం. గౌరవ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ వెంకయ్య నాయుడు గారు, 2014-15 సంవత్సరానికి గుంటూరు, విజయవాడ పట్టణాలకు రూ.1000 కోట్లు under ground drainage వ్యవస్థకి sanction చేసినందుకు ఈ సభ ద్వారా శ్రీ వెంకయ్య నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

MR. SPEAKER: Venugopal Reddy garu that comes under achievement. Supplementary అడగండి, ఏదైనా ఉంటే.....

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి : అధ్యక్షా, రూ. 540 కోట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిధులు, రూ. 368 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కలిపి మొత్తం రూ. 983 కోట్లతో టెండర్లు మీరు సిద్ధం చేశామని చెప్తున్నారు. ఇప్పటికి సంవత్సరం అయినా కూడా టెండర్లు ఎందుకు పిలవలేదు? టెండర్లు ఎప్పుడు పిలిస్తున్నారు? పిలిచే టెండర్లలో కొన్ని specifications చూస్తే, కొన్ని కంపెనీలు మాత్రమే కట్టే విధంగా మాకు అనిపిస్తోంది. దీనిలో Central Government ఇచ్చిన డబ్బు ఉంది కాబట్టి, transparency ఉండాలి. వాడేటటువంటి material ను కూడా గుంటూరు పట్టణానికి దగ్గర్లో దొరికే material తోనే, ఈ project estimations ready కావాలని నేను మంత్రిగారిని కోరుకుంటున్నాను. పారదర్శకంగా ఉండాలంటే, ఎక్కువ మంది పాల్గొనేట్లుగా ఈ-టెండర్లను పిలవాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆంజనేయులు గారూ...

శ్రీ జి.వి. ఆంజనేయులు(వినుకొండ) ః ధన్యవాదాలు అధ్యక్షా, వినుకొండ మునిసిపాలిటీలో గత వంద సంవత్సరాలుగా నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. పేద ప్రజలున్నటువంటి వినుకొండ మునిసిపాలిటీలో నీళ్ళు లేక చాలా ఇబ్బందికరంగా ఉంది. త్రాగునీటి చెరువు కూడా ప్రస్తుతం ఎండిపోయి, ఎన్.ఎస్.పి. నీళ్ళ కోసం ఎదురుచూస్తున్నాం. డ్రైనేజి సమస్యను కూడా పరిష్కరించాలని కోరుతున్నాము. Amrit Scheme పేరుతో కేంద్రమంత్రి శ్రీ వెంకయ్య నాయుడు గారు లక్షలకు పైగా జనాభా ఉన్న మునిసిపాలిటీలకు ఇచ్చారు. కానీ, చిన్న మునిసిపాలిటీలు చాలా పెద్ద ఎత్తున ఇబ్బందులెదుర్కుంటున్నాయి. కాబట్టి, వినుకొండ మునిసిపాలటీల గురించి ప్రత్యేక నిధులు కేటాయించమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్ ః రాజేంద్రప్రసాద్ గారూ...

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ః అధ్యక్షా, మాది కొంచెం serious problem. మా వల్ల ఇతరులకు నష్టం జరిగే పరిస్థితి ఉంది.

మిస్టర్ స్పీకర్ ః జరగనీయకండి.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ః తెనాలి పట్టణం నుండి ప్రధానంగా మూడు కాలువలు పారుతూ ఉన్నాయి. దాని చుట్టూ తెనాలి పట్టణ వాసులు నివసిస్తూ ఉంటారు. మా డ్రైనేజి నీరంతా కూడా ప్రధానంగా మంచినీటి కాలువలు, సాగునీటి కాలువల్లోకి తరలించబడుతోంది. 2014లో ఆ రోజున్న గత ప్రభుత్వం 168 కోట్ల రూపాయలు sanction చేసినట్లుగా వెల్లడించడం జరిగింది. కానీ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మాకు నష్టం జరిగే పరిస్థితి ఉంది. ఈ Amrit Scheme వచ్చిన తరువాత వాళ్ళ priorities మార్చుకొని first priority to Drinking Water and second priority to Drainage System అంటున్నారు. దానివల్ల చాలా నష్టం జరిగే పరిస్థితి ఉంది. కాబట్టి, మంత్రిగారు ఖచ్చితంగా ఈ Drainage system వచ్చేట్లు చూడకపోతే, అక్కడున్న నీరు కలుషితమైపోయి, కింద నున్న రేపల్లె దాకా వేమూరు, రేపల్లెతోపాటు పొన్నూరు వరకు డ్రైనేజీ వాటర్ ఈ చెరువుల్లోకి పోయి, మంచినీటి చెరువులుగా ఉన్న చెరువులన్నీ కూడా కలుషితమయ్యే పరిస్థితి ఉంది. దీన్ని వెంటనే నివారించాల్సిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ ః బుచ్చయ్య చౌదరి గారూ...

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ః అధ్యక్షా, నీళ్ళు లేని ప్రాంతాల్లో ఒక సమస్య అయితే, నీళ్ళున్న ప్రాంతాల్లో మరొక సమస్య. సోదరుడు రాజేంద్రప్రసాద్ గారు చెప్పినట్లుగానే, మా దగ్గరున్న సమస్య మంత్రిగారికి బాగా తెలుసు. ఈమధ్య పుష్కరాల్లో వారు దాదాపు రెండు నెలలపాటు అక్కడే గడిపారు గనుక వారికి కూడా తెలుసు. రాజమహేంద్రవరంలో ఉన్న మురుగు అంతా కూడా నల్ల కాలువ ద్వారా ధవళేశ్వరం వద్ద గోదావరిలో కలుస్తుంది. గోదావరి, అలాగే ధవళేశ్వరం వద్ద కలవడం మూలాన, Eastern Delta అంతా కూడా మురుగు అయిపోయింది.

**10.20AM.(9)**

మనం వాడుకుంటున్న నీరు అంతా మా intake point పైభాగంలో కలుస్తోంది. ఇప్పటివరకూ అనేక కార్యక్రమాలు చేసినా కూడా సరైన నిర్మాణాత్మక చర్యలు చేపట్టబడలేదు. దయచేసి గోదావరి కాలుష్యరహితంగా ఉండడం కోసం ఈ మురుగునీటిని, మురుగునీరు మళ్లింపు కార్యక్రమాన్ని చేపట్టడానికి భారీగా నిధులు అవసరం. రాజమహేంద్రవరం రెండు బేసిన్‌లుగా ఉంటుంది. ఇనీసుపేట ఆవా ఛానల్ మరియు నల్లా ఛానల్ ఈ రెండిటిని అనుసంధానం చేసి ఒక tunnel ఏర్పాటు చేస్తేనే కానీ ఈ మురుగు నీరు మళ్లింపుకి అవకాశం లేదు. వెంకయ్యనాయుడు గారికి, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆల్‌రెడీ ప్రపోజల్ ఇచ్చాం. ఈ మురుగునీటి వల్ల ఒక్క రాజమహేంద్రవరమే కాకుండా మొత్తం జిల్లాలో Eastern delta లో ఉన్న సుమారు 15లక్షల మంది ప్రజలకి అనారోగ్యాలు వస్తున్నాయి. దానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారూ..

శ్రీ పి.నారాయణః అధ్యక్షా, ప్రొద్దుటూరులో సివరేజ్ లైన్స్ యాక్చ్యువల్‌గా 95కి.మీలు సివరేజ్ లైన్స్, మరియు ST plants కి 2007లో ప్రపోజ్ చేశారు. అది సెంట్రల్ గవర్నమెంటుకి పంపించడం జరిగింది. అయితే సెంట్రల్ గవర్నమెంటు రూ.23.78కోట్లు, రాష్ట్రప్రభుత్వం రూ.2.97కోట్లు, మిగిలింది local ULB ఖర్చుపెట్టేటట్టుగా ప్రపోజల్ పంపించారు. దానిని సెంట్రల్ గవర్నమెంటు అప్రూవల్ చెయ్యలేదు. అయితే స్టేట్ గవర్నమెంట్ 20.03.2007న రూ.8.33 కోట్లు అలాట్ చేసి, 24నెలల్లో పూర్తి చెయ్యమని ఒక ఏజెన్సీకి ఇచ్చింది. అయితే ఆ ఏజెన్సీ కేవలం రూ.5.37కోట్లు మాత్రమే ఖర్చు చేసి 7.29 కి.మీ మాత్రమే చేశారు. అది కూడా కంటిన్యూస్‌గా చెయ్యకుండా బిట్లుబిట్లుగా చేశారు. వాళ్లు మూడు ఏరియాస్‌లో కొల్లవరం, ఉద్దాయిపల్లి, వైఎస్ నగర్ అనే మూడు ఏరియాలలో చేశారు.

వాళ్లు మధ్యలో వదిలేసి వెళ్లిపోవడం జరిగింది. అయితే ఆ ప్రాజెక్టు పూర్తి చెయ్యడానికి ఇప్పుడు కొత్తగా మళ్లీ DPRలు చేసి దానిని మళ్లీ యాక్చ్యువల్‌గా  కేంద్రప్రభుత్వానికి పంపించి సాంక్షన్ చేయించి ఆ వర్క్ పూర్తి చేసేవిధంగా చెయ్యడం జరుగుతుంది.

అదేవిధంగా తెనాలిలో డ్రైనేజ్ వ్యవస్థ అడిగారు. అమృత లైఫ్‌లో కేంద్రప్రభుత్వం ఈ సంవత్సరం డ్రింకింగ్ వాటర్‌కి ప్రయారిటీ ఇచ్చింది. Next ఇచ్చేదాంట్లో  డ్రైనేజ్‌కి ఇస్తామన్నారు. వీలైనంతవరకూ ఆ డ్రైనేజీ అక్కడ సాంక్షన్ చేసేటట్టుగా ప్రయత్నిస్తాము. అదేవిధంగా రాజమండ్రిలో బుచ్చయ్యచౌదరిగారు అడిగినట్లుగా అక్కడ 30mld  ఒక యూనిట్ రావాలి. ఎందుకంటే ఆల్‌రెడీ 30mld  ఒక యూనిట్ ఉంది. మరొక యూనిట్ పెడితే  మొత్తం వాటర్‌ని ట్రీట్‌మెంట్ చేసి రివర్‌లోకి వదలడానికి అవుతుంది. దానికి కూడా  DPR తయారు చేయిస్తున్నాం. అది కాగానే దానిని సాంక్షన్ చేసి ఆ వర్క్ కూడా పూర్తి చెయ్యడం జరుగుతుంది.

అదేవిధంగా గుంటూరులో డ్రైనేజీకి సంబంధించినది ఆల్‌రెడీ నోట్ చేశాం. ఎక్కడా క్వాలిటీ తగ్గకుండా వారు ఏదైతే చెప్పారో, క్వాలిటీ ఉండేటట్టుగా చెయ్యడం జరుగుతుంది.

MR.SPEAKER: Question Hour is over. Now, we will take up Zero Hour. జగన్మోహన్ రెడ్డిగారు.., పెందుర్తి వెంకటేష్...

శ్రీ ఆర్.శివప్రసాద్‌రెడ్డి (మైకు లేకుండా)ః అధ్యక్షా, ఒక్క నిమిషం. 15మంది పిల్లలు చనిపోయారు. ఒక్క నిమిషం అవకాశం ఇవ్వడానికి మనసు లేకపోతే ఎలా అధ్యక్షా?  15మంది పిల్లలు చనిపోయారు.

MR.SPEAKER: Don’t make any derogatory remarks.  Please be seated.

శ్రీ పెందుర్తి వెంకటేష్(రాజానగరం)ః ధన్యవాదాలు అధ్యక్షా, అనేక వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆర్ అండ్ బి ద్వారా, పంచాయితీ శాఖ ద్వారా అనేక రహదారులని బి.టి.రోడ్లుగా మారుస్తున్నాం. అయితే ఒక్కొక్క రహదారి  కనీస ప్రామాణికం ఐదు సంవత్సరాలుగా మనం భావిస్తున్నాం. రెండు సంవత్సరాలు కాంట్రాక్టరు maintenance ఉంటుంది.  కానీ రెండు సంవత్సరాలు పూర్తయ్యేటప్పటికే రహదారులన్నీ కూడా చిందరవందర అయిపోతున్నాయి. దానికి ప్రధాన కారణం ఆ ప్రాంతాలలో ఉన్న ట్రాక్టర్ల యొక్క ప్లవ్ వీల్స్. ఆ ప్లవ్ వీల్స్ ద్వారా రోడ్లన్నీ కూడా నాశనమైపోవడం వల్ల రెండు సంవత్సరాలకే ఆరోడ్లు పనికిరాకుండా పోతున్నాయి. మనం సంపదను  సృష్టించుకోవడం ఎంత

అవసరమో దానిని కాపాడుకోవడం కూడా అంతే అవసరం. ఈ ప్లవ్ వీల్స్ ట్రాక్టర్లు కానీ ఈ ఆర్‌వేషన్లు కానీ, ఈ లోడర్స్ కానీ ఈ చైన్ వీల్స్‌తో తిరగడం వల్ల రోడ్లు పాడవుతున్నాయి. దీనికి అన్ని శాఖలు కూడా బాధ్యత వహించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే నేను చెప్పాక మంత్రిగారు లేచి నోట్ చేసుకోవడం జరిగింది అంటారు. అయితే దీంట్లో పోలీసు శాఖకు, రెవిన్యూ శాఖకు, ట్రాన్స్‌పోర్ట్ శాఖకు, పంచాయితీ రాజ్ శాఖకు, ఆర్ అండ్ బి శాఖకు కూడా బాధ్యత ఉన్నది. కాబట్టి రాబోయే కాలం అంటే జూన్ నుంచి మళ్లీ హార్‌వెస్టింగ్‌కి సిద్దపడతాయి కాబట్టి ఈరోడ్లను కాపాడవలసిందిగా, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారూ..

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి)ః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖామంత్రికి తెలియజేసి, తగిన చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ః పల్లా శ్రీనివాస రావు గారూ.

శ్రీ పల్లా శ్రీనివాసరావు(గాజువాక)ః ధన్యవాదాలు అధ్యక్షా, గతంలో విశాఖపట్నం వాటర్ సప్లైమీద చర్చ వచ్చినపుడు నాకు అవకాశం రాలేదు. ఒక్క నిమిషం నాకు సమయం కేటాయించాల్సిందిగా మిమ్మల్ని కోరుకుంటున్నాను.

MR.SPEAKER: Brief please.

శ్రీ పల్లా శ్రీనివాసరావుః అధ్యక్షా, ఎందుకంటే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఏదైతే నా నియోజకవర్గంలో ఉందో దానికి ఈరోజు dead storage 34 రోజులకే ఉంది. జనరల్‌గా చెప్పాలంటే 90రోజులకి ఉండాల్సింది 34రోజులకి వచ్చేసరికి అక్కడ ఉన్నటువంటి ఎంప్లాయిస్ అందరూ కూడా కొంచెం ఆందోళనకు గురవుతున్నారు. అలాగే వాటర్ సప్లై కూడా 25MGD చేస్తున్నారు. అంటే రోజుకి 40MGD చెయ్యాల్సి ఉంది. కనుక మీద్వారా ఇరిగేషన్ మినిష్టరు గారికి కొంచెం వాటర్‌సప్లై రెగ్యులర్‌గా చెయ్యాలని కోరుతున్నాను. ఎందుకంటే ప్రొడక్షన్‌కింద వాళ్లు expansion కి వెళ్తున్నారు. సుమారు 17,000మంది ఎంప్లాయీస్ కుటుంబాల వారు అక్కడ ఉన్నారు. అలాగే 20వేలమంది maintenance

employees కుటుంబాలవారు కూడా అక్కడ ఉన్నారు. కనుకనే స్టీల్‌ప్లాంట్‌కి ఎటువంటి లోపాలు వచ్చినా సరే ఆ impact నామీదకి వస్తుంది. దయచేసి ఇరిగేషన్ మినిష్టరు గారికి ఈవిషయం తమ ద్వారా విన్నవించుకోవాలని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె..

శ్రీ పల్లా శ్రీనివాసరావుః అధ్యక్షా, అదేవిధంగా ఇంకొకటి బి.హెచ్.పి.వి వారు ఇప్పుడు బి.హెచ్.ఇ.ఎల్‌లో work ఇస్తున్నారు. దాని ద్వారా ఒక దారి ఉంది. దానికి సుమారు 400ఎకరాల స్థలం తుంగళం గ్రామం వారు ఇచ్చారు. అయితే వారు ఎప్పటినుంచో ఆ కాలనీ గూండా దారి విడిచిపెట్టమన్న డిమాండ్ ఎన్నోరోజుల నుంచి ఉంది. సి.ఎం.గారు కూడా విశాఖపట్నంలో రివ్యూ చేసి వారికి దారి విడిచిపెట్టాలని చెబితే వారు ఇంతవరకూ సి.ఎం.గారు ఇచ్చినటువంటి ఇన్‌స్ట్రక్షన్స్‌ని కూడా బేఖాతరు చేసి దారి విడిచిపెట్టకుండా ఉన్నారు. అధ్యక్షా, చివరగా ఇంకొకటి......

మిస్టర్ స్పీకర్ః జీరో అవర్‌లో ఒక్క ఇష్యూమీదనే మాట్లాడాల్సివుంటుంది ప్లీజ్..

శ్రీ పల్లా శ్రీనివాసరావుః అధ్యక్షా, ఈ సభలో ఒక పదినిమిషాలు మాట్లాడితే ఒక నెలరోజులు నియోజకవర్గంలో తిరిగినదానితో సమానం. కనుక దయచేసి నాకు ఒక్కనిమిషం అవకాశం ఇవ్వాలి. అధ్యక్షా, 22ఏ.బి. లిస్ట్ ఒకటి రెడీ చేస్తున్నారు. అయితే నాస్థలం గవర్నమెంటు స్థలంగా నమోదు కాబడింది కాబట్టి దయచేసి డిలీట్ చెయ్యమని వెళితే వాళ్లు డిలీట్ చేస్తున్నారు కానీ ఫీల్డ్ వెరిఫికేషన్ చెయ్యడం లేదు. దీనివల్ల ఉన్నటువంటి ప్రాబ్లమ్ ఏమిటంటే వాళ్లు ఒకవేళ లిస్ట్ కానీ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చేస్తే అది సి.ఎం గారి ఆఫీసు నుంచి అప్రూవల్ అయితే తప్ప అది తియ్యడం జరగదు. కనుకనే నేను ఏమంటున్నానంటే ఈరోజు రెవిన్యూ వారికి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి 22-A చెయ్యాల్సిందిగా కోరుతున్నాను.

చివరగా, నాదగ్గరకి నాయీబ్రాహ్మణులు వచ్చారు. వారు ఏమంటున్నారంటే ఇప్పుడు రజకులను ఎలాగైతే ఎస్సీల్లోకి తీసుకున్నామో, నాయీ బ్రాహ్మణులను కూడా ఎస్సీలుగా కలపవలసిందిగా కోరుకుంటున్నాను.

MR.SPEAKER: Srinivas garu not to raise many issues in zero hour. Yes, Minister.

శ్రీ పి.నారాయణః అధ్యక్షా, పరిశీలించి దానిమీద యాక్షన్ తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్‌ః జగన్మోహన్‌రెడ్డిగారూ..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఇది 2012 రబీకి సంబంధించి శనగ పంట బీమాకు సంబంధించిన విషయం. వైఎస్సార్ జిల్లాలో దాదాపుగా 55వేలమంది రైతులు ఈ బీమాకోసం ఎదురుచూస్తున్నారు. మామూలుగా 2012 రబీ అంటే 2013కల్లా రావాలి. అట్లాంటిది 2013పోయింది. ఈరోజు 2016లోకి వచ్చిన తరువాత కూడా ఇదే సమస్యమీద మాట్లాడవలసిన పరిస్థితి వచ్చింది. మొన్న అగ్రికల్చర్ ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్ మీద విపరీతమైన ఒత్తిడి తీసుకువస్తే, విపరీతంగా వాళ్లతో మాట్లాడడం జరిగితే మొన్న రెండు నెలల క్రిందట 55వేలమందికి గాను 29వేలమందికి సంబంధించి రూ.132కోట్లు విడుదల చెయ్యడం జరిగింది. ఆ రూ.132కోట్లలో కూడా కేవలం రూ.95కోట్లు మాత్రమే రైతుల ఖాతాలకు చేరాయి. మరో రూ.37కోట్లు రైతుల ఖాతాలకు చేరలేదు. ఈ 55వేలల్లో 29వేలు తీసేస్తే మిగిలిన 26వేలమంది పరిస్థితి ఇంకా దయనీయంగానే ఉంది. కారణం ఏమిటంటే ఇంకా ఈ ఇన్స్యూరెన్స్ కోసం వాళ్లు ఎదురుచూస్తునే ఉన్నారు తప్ప వాళ్లకు ఎటువంటి న్యాయం జరగడం లేదు. ఇక్కడ ఒక చిన్న విషయం చెప్పాలి. రైతులు మామూలుగా ప్రీమియం చెల్లించేటప్పుడే అప్లికేషన్లు పంపించిన తరువాత అందులో ఏవైనా తప్పులుంటే AIC సరిదిద్దాలి.

**10.30am (10)**

ఏదైనా సమాచారం లేకుంటే నిర్ణిత కాలంలోపల అంటే ఒకటి, రెండు నెలల్లో అది తిరిగి వెనక్కి పంపించాలి. 2013వ సంవత్సరంలో గానీ 2014వ సంవత్సరంలో గానీ 2015వ సంవత్సరాల్లో కూడా ఇదే జరిగింది. ఏదైనా తప్పులు ఉన్న అప్లికేషన్‌లు ఉంటే, ఒకటి, రెండు నెలల నిర్ణీత కాలంలో తిరిగి పంపిస్తారు. ఇక్కడ ఏమి జరిగిందంటే, 2012 రబీకు సంబంధించి మాత్రం, ఇప్పటికి తీసుకొని మూడున్నర సంవత్సరాలు అయ్యింది. మామూలుగానే లేటుగా ఇస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ఇస్తున్నారని అనుకుంటే, ఆ ఇచ్చేదాంట్లో కూడా ఇప్పుడు AIC తప్పులు చూపిస్తుంది. మూడున్నర సంవత్సరాల తరువాత ఇప్పుడు తప్పులు చూపించడం ఎంతవరకు ధర్మమని అడుగుతున్నాను. 55వేల మంది రైతుల్లో ఇంకా 26వేల మంది రైతులు పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు తదితర వైఎస్సార్ జిల్లాకు సంబంధించిన నియోజకవర్గాల్లోని రైతుల 2012వ సంవత్సరానికి సంబంధించిన సమస్య. దయచేసి చర్య తీసుకోమని సవినయంగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. వ్యవసాయ శాఖా మంత్రిగారికి చెప్పి తగిన చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ : జోగులు గారూ.

శ్రీ కంబాల జోగులు(రాజాం): అధ్యక్షా, తోటపల్లి ప్రాజెక్టు నుంచి మా నియోజకవర్గానికి 22వేల ఎకరాలకు నీరు రావాలి. అయితే ఇప్పటివరకు 12వేల ఎకరాలకు ఇంకా land acquisition చేయలేదు. అంతేగాకుండా, సింగిల్ బ్రిడ్జిలు (SLB) కూడా చాలా కట్టవలసి ఉన్నాయి. అవి కూడా ఇంతవరకు కట్టక మా ప్రాంత రైతులకు నీరు ఇవ్వలేకపోతున్నాం. సిఎం గారు వచ్చినప్పుడు 15శాంక్షన్ అయ్యాయని అస్యూరెన్స్ కూడా ఇచ్చారు. ఈవిధంగా SLB's కట్టడానికి, ల్యాండ్ అక్విజిషన్ వేగంగా చేసినట్లయితే మా ప్రాంతవారికి నీళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఎంతో తొందరపడి తోటపల్లి ప్రాజెక్టు ఓపెన్ చేశారు గానీ, ఇంతవరకు నీరు సక్రమంగా ఇచ్చే పరిస్థితి లేదు. ఈవిధంగా మాకు కింద ఉన్న వాళ్లకు నీళ్లు వస్తున్నాయి తప్ప , ముందు ఉన్న మాకు నీళ్లు రావడం లేదు. కాబట్టి మాప్రాంతానికి నీళ్లు ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రికి తెలియజేసి ఆవిషయాన్ని పరిశీలిస్తాం.

Sri Modiyam Srinivasa Rao (Polavaram): Respected Speaker Sir, మా గిరిజన ప్రాంతంలో ఇళ్ల విషయం సంబంధిత మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను. గిరిజన ప్రాంతంలో ఎక్కడ చూసినా సరే, పూరిళ్లు, తాటాకు ఇళ్లు తప్ప, పక్కా ఇళ్లు చాలా తక్కువగా ఉన్నాయి. గతంలో మన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కట్టిన పెంకుటిళ్లు తప్ప ఏమీ

లేని పరిస్థితి. దయచేసి సంబంధిత మంత్రివర్యులను మీద్వారా అడిగేది ఏమంటే, గిరిజన ప్రాంతానికి అత్యధికంగా ఇళ్లు మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీమతి కిమిడి మృణాళినిః అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. చర్యలు తీసుకుంటాం.

శ్రీ బూరుగుపల్లి శేషారావు(నిడదవోలు) ః థ్యాంక్యు అధ్యక్షా, నా నియోజకవర్గం పశ్చిమ గోదావరి జిల్లాలో, తాడేపల్లిగూడెం నుంచి ప్రత్తిపాడు మీదుగా నిడదవోలు, నిడదవోలు నుంచి ఇటు ఈస్ట్ గోదావరి వెళ్లాలంటే, ఒక రైల్వే జంక్షన్‌లో 381అనే గేటును దాటవలసిన ఇబ్బంది ఉంది. Actual గా ఇది నా నియోజకవర్గంకే కాకుండా అటు వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి. అట్లాగే వెస్ట్ గోదావరిలో డెల్టా అప్ ల్యాండ్‌ను కలిపేటటువంటి, ఒక గేట్‌వేగా నిడదవోలు ఈ రైల్వే గేటు ఉపయోగపడేటటువంటి పరిస్థితి ఉంది. ప్రధానంగా ఇందులో సమస్య. ఇటు విజయవాడ నుంచి వైజాగ్ వైపు వెళ్లేటటువంటి మెయిన్ లైన్‌కు అటు విజయవాడ నుంచి మచిలీపట్నం భీమవరం మీదగా వచ్చేటువంటి బ్రాంచ్‌లైను వచ్చి నిడదవోలులో జాయిన్ అవుతుంది. దాంట్లో ఉన్నటువంటి ఇబ్బంది ఏమంటే, అక్కడ జాయిన్ అవ్వడం వల్ల గంటలు గంటలు రైళ్లు shunting అయ్యి అక్కడ ROB అవసరం ఉండి, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రోజుకు 24గంటలు ఉంటే, దగ్గర దగ్గరగా ఒక 7,8గంటల సేపు గేటు ఎప్పుడూ మూసివేసి ఉండటం వలన అవి ప్రధానమైనటువంటి రహదారులు జిల్లాను జిల్లాను కలపడం gatewayగా ఉండటం వలన చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ఇది రైల్వే బోర్డులోని స్టేట్ గవర్నమెంట్ ఆర్అండ్‌బీ డిపార్ట్‌మెంట్, రైల్వే బోర్డు గురించి బడ్జెట్‌లో ఇది కూడా పెట్టడం జరిగింది. అయితే ఒక చిన్న ప్రాబ్లం ఏమిటంటే, ఈ ROB కి తాడారం గుడివకలంక అనే రోడ్డు ఉండటం వలన తాడారం కావలసి వస్తుంది. ఇక్కడ trained vehicular units అని ఒక calculation ప్రకారం 3లక్షల యూనిట్స్‌కి తక్కువ ఉన్నప్పుడు అక్కడ 4lane ROB ఇవ్వడం కుదరదని రైల్వే వాళ్ల వాదన. కాబట్టి దీంట్లో ఇవాళ R&B Ministerని గానీ, మన ప్రభుత్వాన్ని గానీ కోరేది ఏమంటే, తప్పకుండా ఈ తాడారంని అవసరమైతే 100శాతం మనమే bare చేసుకొని ఈప్రజలకు వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి జిల్లాల ప్రజానీకానికి ఈ Gateway ఇబ్బంది లేకుండా ROB ని తాడారం చేపట్టి పూర్తి చేయాలని కోరుకుంటున్నాను. అలాగే, మరొక విషయాన్ని కూడా ఆర్అండ్‌బీ మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. ఏమిటంటే, గత సంవత్సరం జనవరి 18వ తేదీన 2015 స్మార్ట్ విలేజ్ ప్రోగ్రామ్‌లో మన ముఖ్యమంత్రి చంద్రబాబు

నాయుడు గారు పాదయాత్ర చేసినప్పుడు అక్కడ అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది కాబట్టి దీనిని వెంటనే క్లియర్ చేసి ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి ప్రజానీకానికి ఇబ్బంది లేకుండా ROB తాడారంని క్లియర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రిగారికి చెప్పి తగిన చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ః రక్షణ నిధి గారూ.

(ఆ సందర్భంలో లక్ష్మీదేవి గారికి మైకు కనెక్టు చేయబడింది)

శ్రీమతి గుండా లక్ష్మీదేవి ః అధ్యక్షా, 2009 ఎలెక్షన్ ముందు అప్పటి ప్రభుత్వం (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ ః అమ్మా అమ్మా ప్లీజ్ wait. ఒక్క నిమిషం. సారీ రక్షణ నిధి గారూ.

శ్రీ కొక్కిలిగడ్డ రక్షణ నిధి(తిరువూరు)ః ధన్యవాదాలు అధ్యక్షా, మా నియోజకవర్గం తెలంగాణా సరిహద్దులోఉంది. గంపలగూడెం గానీ, తిరువూరు గానీ, విసన్నపేట, అయ్యన్నకొండూరు మండలాల్లో మంచినీళ్లు లేక గ్రామస్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అక్కడ ఉన్న మేకలుగానీ, గొర్రెలు గానీ, పశువులుగానీ, ఎప్పుడూ కూడా నుంచి జూన్ నెలలోగానీ, డిసెంబర్ నెలలో గానీ వాటర్ మూడవ జోన్‌లో నాగార్జున సాగర్ కెనాల్ నుంచి నీళ్లు వచ్చేవి ఈ సంవత్సరం అయితే చుక్క నీళ్లు రాలేదు. గౌరవ మంత్రిగారు జనవరి నెలలో 2టిఎంసీల నీళ్లు తీసుకువస్తామని చెప్పడం జరిగింది. ఇంతవరకూ నీళ్లు రాలేదు. దయచేసి మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో భూగర్భ జలాలు చాలా కిందకు వెళ్లి పోయి గ్రామ పంచాయతీల్లో వాటర్ ట్యాంకుల్లో కూడా నీళ్లు రావడం లేదు. దయచేసి మా నియోజకవర్గంలో ఎక్కువగా నీళ్లు ఇచ్చి మరి గ్రామ పంచాయతీలను ఆదుకోవాలని మరి అదేవిధంగా అక్కడ ఉన్న పశువులు గానీ, ఇతర జీవాలను గానీ ఈ వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా

ఉన్నాయి కాబట్టి మరి పశువులు చనిపోకుండా ప్రభుత్వం ఆదుకొని నీళ్లు ఇచ్చి వాటిని కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను. ఒక్కనిమిషం సార్.

అంతేగాకుండా, మా నియోజకవర్గంలో మామిడి తోటలు ఎక్కువగా ఉన్నాయి. (మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER: Not too many issues. Minister garu please. Zero Hour మెన్షన్‌లో ఒక్కటే.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాం.

శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్(గుంటూరు-తూర్పు)ః ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా. మన గుంటూరు నగరానికి ప్రపంచ బ్యాంక్ నిధులతో 423 కోట్ల రూపాయలతో తాగునీరు ప్రాజెక్టు పనులు చేస్తున్నారు. దీనికి సంబంధించి ప్రాజెక్టు కాలపరిమితి కూడా అయిపోయింది. మరి దీనికి సంబంధించి మెగా మరియు ఎన్‌సిసి కంపెనీలు గుంటూరు నగరంలో ఎక్కడిపడితే అక్కడ గుంటలు తవ్వడం వదిలిపెట్టడం, మళ్లీ కొన్ని చోట్ల అయితే పైపులైను కూడా వేయకుండా అట్లాగే పూడ్చడం చిన్న చిన్న గల్లీల్లో కూడా తవ్వి వదిలిపెట్టేస్తున్నారు. దీనికి సంబంధించి ఎక్కడా ఒక చుక్క నీరు ఇవ్వలేదు. రెండు సంవత్సరాలు దాటిపోయినా చుక్క నీరు ఇవ్వలేదు. దీనికి సంబంధించి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్‌గారూ.

శ్రీ పి.నారాయణ ః అధ్యక్షా, సభ్యులు చెప్పిన దానిని పరిశీలించి దాని మీద వీలైనంత తొందరలో పని పూర్తి చేస్తాం.

**ఉ.10.40 (11)**

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి(కురుపాం)ః ధన్యవాదాలు అధ్యక్షా, మొన్న క్వశ్చనవర్‌లో మాట్లాడినప్పుడు గిరిజన ప్రాంతాలలో మంచినీటి సమస్యలెలా వుంటాయో చెప్పడం జరిగింది. అదే కాకుండా ఈ రోజున ప్లెయిన్ ప్రాంతాలలో కూడా గిరిజనులు మంచినీటి సమస్యలనెదుర్కొంటున్నారు.

మొన్న అసెంబ్లీ సమావేశాలకు వచ్చేముందు వేసవి కాలమొస్తున్నది కాబట్టి మంచినీటి సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారన్న విషయమై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్షించి వారు తీసుకుంటున్న చర్యల గురించి అడిగినప్పుడు వాళ్లు నాకు ఈ ప్రపోజల్స్ ఇవ్వడం జరిగింది. నేను ఎమ్మెల్యే అయి రెండు సంవత్సరాలవుతోంది. రెండు సంవత్సరాల నుంచి ఇవే ప్రపోజల్స్ చూపించి ప్రభుత్వం నుండి ఫండ్స్ రాలేదని వారు చెప్పడం జరిగింది.

నా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి కేవలం 107 బోర్లకు ప్రపోజల్స్ పెట్టడం జరిగింది. వీటి కాస్ట్ రూ. 58 లక్షలు మాత్రమే. అంతేకాకుండా ఎన్‌ఆర్‌డిడబ్ల్యుపి ఫండ్స్ కింద మొత్తం 307 పైప్‌లైన్ల కోసం, వాటర్ ట్యాంకుల కోసం ప్రపోజల్స్ పెట్టడం జరిగింది. వీటికి సంబంధించి కావలసిన డబ్బు రూ.8.00 కోట్లు. ఈవిధంగా ప్రపోజల్స్ పెట్టిన పరిస్థితుల్లో డబ్బులు లేవని చెప్పడం నిజంగా బాధాకరం. మా జిల్లా మంత్రి గారు శ్రీమతి కె.మృణాళిని గారు ఇక్కడే ఉన్నారు. దయవుంచి వారు ఈ సభ ద్వారా నిధుల మంజూరు విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చి నా నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యనుంచి వాళ్లను బయటపడేలా చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళినిః అధ్యక్షా, గౌ.సభ్యులు పుష్ప శ్రీవాణి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ప్రత్యక్షంగా ఆమెతో మాట్లాడి కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి గుండా లక్ష్మీదేవి(శ్రీకాకుళం)ః నమస్కారం అధ్యక్షా, 2009 ఎన్నికల ముందు అప్పటి ప్రభుత్వం నా నియోజకవర్గంలోని దర్జీలకు ఒక ఫెడరేషన్ పెడతామని దాని ద్వారా ఎంతో మేలు చేస్తామని చెప్పినందున వారందరూ 400 సొసైటీలుగా ఏర్పడి ఒక్కొక్కరు రూ.366/లు కూడా కట్టడం జరిగింది. అయితే వాళ్లకు ఈ రోజు వరకు ఎటువంటి రాయితీలివ్వలేదు. ఇప్పుడు మన ముఖ్యమంత్రి గౌరవ చంద్రబాబు నాయుడు గారు బీసీలకు, కులవృత్తుల వారికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు కాబట్టి ఈ విషయంలో వాళ్లకు న్యాయం చేకూర్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా నేను సంబంధిత మంత్రి గారికి విన్నవిస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి.మాధవ నాయుడు(నరసాపురం)ః ధన్యవాదాలు అధ్యక్షా, గతంలో ఎన్నడూ లేని విధంగా రహదార్లను అభివృద్ధి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు సంకల్పించిన సంగతి మనందరికీ తెలిసిందే. దానిలో భాగంగా ఆర్అండ్బి మరియు పంచాయతీరాజ్ రోడ్లను వైడెనింగ్ చేయాలని కూడా నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగానే మా నర్సాపురం నియోజకవర్గంలో కూడా కొన్ని ముఖ్యమైన రోడ్లను వైడెనింగ్ చేయటం జరుగుతున్నది. అయితే ఈ విషయంలో సంబంధిత డిపార్టుమెంట్ల మధ్య సమన్వయం లేనందువల్ల కొన్ని ఇబ్బందులొస్తున్నాయి. ఆయా రోడ్ల మధ్య ఏవైతే కరెంటు స్థంభాలున్నాయో వాటిని జరపకుండానే రోడ్లను విస్తరించే కార్యక్రమం జరుగుతున్న కారణంగా ఆ దారి వెంట వెళుతున్న పాదచారులు రాత్రి పూట ప్రమాదాల బారినపడి కాళ్లూ చేతులూ విరిగిపోయి గాయాల పాలవుతున్న పరిస్థితి ఉంది. కరెంటు స్థంభాలను అక్కడ నుండి తరలించడానికి నిధులు లేవని ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వాళ్లు చెబుతున్నారు. పోనీ ఆర్అండ్ బీ వాళ్లను తరలించడమంటే అది ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ వాళ్లే చేయాలని చెబుతున్నారు. ఇరు డిపార్టుమెంట్ల మధ్య సమన్వయం లోపించడం వల్ల ఆ దారిన వెళ్లే పాదచారులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. అందువల్ల దీనిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రికి తెలియజేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎక్కలదేవి ఐజయ్య(నందికొట్కూరు) ః ధన్యవాదాలు అధ్యక్షా, మన రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలోనూ ఎక్కడా లేనివిధంగా అన్యాయం, అక్రమం మా నందికొట్కూరు నియోజకవర్గంలో జరిగింది. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం సెప్టెంబర్, 2014 నుండి ఎప్పుడైతే మొదలయిందో ఆ నెలకు మాత్రం మా నియోజకవర్గంలో పెన్షన్లు రాలేదు. దానికి కారణం మండలాధికారులు ఆ వివరాలను అప్లోడ్ చేయకపోవడమే. అవి సకాలంలో రాలేదని సెర్ప్ సిఈఓ వాటిని రిజెక్ట్ చేయడం జరిగింది. దాని కారణంగా నా నియోజకవర్గంలోని సుమారు 25 వేల మంది దళితులు, వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు రానందువల్ల ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. దానిపై నేను ముఖ్యమంత్రి గారికి మూడు సార్లు రిప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. స్పీకర్ గారికి కూడా ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ అధికారి

తదితరులను కలిసినా న్యాయం జరగలేదు. మంత్రి గారికి కూడా ఒక లేఖ రాయడం జరిగింది. కనుక కచ్చితంగా దీని మీద తగిన చర్య తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారికి విన్నవిస్తున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళినిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి ఏ విధంగా చేయాలన్నది నిర్ణయించడం జరుగుతుంది.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, నెల్లూరు జిల్లాలోని కలిగిరి మండలంలో 5092 మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. ఆ విషయాన్ని గౌరవ జిల్లా మంత్రి శ్రీ పి.నారాయణ గారికి మార్చి నెలలోనే తెలియజేయడం జరిగింది. నిన్న ఆ రైతులు ధర్నాలు చేయడం జరిగింది. సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్ మీద సంతకం పెట్టారని కలిగిరి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు రుణమాఫీ చేయడం లేదు. రైతులకేం తెలుస్తుంది? బ్యాంకు వాళ్లు ఏ పేపర్ ఇచ్చి ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతారు. ఒకవేళ సంతకం తప్పు అయితే బ్యాంకు వాళ్లని శిక్షించాలి తప్ప రైతులను శిక్షించడంలో న్యాయంలేదని తెలియజేస్తూ దీనిమీద ప్రత్యేక శ్రద్ధ చూపించి ఈ విషయాన్ని పరిష్కరించాలని గౌరవ మంత్రి గారిని మీద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ పి.నారాయణః అధ్యక్షా, వ్యవసాయ మంత్రి గారితో మాట్లాడి ఇమ్మీడియట్‌గా ఈ అంశంపై తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః జీరో అవర్ ఈజ్ ఓవర్. Now, let us take up the Adjournment Motions.

## వాయిదా తీర్మానం

వెనుకబడిన ప్రాంతాల సమస్యలు - వాటి అభివృద్ధిపై చర్చించుట గురించి శ్రీ ఆర్. సుజయ్ కృష్ణవెంకట రంగారావు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

( ఆ సందర్భంగా వైసీపీ సభ్యులు శ్రీ ఆర్.సుజయ్ కృష్ణ వెంకట రంగారావు మరియు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రభృతులు వాయిదా తీర్మానాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. )

ఇవ్వాళ ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా ప్రభుత్వం సభలో స్టేట్‌మెంట్ ఇవ్వబోతోంది. ఆ సందర్భంగా మీరు మాట్లాడవచ్చు. ఇతర సబ్జెక్టులలో కూడా మీరు మాట్లాడవచ్చు. లేదా మీరు అప్రాప్రియేట్ ఫామ్‌లో నోటీసివ్వండి. పరిశీలించడం జరుగుతుంది.

MR.SPEAKER: Now, let us take up the Demands for Grants.

**DEMANDS FOR GRANTS:**

SRI GANTA SRINIVASA RAO, MINISTER FOR HUMAN REOURCES DEVELOPMENT: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.17502,64,97,000/- under Demand No.XII (12) – School Education."

"That the Government be granted a sum not exceeding Rs.2267,11,23,000/- under Demand No.XIII (13) – Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs.753,92,05,000/- under Demand No.XIV (14) – Technical Education."

SRI K.ATCHANNAIDU, MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS, SKILL DEVELOPMENT AND ENTREPRENEURSHIP:

"That the Government be granted a sum not exceeding Rs.511,42,49,000/- under Demand No.XV (15) – Sports and Youth Services."

**10.50 a.m. (12)**

(INTERRUPTIONS FROM SRI G.SRIKANTH REDDY, MEMBER, YSRCP)

MR.SPEAKER: Yes, Srikanth Reddy Garu, you have given notice.

SRI G.SRIKANTH REDDY: Speaker Sir, you please give us assurance.

MR.SPEAKER: My assurance was to consider it. Now, Minister for Health and Medical Education.

SRI BOJJALA GOPALAKRISHNA REDDY, MINISTER FOR ENVIRONMENT& FORESTS, SCIENCE AND TECHNOLOGY, COOPERATION ( On behalf of the Minister for Health and Medical Education):

"That the Government be granted a sum not exceeding Rs.6103,75,62,000/- under Demand No.XVI (16) – Medical and Health."

MR.SPEAKER: Demands are moved. Cut Motions from 87 to 110 are deemed to have been moved.

**(Ref. Annexure 1)**

Now, tea break for ten minutes.

(The House then adjourned at 10.51 a.m.)

**11.40 am (13)**

(తేనీటి విరామానంతరం సభ తిరిగి ఉ.11.45 గం.లకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Discussion on demands. మామూలుగా అయితే ఒక్కొక్క డిమాండ్ మీద విడివిడిగా చర్చ జరిగి మంత్రులు సమాధానం చెబుతారు. ఆ విధంగా అయితే మనకు చాలా డిమాండ్స్ గిలెటిన్ అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి కొన్ని డిమాండ్స్‌కు మంత్రులు సమాధానం చెప్పారు. సమాధానం చెప్పని డిమాండ్స్, ఈరోజు మూవ్ అయిన డిమాండ్స్ క్లబ్ చేసి మాట్లాడితే మీ అందరికీ మాట్లాడటానికి అవకాశం ఉంటుంది. మంత్రులు కూడా సమాధానం చెబుతారు. తరువాత క్లారిఫికేషన్స్ ఉంటాయి. తరువాత అప్రూవ్ చేసుకోవచ్చు. I think that is a better way.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డిః సార్, డిమాండ్స్ అన్నీ తమరు క్లబ్ చేసి గిలెటిన్ కాకుండా చేయడమంటే మంచిదే. కానీ సభ్యులందరికీ తగినంత సమయం ఇవ్వాలని, సభ్యులందరికీ అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః శ్రీకాంత్ గారూ, నా ఉద్దేశం ఉన్న సమయంలోనే కొన్ని సబ్జెక్ట్స్ వివరంగా మాట్లాడి, మిగతా సబ్జెక్ట్స్ అసలు మాట్లాడకుండా ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి మీకు ఆసక్తి ఉన్న సబ్జెక్టుల మీద మాట్లాడేందుకు వీలుగా అన్నింటినీ క్లబ్ చేశాం. మీఇష్టం. You can speak.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డిః ఎక్కువ సమయం ఇవ్వాలి సార్.

మిస్టర్ స్పీకర్ః ఎక్కువ సమయమంటే ఎలా? మనకు ఉన్న సమయమే ఉంటుంది. Schedule is fixed. BAC లో ఫిక్స్ చేసిన టైము కాబట్టి అందరికీ నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే please let us not wasting the time of the House. మీరు ఎక్కువగా చర్చ చేస్తే ఎక్కువ ఉపయోగం ఉంటుంది. Now on Demands, Sri Vasupalli Ganesh......

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ః అధ్యక్షా, ఈరోజు డిమాండ్స్‌లో ప్రత్యేకంగా గృహ నిర్మాణం, వెల్ఫేర్ మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. ముందుగా గృహ నిర్మాణంపై మాట్లాడే ముందు గత ఫిబ్రవరి నెలలో విశాఖపట్టణంలో సిఐఐ సదస్సు చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన జరిగింది. సుమారు 10,000 మంది బిజినెస్ మాగ్నెట్స్ అందరూ అక్కడకు వచ్చారు. ఒక్కొక్కరికీ వెయ్యి కోట్ల టర్నోవర్, కొంత మందికి లక్ష కోట్ల రూపాయల టర్నోవర్ కలిగిన వాళ్లున్నారు. ఆరోజు గవర్నర్ గారు కూడా వచ్చారు. గవర్నర్ గారి ప్రసంగంలో సిఎం గారి నుద్దేశించి ఒక విషయం చెప్పారు. సిఎం గారూ, ఈ స్టేట్‌ని సన్‌రైజ్ స్టేట్ అంటున్నారు. I don't know why he is calling it sun rise, where the Chief Minister does not know, what is sunrise and what is sunset? సన్‌రైజ్‌కు, సన్‌సెట్‌కు తేడా తెలియని వ్యక్తికి సన్‌రైజ్ అని ఎందుకన్నారని ఆరోజు గవర్నర్ గారన్నారు. అంటే where, he works 24 hours and make the Officers also work 24 hours without sleeping. 24 గంటలూ పనిచేసే సి.ఎమ్.కి సన్‌రైజ్‌కి, సన్‌సెట్‌కి తేడా తెలియదు కాబట్టి ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుందని చెప్పినప్పుడు అక్కడున్న వాళ్లు, మేమంతా చాలా ఆనందపడ్డాం.

థామస్ ఆల్వా ఎడిసన్, who invented the current, ఒకానొకప్పుడు ఆయన ఏమన్నారంటే, I would like to born on Mars, where I can work 24 hours and sleep 4 hours. ఎందుకంటే మార్స్ దాని చుట్టూ తిరిగేది 28 గంటలు, 24 గంటలు నేను పనిచేస్తాను, 4 గంటలు నేను పడుకుంటాను అని అన్నారు. అటువంటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈరోజు మన ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం వలన ఈరోజు mental confidence, self-confidence, determination మొదలైనవన్నీ యూత్‌లో పెరిగాయి. గృహ నిర్మాణం విషయంలో గతంలో అనేక

అవకతవకలు జరిగాయి. మన వైఎస్ పాలనలో అందరికీ తెలిసిందే సుమారు 43 లక్షల ఇళ్ల నిర్మాణం చేసామని చెప్పారు.

**11.50 AM (14)**

మరి 43 లక్షల ఇళ్లలో మొన్న క్యాబినెట్‌లో చర్చిస్తే 7 లక్షల ఇళ్లు కనిపించలేదు. అంటే కట్టామని చెప్పారు కానీ ఇప్పుడు ఆ ఏడు లక్షల ఇళ్లు ఎక్కడున్నాయంటే ఎవరికీ కనిపించలేదు. ఆ ఏడు లక్షల ఇళ్లకు సంబంధించి దాని అకౌంటు వేస్తే సుమారు ఏడు వేల కోట్లు వస్తుంది. అంటే ఏడు వేల కోట్ల రూపాయల స్కామ్ జరిగిందక్కడ. శాతంగా చూస్తే సమారు 17 శాతం ఇళ్లు మాయమై పోయాయి. అప్పుడున్న కన్నా లక్ష్మీ నారాయణ గారు మంత్రిగా ఉండి ఆయన స్వయంగా ఒప్పుకున్నారు. రూ.260 కోట్లు ప్రక్కదారి పట్టాయి. రెండు లక్షల ఇళ్లేమో అన్యాక్రంతమయ్యాయి. అంటే మినిస్టర్‌గా ఉండి ఆయన ఒప్పుకున్నారంటే అర్థమయ్యేదేమంటే, How fact that is అనేది. అట్లాగే తెలంగాణాలో కూడా సుమారు 22 లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణం చేస్తే one third ఇళ్లు ఇప్పుడు కనిపించడం లేదు. అందుకే తెలంగాణా గవర్నమెంటు కూడా ఆల్‌రెడీ సిఐడి ఎంక్వైరీ వేయడం జరిగింది. మరి ఈ రకంగా ఆ రోజుల్లో ఇళ్లన్నీ అన్యాక్రాంతమయ్యాయి కాబట్టి ప్రజలు ఇళ్లకు నోచుకోలేకపోయారు. ఈ ప్రభుత్వం మీద భారం ఎక్కువ పడింది. అలాగే సుమారు రూ.400 కోట్లను మధ్యలో ఆగిపోయిన గృహ నిర్మాణం నిమిత్తం ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అదేవిధంగా రాబోయే ఆరు సంవత్సరాల్లో సుమారు 40 లక్షల ఇళ్లు అవసరమవుతాయని అంచనా వేయడం జరిగింది. దాంట్లో ముఖ్యంగా పట్టణాల్లో 10 లక్షలు, పల్లె ప్రాంతాల్లో 30 లక్షల గృహాల అవసరం ఉందని అంచనా వేయడం జరిగింది. దీంట్లో భాగంగా సుమారు రూ.5800 కోట్లు ఎన్‌టిఆర్ హౌసింగ్ స్కీమ్ ద్వారా బడ్జెట్లో కేటాయించడం జరిగింది.

గతంలో ఒక యూనిట్‌కి ఏదైతే రూ.10 వేలు ఉండేదో, ఉదారమైన మనస్తత్వంతో చంద్రబాబు నాయుడు గారు ఈసారి ప్రతి యూనిట్‌కి రూ.2,75,000 లను కేటాయించడం జరిగింది. దాంట్లో ఎస్సీలకు రూ.1,75,000 సబ్సిడీ ఇచ్చి, మిగిలిన లక్ష రూపాయలను బ్యాంకు ఋణం ద్వారా ఇప్పించే విధంగా ప్రణాళికలను రూపొందించారు. అలాగే ఇతరులకైతే రూ.1,25,000 లను సబ్సిడీ ఇచ్చి మిగిలిన రూ.1,50,000 లను బ్యాంకు రుణం ద్వారా ఇచ్చే విధంగా రూపకల్పన చేయడం జరిగింది. మరి ఏ విధంగానైతే గతంలో ఒక యూనిట్‌కి రూ.10 వేలు ఇచ్చేవారో దానిని ఇప్పుడు రూ.2,75,000 చేయడం ఒక ఘనత అయితే, ఎప్పుడైతే పాత ఇళ్లన్నీ నిర్మాణం చేశామో అవన్నీ కూడా Dilapidated condition కి వచ్చాయో, ఆ ఇళ్లన్నింటికీ ఒక్కొక్క ఇంటికి రూ.10 వేలు ఇచ్చి మరమ్మత్తులు

చేయండని ఆ విధంగా మొత్తం లక్షా యాభై వేల ఇళ్ల మరమ్మత్తుల నిమిత్తం రూ.150 కోట్లను ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. మనందరికీ తెలుసు, ఒక పేద కుటుంబంలో పుట్టిన వారికి ఉండే బాధలేమిటనేది. అందుకే ఒక సామెత ఉంది. ఇల్లు కట్టి చూడు పెళ్లి చేసి చూడు అని. ఒక పేద వాడి ఇంట్లో ..

MR.SPEAKER: Please confine yourself to the subject, You have only 15 minutes.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ ః ఓకె సార్. అమ్మాయి పుడితే పెళ్లెప్పుడు చేస్తామోననే భయం. అలాగే ఇల్లెప్పుడు కడతామోననే భయం. ఈ రెండు కూడా ప్రభుత్వం అతి చక్కగా, పేదవాళ్లకు ఎప్పుడూ ఇళ్లు ఇవ్వాలనే భావనతో ఉంది కాబట్టి దాంట్లో భాగంగానే ఇల్లు ఒక్కటే కడితే చాలదు, గతంలో చాలా ఇళ్లను నిర్మించాం, కానీ ఇంట్లోకి వెళ్లేటప్పుడు ద్వారం పడిపోయేది, బల్బులు పడిపోయేవి, నాణ్యమైన ఫ్లోరింగ్ లేకపోవడం వలన అనేక ఇబ్బందులు ఉండేవి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని మన సిఎంగారు నాణ్యత కలిగివుండి అన్ని రకాల సదుపాయాలతో ఉండాలనే ఉద్దేశంతో ముందుకెళుతున్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద పట్టణాల్లో సుమారు లక్షా 20 వేల ఇళ్లను నిర్మించాలని ప్రతిపాదించడం జరిగింది. అది కూడా ఆల్‌రెడీ విశాఖపట్నం లాంటి నగరాల్లో Housing for all అని ముందుకు దూసుకొని వెళుతున్నాం. ఇదేకాకుండా ఫైనాన్స్ కార్పోరేషన్స్ నుంచి కూడా స్వయంగా ఏవైతే గృహ నిర్మాణ సంస్థలు ఉన్నాయో వాటికి ఫైనాన్స్ చేసే విధంగా ప్రభుత్వం మీద భారం పడకుండా ప్రభుత్వం ఎప్పుడిస్తుందోననే భయం లేకుండా ఈ యొక్క ఫైనాన్స్ కార్పోరేషన్స్ నుంచి డైరెక్ట్‌గా ఋణాలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేసింది ఒక ప్రత్యేకత అని ఈ సందర్భంగా తెలియజేసుకోవాలి.

అలాగే మిడిల్ క్లాస్ పీపుల్‌కి, ముఖ్యంగా ఉపాధ్యాయులు, ప్రభుత్వ చిరు ఉద్యోగులు, పరిశ్రమల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు వీళ్లందరికీ అతి తక్కువ ధరలోనే ఇళ్లను నిర్మించే విధంగా ఒక ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసిందని తెలియజేస్తున్నాను. ఈ రకంగా గృహనిర్మాణానికి పెద్దపీట వేయడం జరిగింది. నేను ప్రభుత్వానికి నా వంతు ఒక సజెషన్ ఇవ్వడం జరుగుతుంది. మనకు ల్యాండ్ ఎక్కడైతే ఉందో, అక్కడ ఇళ్లు కట్టించి పేదవాళ్లను అక్కడికి పంపించే దానికన్నా పేద వాళ్లకు ఎక్కడ సౌలభ్యంగా ఉంటుందో, ఎక్కడ వాళ్లు బిజినెస్ ఆటంకం లేకుండా వాళ్లకు లేబర్ బాగా దొరుకుతుందో,

ఆ ఏరియాల్లో ఇళ్లను నిర్మించేలాగ ప్రణాళికలను రూపొందిస్తే బాగుంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

మరి ఈరోజు సంక్షేమ కార్యక్రమం గురించి మాట్లాడాలి. సంక్షేమం గురించి మాట్లాడే ముందు మహాత్మాగాంధీ గారి గురించి గుర్తు చేసుకోవాలి. మహాత్మాగాంధీ మరియు Edward Thomson, U.Kలో ఆయన మంచి రైటర్, వారిద్దరు మంచి స్నేహితులు. ఇండిపెండెన్స్ వచ్చిన తర్వాత Edward Thomson మహాత్మాగాంధీని రెండు విషయాలు అడిగారు. What is religion? అలాగే మరొక క్వశ్చన్ ఏమంటే అరణ్యాల్లో మృగాలు తగ్గిపోతున్నాయి అందుకు గల కారణమేమిటని అడిగారు. What is religion? అనే దానికి మహాత్మాగాంధీ ఈ విధంగా సమాధానం చెప్పారు. You must give your body, mind and speech to the welfare of the World. మాతృదేవోభవ, పితృదేవోభవ, Look up on your Mother as God, look up on your Father as God. అలాగే అతిథిదేవోభవ అంటే The poor, the illiterate, the ignorant and the affected people, let these be a God and no other service to these people is the highest religionఅని చెప్పారు. అంటే పేదవాళ్ల సేవలోనే రెలిజియన్ ఉందని మహాత్మాగాంధీ ఏదైతే చెప్పారో అది ఎవరైనా ఈరోజు పాటిస్తున్నారా అంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీనే పాటిస్తుందని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాటిస్తుందని సగర్వంగా ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

అరణ్యాల్లో మృగాలు తగ్గిపోతున్నాయనే రెండో ప్రశ్నకు మహాత్మాగాంధీ నవ్వుతూ ఒక మాట అన్నారు. అవును అరణ్యాల్లో మృగాలు తగ్గిపోతున్నాయి పట్టణాల్లో పెరిగిపోతున్నాయని ఆరోజే కాంగ్రెస్‌ను ఉద్దేశించి మహాత్మాగాంధీ మాట్లాడటం జరిగింది. అందుకే ఇండిపెండెన్స్ వచ్చింది కదా కాంగ్రెస్ పార్టీని ఇక మూతేసేద్దామని మహాత్మాగాంధీ సలహానిచ్చారు. కానీ ఆరోజు దానిని మూయ లేకపోవడం వలన, ఈరోజు ఈ భారతదేశానికి ఈ కీడు పట్టుకుందని తెలియజేస్తున్నాను. మరి ఆరోజు రాజీవ్‌గాంధీ కూడా అతని మాటల్లోనే ఏమన్నారంటే ఒక రూపాయి పేదవాడికి పంపిద్దామంటే అది పావలా అయిపోతుందని ఒప్పుకున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి గారి జమానాలోనైతే రూపాయి పది పైసలు కూడా అయిపోయిందనే విషయం మీ అందరికీ తెలిసిన విషయమే. అలాంటి మనమేదైనా వెల్ఫేర్ యాక్టివిటీస్‌ని తీసుకుంటే, రూపాయిని రూపాయికే వెళ్లాలని మన చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ ఆశిస్తుంటారు.

దీంట్లో భాగంగా మీకు తెలుసు, ఆరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కలిసుండేటప్పుడు సుమారు 8 కోట్ల 30 లక్షల జనాభా ఉండేది. మరి తెల్ల రేషన్ కార్డుల్ని ఇచ్చారు. ఈ తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఇచ్చారంటే ఆ సంఖ్య చూస్తే 9 కోట్ల 80 లక్షలు ఇచ్చారు. అంటే ఉండే జనాభా 8 కోట్ల 30 లక్షలు కానీ

రేషన్ కార్డుల ప్రకారం చూసుకుంటే 9 కోట్ల 80 లక్షలు ఉంది. సానియా మిర్జాకు కూడా వీళ్లు రేషన్ కార్డును మరియు పెన్షన్‌ను ఇచ్చారు. అంటే దీంట్లో అర్థమవుతుంది ఏమంటే వెల్ఫేర్ ఏ రకంగా గాడి తప్పిందన్నది. మరి ఆ డబ్బు ఎక్కడికి వెళ్లింది? ఆ రకంగా 9 కోట్ల 80 లక్షలు అంటే నాలుగు కిలోల బియ్యం చొప్పున వేసుకుంటే ఏ రకంగా పంది కొక్కుల మాదిరిగా తిన్నారో మనకు అర్థమవుతుంది. ఈ రకంగా మనం చూసుకుంటే..

(అంతరాయం)

**12.00 PM (15)**

మన ప్రభుత్వం ద్వారా సుమారు 1 కోటి 36 లక్షల మందికి రేషన్ కార్డులను ఇవ్వడం జరిగింది. తద్వారా 4 కోట్ల 3 లక్షల మందికి ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున బియ్యాన్ని ప్రభుత్వం అందించడం జరుగుతోంది. అంటే, ఒక బాధ్యతగా ఏదైతే మనం ఒక ఇంటి కుటుంబంలోని ఇల్లాలి మాదిరిగా ఆ ఇంటిని చక్కదిద్దుకుంటే ఎంత మిగులు అవుతుందో ఒకసారి ఆలోచన చేసి గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రకంగా "ఈ-పాస్" విధానాన్ని ప్రవేశపెట్టి పకడ్బందిగా అమలుచేయడం జరుగుతోంది. గతంలో అన్యాకాంత్రమవుతున్న బియ్యాన్ని పోగుచేసి నాలుగైదు కిలోల చొప్పున ఒక్కొక్క పేదవాడికి ఇస్తే, తద్వారా ఆ పేదవాడు చక్కగా ప్రభుత్వం ఐదు కిలోల బియ్యం ఇస్తున్న కారణంగా చక్కగా, కడుపునిండా భుజిస్తున్నాడు. గ్రామాలకు మేం వెళ్తుంటే, ఎంతో ఆపాయ్యతతో మమ్మల్ని పేద ప్రజానీకం పలకరిస్తోంది.

అదే విధంగా "చంద్రన్న కానుక" విషయం మీకందరికి కూడా తెలిసిందే. పేదవాడికి క్రిస్టమస్ పండుగ సందర్భంగా, రంజాన్ పండుగ సందర్భంగా అట్లాగే సంక్రాంతి పండుగ సందర్భంగా వంట సామాగ్రిని ప్రభుత్వం అందించడం జరిగింది. గతంలో పండుగల గురించి అసలు పేదవాడికి తెలిసేదే కాదు. ఇంట్లో డబ్బులుంటేనే కదా ఎవరికైనా తెలిసేది. ఇంట్లో డబ్బులుంటేనే పేదవాడు ఖర్చుచేసి నిత్యావసర సరకులను తెచ్చుకునే పరిస్థితి ఉంటుంది. అటువంటి పేద వాళ్లు ఏ పండుగలను చేసుకుంటారు? గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 208 రోజుల పాటు 2,800 కిలోమీటర్ల పాదయాత్ర జరిపిన కాలంలో సుమారు ఆరు కోట్ల ప్రజలతో మమేకమై అన్ని ఆలోచనలు చేసి, వారి కష్టాల్లో, సుఖాల్లో పాలుపంచుకుని, వాళ్లు ఏ రకమైన ఇబ్బందులు, కష్టాలకు గురౌతున్నారో ఆలోచనచేసి ఈ రకమైన "చంద్రన్న కానుక" పేరుతో నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకే పేద ప్రజానికి అందించడమనేది చాలా ఆనందంగా ఉంది.

అదే విధంగా ఒక్కోసారి మనకు తెలుసు. ఏదైతే, కొన్ని సమయాల్లో ఈ నిత్యావసర సరకులు రేటు దాటుంటాయో డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుంది. పేద వాడికి కందిపప్పు గానీ, ఉల్లిపాయలు గానీ రేటు పెరిగితే ఆ నెలసరి బడ్జెట్‌లో ఎంత కోత పడుతుందో ఆలోచన చేసి వారికి చేయూతనిచ్చిన ముఖ్యమంత్రి గారు ఎవరైనా ఉన్నారంటే, అది ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి గారేనని సగర్వంగా చెప్పుకోవచ్చు. అందులో భాగంగానే గత సంవత్సర కాలంలో సుమారు 36,365 మెట్రిక్ టన్నుల కందిపప్పు గానీ, 21,572 మెట్రిక్ టన్నుల ఉల్లిపాయలు గానీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా, రైతు బజార్లలో సపరేట్‌గా కౌంటర్స్ ఏర్పాటు చేసి ప్రజానీకానికి సరఫరా చేయడం జరిగింది. అంటే to control the rates.

అదే విధంగా దీపం పథకం గురించి మాట్లాడుకుంటే, saturation పద్ధతిన దీపం పథకాన్ని అమలు చేయడం జరిగింది. ఆ విషయంలో మేం ఈరోజున ధైర్యంగా చెప్పుకోగల్గుతాం. మేం ఈరోజున నియోజకవర్గానికి వెళ్తాం, గ్రామాల్లోని వార్డ్సుకు వెళ్తాం, అందరికి గ్యాస్ పథకం ద్వారా గ్యాస్ స్టవ్‌లు, సిలెండర్లు సరఫరా చేయడం జరుగుతోంది. అదొక సాచ్యురేషన్ పథకంగా మనం అభివర్ణించుకోవచ్చు. ఎందుకంటే అదొక డబ్బు పథకంగా మారకుండా తగిన చర్యలను ప్రభుత్వం తీసుకోవడం వల్ల ఈనాడు అర్హులైన ప్రతి పేదకు దీపం పథకం ద్వారా గ్యాస్ స్టౌ, సిలెండర్‌ను అందించడం జరుగుతోంది. గర్వంగా, ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లి చెప్పుకోగల్గుతున్నాం. సాచ్యురేషన్ పద్ధతిలో రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజున సుమారుగా 11 లక్షల 80 వేల మందికి గ్యాస్ కనెక్షన్లు గత సంవత్సరానికి సంబంధించినవి ప్రభుత్వం అందించడం జరిగింది.

అదే విధంగా పెన్షన్స్ గురించి మాట్లాడుకోవాలి. గత వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రూ. 200/-లు ఉండే పెన్షన్‌ను తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈనాడు రూ.1,000/- లకు పెంచడం జరిగింది. పెన్షన్స్ విషయానికి సంబంధించి ఒక చిన్న సామెతను ఈనాడు చెప్పుకోవాల్సి వస్తుంది.

"ఒక ఆసామి కార్లో ప్రక్క ఊరికి వెళ్తున్నాడు. వెళ్లే మార్గ మధ్యంలో రోడ్డు ప్రక్కన ఇద్దరు వ్యక్తులు గడ్డి తింటున్నారు. ప్రక్కకు కారు ఆపి, ఏంటయ్యా నీవు గడ్డి తింటున్నావంటే, తినడానికి తిండిలేదు బాబు, అందుకే మేం గడ్డి తింటున్నాం అంటే ఆ మాటలకు ఆ ఆసామి చాలా చలించిపోయాడు. తిండిలేదు కాబట్టి నా కారులో ఎక్కు, నేను కార్లో తీసుకువెళ్లి తినిపిస్తాను అని చెప్పగా, నేనే కాదు, నాకు

భార్య మరియు ఐదుగురు పిల్లలున్నారని ఆ వ్యక్తి చెప్పగా, పర్వాలేదు వాళ్లను కూడా కార్లో ఎక్కించు అని ఆసామి చెప్పాడు. ఇంకోవ్యక్తి వైపు ఆసామి చూసి నీవేంటి, నీవు కూడా నా కారు ఎక్కు, నేను తీసుకువెళ్తానని చెప్పగా, ఆ వ్యక్తి కూడా నాకు భార్యా మరియు ఐదుగురు పిల్లలున్నారని చెప్పగా, పర్వాలేదు వాళ్లతో పాటు నీవు కూడా కారు ఎక్కు, నేను తీసుకువెళ్తానని చెప్పాడు. కార్లో ప్లేస్ లేకున్నా సరే వేరే కారు తెప్పించి ఆ కారులో ఎక్కించుకుని వెళ్తుంటాడు. మార్గమధ్యంలో ఆ కార్లల్లో ఎక్కిన ఇద్దరూ "రాజువయ్యా, మహారాజువయ్యా" అని అంటుంటారు. ఈ రకంగా పొగుడుతుంటే, అసలు విషయం చెప్పాడు ఆ ఆసామి. లేదు, లేదు మా కొడుకు బెంగుళూరు నందు మరియు ఇక్కడ లోటస్‌పాండ్ నందు ఒక పెద్ద బిల్డింగ్ కట్టాడు. రెండు బిల్డింగ్స్ నందు చుట్టూ ఒక మీటరు ఎత్తులో గడ్డి మొలిచింది. ఆ గడ్డిని మీరు తింటారని తీసుకువెళ్తున్నానని ఆసామి చెప్పాడు".

(ఆ సందర్భంగా ప్రతిపక్షసభ్యులు శ్రీ చిర్ల జగ్గిరెడ్డి "ఏంటి అధ్యక్షా" ఇది అని అన్నాడు)

అధ్యక్షా, ఈ రకంగా పెన్షన్ క్రింద సెంట్రల్ గవర్నమెంట్ రూ.400/- లు ఇస్తే, రూ.200/- లు లబ్ధిదారులకు పెన్షన్ క్రింద ఇచ్చి, మిగతా రూ.200/- లు వీళ్లు నొక్కి ఏదో మాట్లాడుతున్నారు. ఆ రకంగా వారి హయాంలో పెన్షన్ క్రింద కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సొమ్ములో కూడా సగం మొత్తాన్ని నొక్కేసి చాలా ప్రగల్భాలు పలికారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత రూ.200/- లు గత ప్రభుత్వాలు పెన్షన్ క్రింద ఇస్తుండగా, ఆ మొత్తాన్ని వృద్ధులు, వితంతువులకు రూ.1,000/- లు, వికలాంగులకు రూ.1,500/- ల చొప్పున పెన్షన్ ఇస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కింది. ఆ విధంగా పెన్షన్స్ ఇస్తున్న రాష్ట్రాల్లో సౌత్ ఇండియాలోనే నెంబర్ 1 స్టేట్ గా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందు వరుసలో ఉంది. అతి చిన్న రాష్ట్రం, జనాభాలో తక్కువ, అలాగే కొత్త రాష్ట్రం ఏమైనా చేయగల్గుతుందా అని చెప్పి, రాష్ట్రం ఒక్కటే కాదు మొత్తం భారత దేశం అంతా కూడా ఆలోచన చేస్తోంది. మన గర్వకారణమేమిటంటే, ఈరోజున పెన్షన్స్ ఇవ్వడంలో దేశంలోనే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంబర్ వన్ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 43 లక్షల 75 వేల మందికి పెన్షన్స్ రూపంలో సుమారుగా రూ.480 కోట్లు ప్రతి నెల ప్రభుత్వం పేదవారికి ఇస్తోందంటే, అది కమిట్‌మెంట్. మేం చాలా ధైర్యంగా ఉన్నాం. మేం ఈనాడు గ్రామాల్లో మీసం మెలేసుకుని తిరగగల్గుతున్నాం.

అధ్యక్షా, పెన్షన్స్ పేదవారికి ఇచ్చే విషయంలో ప్రక్కనున్న తమిళనాడు రాష్ట్రం తక్కువే. ప్రక్కనుండే కర్ణాటక రాష్ట్రం కూడా మనకంటే తక్కువ పెన్షన్ ఇస్తోంది. ఆ ప్రక్కనుండే కేరళ రాష్ట్రంలో కూడా తక్కువ

మొత్తాన్నే పెన్షన్ క్రింద పేద ప్రజలకు ఇస్తోంది. కొత్త రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కూడా పేదలకిచ్చే పెన్షన్ తక్కువేనని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. అందుకు కావల్సింది ధైర్యం. ఆ ధైర్యం మన ముఖ్యమంత్రి గారికి ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉండేటప్పుడు రూ. 480 కోట్లు ప్రతి నెల ఇవ్వడమంటే చిన్న విషయమేమి కాదు. అదే విధంగా వికలాంగులకు ప్రతి నెల రూ. 1,500/- లు పెన్షన్ క్రింద ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తోంది. అలాగే, గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కూడా పెద్దయెత్తున ప్రభుత్వం డబ్బు ఖర్చు చేస్తోంది. తద్వారా సుమారు 83 లక్షల పనిదినాల కోసమని చెప్పి రూ. 3,355 కోట్లను ఆ పథకం క్రింద మన రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందనే విషయాన్ని సభ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రధానంగా ఈరోజున మనం మాట్లాడుకోవాల్సింది మహిళా సాధికారత గురించి. అందు నిమిత్తం మనం చేసింది నిజంగానే ఎనలేనిది. మహిళా సాధికారత గురించి చెప్పుకోవాలంటే, మొత్తం మన భారత దేశంలో జన్మించినటువంటి నలుగురు వ్యక్తుల గురించి ప్రధానంగా చెప్పుకోవాల్సి వస్తుంది. స్వామి వివేకానంద గారు, డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు మరియు చంద్రబాబు నాయుడు గారు. మహిళా సాధికారత కోసం స్వామి వివేకానంద గారు ఒక మాట అన్నారు.

“There is no chance for the welfare of the World, unless, the condition of the women is improved. It is not possible for a bird to fly on one wing, it needs two wings".

ఒక పక్షి పైకి ఎగరాలంటే రెండు రెక్కలు అవసరం. అలాగే ఏ దేశమైనా సరే, ఏ రాష్ట్రమైనా సరే, ఏ ఊరు అయినా సరే, చివరకు మన ఇళ్లు అయినా సరే బాగుపడాలంటే, రెండు రెక్కల్లో ఒక రెక్క పురుషుడైతే, మరొక రెక్క స్త్రీ. ఇద్దరూ సరిసమానంగా చదువుకుని సరి సమానంగా ముందుకువెళ్లితే గానీ అభివృద్ధి చెందదని స్వామి వివేకానంద గారు చెప్పారు. అటువంటి విషయాన్ని ఎవరైనా ఆచరణలో పెట్టారంటే, కేవలం స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు మాత్రమే నని చెప్పకతప్పదు.

అదే విధంగా డా. బి.ఆర్. అంబేడ్కర్ గారన్నారు. హిందూ కోడ్ బిల్లు కోసం పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఫస్ట్ లా మినిస్టర్‌గా ఉన్నప్పుడు మగవాళ్లకు, ఆడవాళ్లకు సమానమైన హక్కులుండాలని చెప్పి ఆడపిల్లకు, మగ పిల్లవాడికి సమానత్వ హక్కు ఉండాలని చెప్పి హిందూ కోడ్ బిల్లును తీసుకువద్దామంటే, దాన్ని అడ్డుకున్నారు. ఆ టైమ్‌లో వారు ఏమన్నారు? “It is a battle for freedom.” “It is a battle not just for economic allegiance and political power, it is a battle for reclamation of human personality, which has been suppressed and mutated by this men for years together". సంవత్సరాలకు సంవత్సరాల తరబడి ఈ ఆడవాళ్లను ఇబ్బందుల పాలు చేస్తూనే

ఉన్నారు. అటువంటి ఆడవాళ్లను అభివృద్ధిపర్చాలి. Human personality ప్రకారం వాళ్లు సగౌరవంగా సమాజంలో బతికే రోజులు రావాలి. మాది ఒక ఆడజాతి, ఈ భారత దేశంలో మాకు సమానత్వం ఉందని మహిళలు చెప్పుకునేందుకు గాను ఆనాడు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు పోరాడారు. కొన్ని సంవత్సరాలైనా ఆ బిల్లును పార్లమెంట్‌లో పాస్ చేయలేకపోయారు గానీ, సొంత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన పోరాడి మళ్లీ ఆ బిల్లును పాస్ చేయించుకోగలిగారు. అటువంటి బి.ఆర్.అంబేడ్కర్ గారి ఆచరణను ఎవరు తీసుకువచ్చారు? స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు మరియు ఈనాడు చంద్రబాబు నాయుడు గారు.

అధ్యక్షా, మహిళా సాధికారత అనేది ఎక్కడ ప్రవేశమైంది? ఏదైనా రాజకీయ పార్టీ ముందుకు వచ్చి మహిళా సాధికారతను సాధించిందా? అటువంటి రాజకీయ పార్టీ ఈ రాష్ట్రంలో ఏదైనా ఉందా? కానీ, మన రాష్ట్రంలో ఉంది. మీ అందరికి ఒక విషయం చెప్పాలి. "అభివృద్ధి సాధించాలంటే, మహిళా సాధికారతను మించిన సాధనం మరొకటి లేదని" చెప్పి ఐక్యరాజ్య సమితి కోర్ సెక్రటరీ జనరల్ చెప్పడం జరిగింది. ఆ విధంగా వారు చెబితే, ఇరవై సంవత్సరాల క్రితమే చంద్రబాబు నాయుడు గారు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో "డ్వాక్రా మహిళలు" అని చెప్పి, వాళ్లలో ఒక యూనిటి రావాలని, వాళ్లే ఒక ఆర్గనైజింగ్ స్ట్రక్చర్‌గా కావాలని, వాళ్లను ఎకనామికల్‌గా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఆనాడే డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. వాటిని నిర్వీర్యం చేసిందెవరు? ఆ సంఘాలను కేవలం ఒక ఓటు బ్యాంకుగా వాడుకున్నదెవరు? ఆ తరువాత వచ్చిన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. మళ్లీ ఈనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టాక ఆ డ్వాక్రా సంఘాలకు మళ్లీ కొత్త ఉత్సాహం వచ్చింది. మళ్లీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి మళ్లీ మంచి రోజులు వచ్చాయి, మంచి జరుగుతుందని ఊహించాయి. కేవలం మేం ఓటు బ్యాంకుగానే కాదు స్వశక్తితో మేం కూడా సమాజంలో ముందుకువెళ్తాం, మా వ్యాపారాలను అభివృద్ధి చేసుకోగల్గుతామని ఈరోజున సగౌరవంగా మహిళలు చెప్పుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 86 లక్షల మంది 8.60 లక్షల డ్వాక్రా మహిళా గ్రూప్‌లతో మళ్లీ ఈనాడు మహిళా సంఘాలు కళకళలాడుతున్నాయి. అది మీ అందరికి కూడా తెలిసిందే. రూ. 10,298.00 కోట్లు మేరకు పెట్టుబడి నిధి క్రింద ఆయా సంఘాలకు ప్రభుత్వం సమకూర్చాలనే ఉద్దేశంతో 2015-16 సంవత్సరానికి గాను బడ్జెట్ కేటాయించి రూ.3,600.00 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం చేకూర్చింది.

**12.10AM (16)**

ఈ మొత్తాల్ని మూలధన మొత్తాల కింద బ్యాంకు ఖాతాల్లో జమచేస్తే... ఎందుకూ మూలధనం డబ్బు కూడా ఇస్తే తినేయవచ్చు కదా అంటూ వాళ్లందరిని రెచ్చగొట్టారు వీరు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు 20 నిమిషాలు అయిపోయింది అధ్యక్షా అన్నారు. )

డబ్బు ఇస్తే, తినేస్తే పులుసులో పడిపోద్ది అది వాస్తవం. కాని ఆడబ్బుతో స్వశక్తితో బ్యాంకు నుండి నాలుగు రెట్లు రుణంపొంది వ్యాపారాలు చేసుకొంటే బాగుంటుంది ఈ వ్యాపారాలతో ముందుకు వెళ్లగలుగుతారు, తద్వారా ఒక దిగువ తరగతి కుటుంబం నుండి మధ్య తరగతి కుటుంబానికి, మధ్యతరగతి కుటుంబం నుండి పైతరగతి కుటుంబంలోకి వెళ్లగలిగాం అనే గౌరవంతో నేను కూడా ఒక ముగ్గురో నలుగురో వ్యక్తులకు ఉద్యోగం కల్పించగలిగాను, ఈరాష్ట్రాభివృద్ధిలో మేము కూడా భాగస్వాములౌతున్నాం అంటూ ధైర్యంగా చెప్పుకోడానికి ఈవిధంగా చేస్తే, ఇప్పుడు వాళ్లకు రూ.12285కోట్లు బ్యాంకుల ద్వారా రుణాలు సమకూరి ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉన్నారని తెలియజేస్తున్నాను.

ప్రపంచబ్యాంకు సహాయంతో 150మండలాల్లో రు.642కోట్ల అంచనా వ్యయంతో గ్రామీణాభివృద్ధి ప్రాజెక్ట్సును కూడా అమలు చేయడం ఈ ప్రభుత్వంలోనే జరిగిందని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు మహిళలకు స్వశక్తి తీసుకురావాలంటే ఆ ఇంట్లో ప్రేమ ఉండాలంటే తండ్రితో కుటుంబం హాయిగా ఉండాలనుకుంటే ఆ గ్రామంలో బెల్ట్ షాపులు మూసివేయాలి. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నరకం చూశాం, వార్డుల్లోకి వెళితే, తొమ్మిదినెలలు గర్భిణీ స్త్రీ ఉరివేసుకున్న సంఘటనచూశాం.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఆర్. ప్రతాప్ కుమార్ రెడ్డి మద్యం బ్యాన్ చెయ్యండి అన్నారు. )

తొమ్మిది నెలల గర్భిణీ స్త్రీ హ్యాంగింగ్ అంటే.. నాకు బాబు లేదా పాప జన్మించబోతున్నారు అంటూ అల్లారు ముద్దుగా ప్రేమించుకుంటున్న గర్భస్థ శిశువుతో సహా ఆ స్త్రీ మరణించింది. On the verge of begetting a Child. శిశువుకు జన్మను ఇవ్వబోయే చివరి రోజులో ఆస్త్రీ ఆత్మహత్య చేసుకుందంటే, బెల్ట్ షాపుల వల్ల స్త్రీ ఎన్ని నరకాలు అనుభవిస్తుందో ఒకసారి ఆలోచించాలి. ఈరోజు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే మొదటి సంతకంతో బెల్ట్‌షాపులు లేకుండా చేయడం నిజంగా మేమందరం చంద్రబాబు నాయుడు గారికి హ్యాట్సాఫ్ తెలియజేసుకుంటున్నాం. ఈరోజు అందరూ హ్యాపీగా ఉన్నారు, నియోజకవర్గంలోని వాడల్లో సందర్శిస్తుంటే అక్కడ మహిళలు నీరాజనాలు

పడుతున్నారు. ఎక్కడైతే బెల్ట్ షాపులున్నాయో ఆ బెల్ట్‌షాప్స్‌ను ధ్వంసం చేసి అక్కడే గుడిని నిర్మించుకుంటున్నారు, అందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రాజన్నదొర గారూ..

శ్రీ పి. రాజన్నదొర ః అధ్యక్షా మాట్లాడే ముందుగా ఒకసారి హరిజన, గిరిజన సమస్యల గురించి ప్రస్తావిస్తాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి 69 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంకా ఇప్పటికీ "గిరిమీదే గిరిజనుడు ఊరిచివరే దళితుడు" ఇదే పరిస్థితి. వైఎస్ఆర్ పాలనలో " గిరిదిగిన గిరిజనుడు, దరిచేరిన దళితుడు" దానికి కారణమేమంటే గౌరవ సభ్యులు చెప్పారు. 48లక్షల ఇళ్లు కట్టించారు. కట్టించిన ఇళ్లు మాయమైపోతే విచారణ చేశారా? చర్య తీసుకున్నారా? అందుకు బాధ్యులెవరో చెప్పండి కాని కట్టించలేదని చెప్పడం హాస్యాస్పదం. ఆయన దయార్ద్ర హృదయంతో మంచి మనస్సుతో కుల, మత, రాజకీయాలతో సంబంధం లేకుండా ఇళ్లు కట్టించారు. ఈరోజు రాజకీయాలు చూసి ఇళ్లు నిర్మిస్తున్నారు. ఆయన రాజకీయాలతో సంబంధం లేకుండా తెల్ల రేషన్ కార్డు, పూరిగుడిశ చూసి ఇళ్లు కట్టించి ఇచ్చారు. ఆవిషయాన్ని మీ సభ్యులు గమనించాలని కూడా మనవి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు దోపిడి అన్నారు, అధికారపక్ష సభ్యులు శ్రీ కూన రవికుమార్ మాట్లాడేందుకు మైకు కోరారు.)

ఆనాడు 71వేల మందికి పెన్షన్స్ ఇచ్చారు. ఈరోజు జన్మభూమి కమిటీ తదితర కమిటీల పేర్లు చెప్పి ఎవరికి పెన్షన్లు ఇస్తున్నారో అందరికి తెలుసు. పెన్షన్స్ గురించి కూడా కోర్టుకు వెళ్లే పరిస్థితి వచ్చింది. కోర్టులో రిట్ పిటీషన్ అధ్యక్షా, (తన చేతిలో ప్రతిని చూపిస్తూ) మొన్ననే ఫైల్ చేశాం అధ్యక్షా. జన్మభూమి కమిటీల్లో నా సాలూరు నియోజకవర్గంలో తూరుమాడు అనే పంచాయితీకి సంబంధించి 31మంది 68–80 సంవత్సరాలున్న వారు కూడా జన్మభూమి కమిటీల పేరుతో తీసివేస్తే పెన్షన్స్ కోసం కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితులున్నాయి. రాజశేఖరరెడ్డి గారి పాలన బాగుందా ఈ పాలన బాగుందా చెప్పాలని కూడా కోరుతున్నాను. గిరిజనుల పరిస్థితి బాగో లేకపోతే ఆరు లక్షల ఎకరాలు ఇచ్చారు. దళితులకు కూడా వేలాది ఎకరాలు భూమి ఇచ్చి ఆదుకున్నారు. కేవలం అపవాదం వేయడమే కాదు, అందులో మంచి చెడులను కూడా గుర్తించాలని కోరుతున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో మా సామాజకవర్గాన్ని, మా సామాజక న్యాయాన్ని దోచుకుంటున్నారు, అందులో చాలామంది ఐఏఎస్‌లు,

ఐపీఎస్‌లు, ఎంపీలు, ఎంఎల్ఏలు ఉన్నారు. హరిజన, గిరిజనులమని చెప్పి కుల ధృవీకరణ పత్రాలు పొంది ఉద్యోగాలు పొందారు. ఈనాడు మా పరిస్థితి ఏంటీ, మా పరిస్థితులు ఎక్కడివి అక్కడుంటే ఈ మధ్య సెల్ఫ్ డిక్లరేషన్ ఇచ్చిన తరువాత ఎవరైనా సర్టిఫికేట్ తీసుకోవచ్చు అంటూ జిఓ.నం 26ను జారీచేశారు. సెల్ఫ్ డిక్లరేషన్ ఇచ్చిన తరువాత ఎవరైనా సర్టిఫికేట్ తీసుకోవచ్చట. ఇక్కడున్న వారు కూడా ఎస్సీ, ఎస్టీలం అని చెప్పి ఐఏఎస్, ఐపీఎస్‌లం, ఎంపీలు, ఎంఎల్ఏలు కావచ్చు. ఇదేమి న్యాయం అధ్యక్షా? ఇటువంటి పరిస్థితుల్లో సబ్‌ప్లాన్ ఎట్లాపోతుందంటే ఏం చెప్పగలం? ఇక బడ్జెట్ చూస్తే మిగిలిన రంగాలకు కేటాయింపులు వేరే ఉంటాయి, ఎస్‌సీ, ఎస్టీలకు సబ్‌ప్లాన్ ప్రకారం కేటాయింపులు వేరేగా ఉంటాయి.

చట్ట ప్రకారం కేటాయింపులు, ఖర్చులు చేయాల్సి ఉంటుంది. ఖర్చులు కూడా అదే విధంగా చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు 2016-17 సంవత్సరానికి మొత్తం బడ్జెట్ రూ.1,35,688.99కోట్లు అయితే అందులో ప్రణాళికా వ్యయం రూ.49,134కోట్లు దీనిలో మాత్రం బాగానే చూపించారు. ఎస్సీ, ఎస్టీ దళిత వర్గాలైన మా అందరికీ ఈ ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందన్నట్లుగా చాలా మంచి Figures చూపించారు. 2015-16కు చూస్తే, ఎస్టిమేటెడ్ ప్రకారం రూ.34,412కోట్లు ఆనాటి బడ్జెట్‌లో ప్రణాళికా వ్యయంగా చూపించారు. కాని రివైజ్డ్ వచ్చేసరికి రూ.38,671కోట్లు దాని ప్రకారం ఎస్సీలకు 17.1శాతం అంటే రూ.6,613కోట్లు కేటాయించాలి. ఎస్టీలకు మాకున్న జనాభా 5.33 శాతం ప్రకారం రూ.2,061కోట్లు కేటాయించాలి. ఈవిధంగా కేటాయించారా, ఖర్చుపెడుతున్నారా అని ప్రభుత్వాన్ని తమద్వారా అడుగుతున్నాను.

అదే విధంగా 2014-15 బడ్జెట్‌లో ఇంకా తీరని ద్రోహం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్‌ను రూ.1,11,000కోట్లతో ప్రవేశపెడితే అందులో రూ.26,672కోట్లు ప్రణాళికా వ్యయం కింద చూపించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేవలం 24శాతమే ప్రణాళికా వ్యయం చూపించి మాకు రావల్సిన నిధులు తగ్గించారు. అయినప్పటికీ 2016-17వ సంవత్సరపు బడ్జెట్ విషయంపై తమకు మనవి మనవిచేసేదేమంటే, 6వ వాల్యూమ్ 9వ పేజి ఒక్కసారి చూడమనండి 2014-15కు రూ.2,672కోట్లు కాకుండా రూ.32,700 కోట్లు ఖర్చు చేసినట్లు చూపిస్తున్నారు. అంటే ఏదైతే రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఉన్నాయో ఏదైతే ఖర్చు చేయాల్సి ఉందో మాచట్టం ప్రకారం కేటాయింపులు జరగాలి, దాని ప్రకారం ఎస్సీలకు రూ.5,596కోట్లు కేటాయించాలి. కానీ ఎస్సీలకు రూ.2,672కోట్లు కేటాయించారు. దీనిప్రకారం రూ.2,993కోట్లు హరిజనులకు తక్కువ

ఇచ్చారు. గిరిజనులకు రూ.1,744కోట్లు కేటాయించాలి, కానీ రూ.1,482కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. వాల్యూం నం.2 7/2 పేజి నం.10 ప్రకారం మాకు(గిరిజనులకు) రూ.1744కోట్లు రావాలి.

2014-15 బడ్జెట్‌లోనే హరిజన సోదరులకు రూ.2,993కోట్లు గిరిజనులకు రూ.302కోట్లు అంటే మొత్తం రూ.3,295కోట్ల మేరకు మాకు అన్యాయం జరిగింది. చట్టం ప్రకారం రావల్సిన నిధులు రాలేదు. మాకు ఎలా న్యాయం చేస్తారో ఆలోచించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**12.20pm(17)**

అదే విధంగా 2015-16 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో రూ.34,412 కోట్లు ప్రణాళిక వ్యయం కింద కేటాయించారు. అంటే మార్చితో ముగిసే ఆర్థిక సంవత్సరం రివైజ్డ్ ఎస్టిమేట్స్ చూస్తే రూ.38,670 కోట్లు. అంటే రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం కొత్తవి చెయ్యాలి. దీని ప్రకారం చూస్తే గిరిజనులకి రూ.2,060 కోట్లు ఖర్చు చేసినట్లు 7/2 వాల్యూమ్‌లోని 11వ పేజీలో చూపించారు. అంటే దీంట్లో గిరిజనులకు రూ.745 కోట్లు తక్కువ ఖర్చు పెట్టారు. అంటే దీని ప్రకారం, గిరిజనులకి రూ.745 కోట్లు ఎగ్గొట్టారు. దీని ప్రకారం ఒకసారి చూస్తే, ఈ 2016-17 బడ్జెట్లో మాకు చాలా ఇంపుగా, సొంపుగా చూపించిన, ఈ ఆకర్షించే బడ్జెట్ ద్వారా మాకు ఒరిగేది ఏముంటుంది అధ్యక్షా? మీరు ఖర్చు చేస్తారని మాకు నమ్మకం ఏమిటి? ఇవన్నీ కూడా చూస్తుంటే మేమనేది ఈ బడ్జెట్‌కి విలువ ఏముంటుందని తమరిద్వారా మనవిచేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాల్లో 'ఎక్కడైనా, ఎప్పుడైనా గిరిజన చట్టానికి గానీ, సబ్‌ప్లాన్ చట్టానికి గానీ అన్యాయం జరిగితే కేటాయింపుల్లో గానీ, నిధుల దారిమళ్లింపుల్లో కానీ దుర్వినియోగం కనుక జరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటానని శాసనసభ బయట, శాసనసభ లోపల కూడా చెప్పారు. అదేవిధంగా level playing ground... అంటే ఎదగడానికి సమాన అవకాశాలు ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి చాలా సందర్భాలలో చెప్పారు. మరి మాకు వేలాది కోట్లు పోయాయి. దీని గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు ఎవరి మీద చర్య తీసుకుంటారు? ఎటువంటి చర్య తీసుకుంటారో చెప్పాలని కూడా తమరి ద్వారా మనవి చేసుకుంటున్నాను.

అంతేకాకుండా, తమ ద్వారా సబ్‌ప్లాన్ గురించి ఈ సభకి కొన్ని ప్రతిపాదనలు నేను తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈ సబ్‌ప్లాన్ చట్టం గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టింది. అప్పటి పరిస్థితికి అనుగుణంగా ప్రవేశపెట్టారు. అందుకే కొన్ని సవరణలు కూడా చెయ్యాలని ఈ సభకి తమ ద్వారా తెలియజేస్తున్నాను.

1. సంక్షేమ పథకాలకి ఖర్చు చేసే నిధులు సబ్‌ప్లాన్ నిధుల ఖర్చు నుంచి చూపించరాదు. ఏవైతే నిధులు సంక్షేమ పథకాలకి ఖర్చు చేస్తున్నారో, సబ్‌ప్లాన్‌కి ఇచ్చిన నిధులలో కాకుండా ప్రభుత్వం సాధారణ నిధుల నుంచి చూపించాలని మనవి చేస్తున్నాను.

2. ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాలకు ఖర్చు చేసే నిధులు ఎస్సీల నుంచి 7 శాతం, ఎస్టీల నుంచి 3 శాతం... ఇది non-devisable amount. ఇది మార్పిడి చేసి మాకు దీంట్లో ఆ 7 శాతం ఎస్సీల నుండి కానీ, 3 శాతం ఎస్టీల నుండి కానీ తియ్యకూడదు.

3. సబ్‌ప్లాన్ నిధులు కోత విధించడం, దారి మళ్లింపు చెయ్యడం, మురగపెట్టడం, అవినీతికి పాల్పడిన సంబంధిత శాఖలు, అధికారులను శిక్షార్హులుగా పరిగణించాలని తమద్వారా మనవి చేస్తున్నాను.

4. అనివార్య పరిస్థితుల్లో ఖర్చు కాకుండా నిధులు మిగిలిపోతే, మురిగిపోనివ్వకూడదు. ఆ నిధులను వచ్చే సంవత్సరం సబ్‌ప్లాన్ నిధులతో కలిపి అదనంగా కేటాయించాలని మనవిచేస్తున్నాను.

ఈ నాలుగు ప్రతిపాదనలు కూడా సభ ద్వారా ఆమోదించాలని తమకు మనవిచేస్తున్నాను.

అలాగే మీకు హాస్టల్స్ గురించి మనవి చేస్తున్నాను. సంక్షేమ హాస్టల్స్‌ని క్లోజ్ చేస్తున్నారు. 200 హాస్టల్స్ క్లోజ్ చేస్తే, నా జిల్లాలోనే 11 హాస్టల్స్ క్లోజ్ చేశారు. మా నియోజకవర్గంలోనే 4 హాస్టల్స్ క్లోజ్ చేశారు. ఈ విధంగా చేస్తే సంక్షేమం ఎక్కడ ఉంటుంది? ఒక పక్క హాస్టల్స్ మూతపడుతున్నాయి. రెండవది విద్యార్థులు డ్రాప్‌ఔట్స్‌గా మిగిలిపోతున్నారు. ఎవరైతే హాస్టల్స్‌లో విద్యార్థులు ఉన్నారో, 70 శాతం మంది విద్యార్థులు వెళ్లడం లేదు. పక్కన హాస్టల్స్‌లో చేర్చినా, వీటికి అలవాటు పడిపోయి వారు అక్కడకు వెళ్లడం లేదు. ఇంటికి వెళ్లిపోవడం వల్ల డ్రాప్‌ఔట్స్‌గా పెరిగిపోతున్నారు. అలాగే అక్కడ ఉన్న ఉద్యోగాలు కూడా పోతున్నాయి. అంతేకాదు, మాకున్న ప్రస్తుత పరిస్థితుల గురించి చెప్పాలంటే నీరు గురించి ఇప్పుడే మా గౌరవసభ్యురాలు కూడా మాట్లాడారు. రోడ్ల పరిస్థితేమో అలాగుంది. నీరుకేమో మేము ఎక్కడికో వెళ్లవలసి వస్తోంది. సాధారణంగా నీరు ఎక్కువగా లభించేది గిరిజన ప్రాంతంలోనే. ఎందుకంటే అక్కడ అడవులుంటాయి, వనరులుంటాయి కాబట్టి. మేమే ఇంత దూరం వెళ్లవలసి వస్తోందంటే తాగునీటి పరిస్థితి ఒకసారి ఆలోచించండి.

అంతేకాకుండా, అన్నిటికంటే ముఖ్య విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో నాలుగు వేల నాలుగు వందల నలభై నాలుగు షెడ్యూల్డు గ్రామాలున్నాయి. పక్క రాష్ట్రం తెలంగాణాలో కేవలం 1535 మాత్రమే ఉన్నాయి. తెలంగాణాలో 1535గ్రామాలు ఉన్నప్పటికీ అక్కడ గిరిజన సలహా మండలి ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికి చాలాసార్లు సమావేశాలు కూడా జరిగాయి. మనకేమో 4444 షెడ్యూల్డు గ్రామాలుంటే ఇంత వరకూ గిరిజన సలహా మండలి ఏర్పాటు చెయ్యలేదు. భారత రాజ్యాంగంలో ఐదవ షెడ్యూలు ప్రకారం ఆర్టికల్-244 ప్రకారం గిరిజన సలహా మండలి అనేది తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యవలసిన అవసరముంది. రెండు సంవత్సరాలు కావచ్చింది. గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయకపోవడం వల్ల గిరిజనులకు అనేక ఇబ్బందులు వస్తున్నాయి. గిరిజనులు గవర్నమెంటుకి సలహాలు ఏవిధంగా ఇవ్వాలో తెలియడం లేదు.

అదేవిధంగా ఈ మధ్యన గవర్నర్ ప్రసంగంలో కొన్ని కులాలను గిరిజనుల్లో చేర్చాలని గవర్నరు గారు చెప్పారు. గిరిజనుల్లోకి ఎలా చేరుస్తారు? గిరిజన సలహా మండలి లేకుండా, గిరిజన సలహా మండలితో చర్చించకుండా, గిరిజన సలహా మండలిలో వారి సామాజిక, ఆర్థిక, విద్య పరిస్థితిని గమనించకుండా ఎలా చేస్తారు? అంటే, గిరిజన సలహా మండలి ఈ రాష్ట్రానికి అవసరం లేదా అని తమ ద్వారా అడుగుతున్నాను. (బెల్) ఇది చాలా అన్యాయం, గిరిజన సలహా మండలి లేకపోవడం చాలా దురదృష్టకరం.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, కంక్లూడ్

శ్రీ పీడిక రాజన్న దొర : అధ్యక్షా, గత శాసనసభలో బిల్ నెం.13/2013 ప్రకారం ఎస్టీలకు ప్రత్యేకంగా కమీషన్ ఏర్పాటు చేయాలని బిల్లు ప్రవేశపెట్టారు. ఆ బిల్లు ల్యాప్స్ అయిపోయింది. మరి ఈ తెలుగుదేశం ప్రభుత్వం కూడా ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ప్రత్యేకంగా మేము కమీషన్ వేస్తామన్నారు. కానీ, ఈరోజు వరకూ  ఆ బిల్లు గురించి మాట్లాడడం లేదు. అదేవిధంగా, గిరిజనుల్లో ఎవరైతే నిరుద్యోగులున్నారో, వారందరికీ నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. మిగతా వారికి కాకపోయినా ప్రత్యేకంగా గిరిజనులకు ఇస్తామన్నారు. మాకు ఇచ్చిన ప్రత్యేకత ఏమిటి? ఉద్యోగాలు లేవు,  నిరుద్యోగ భృతి కూడా లేదు. ఆ విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా హరిజనుల గురించి ఒక మాట చెప్పాలి. మునిసిపల్ శాఖ   మంత్రి గారికి సంబంధించినది. జీఓ నెం.879 జారీ చేయడం మూలాన అక్కడున్న పాకీ కులస్థుడు,రెల్లీ  కులస్థుడు,

చాలా మంది గిరిజనులు, హరిజనులు కూడా పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్నారు. వారి welfare పోతుంది కాబట్టి, ఆ యొక్క జీఓని రద్దు చేసి, లేదా జీఓ ఉన్నా సరే మీరు అందరికీ కూడా అవకాశం కల్పించాల్సిందిగా మనవి చేస్తూ, చివరిగా జి.హెచ్.ఎం.సి. గురించి ఒక మాట చెప్పి ముగిస్తున్నాను. అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్/గిరిజన సహకార సంస్థ అనేది ఐ.టి.డి.ఏ. కంటే ముందే పుట్టింది, భారత దేశంలోనే మొట్టమొదటి గిరిజన కార్పొరేషన్. అటువంటి సంస్థ ఆరోజున అటవీ ఉత్పత్తులు 35 ఐటమ్స్ కొంటే, ఈరోజు 10 ఐటమ్స్ కూడా కొనడం లేదు. అక్కడున్న సేల్స్‌మెన్‌కు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతమిచ్చేవారు. ఈరోజు ఔట్‌సోర్సింగ్ ఇస్తున్నారు, లేదా డీలర్ పోస్టు ఇచ్చి దానిని నిర్వీర్యం చేసి, దానిని మూసివేయాలని ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, గిరిజన కార్పొరేషన్ మూసివేస్తే గిరిజనులు పూర్తిగా నష్టపోతారు. ఆరోజు 2500 మంది ఉద్యోగులు ఉండేవారు. ఈరోజు 400 మంది కూడా ఉద్యోగులు లేరు.

కాబట్టి, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసి ఉద్యోగాలివ్వాలి. గిరిజనులకు కూడా బ్యాక్‌లాగ్ పోస్టులివ్వాలని మనవి చేస్తూ, తమకు మనవి చేసుకున్న వాటన్నింటికీ కూడా గౌరవ మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పి, మా సబ్‌ప్లాన్ నిధుల గురించి కూడా చెప్పాలని తమ ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః గొల్లపల్లి సూర్యారావు గారూ.. పది నిమిషాలు.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః స్పీకర్ సార్, 7 వ సమావేశంలో 11 వ రోజు జరుగుతున్నటువంటి డిమాండ్స్‌లో అతి ముఖ్యమైన డిమాండ్స్ గా ఉన్నటువంటి ఈ welfare schemes మీద మాట్లాడే అవకాశం మీరు ఇచ్చినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

బహుశా ఏ ప్రభుత్వానికైనా, ఆ ప్రభుత్వం యొక్క మౌలికమైన ఆలోచనా విధానంగానీ, ఆ రాష్ట్ర ప్రజల యొక్క స్థితిగతుల్ని గమనించి బేరీజు వేసుకొని, తద్వారా సామాజికమైన ఒక ప్రోత్సాహం, అభివృ ద్ధిని ఈ సంక్షేమ కార్యక్రమాల ద్వారా చూపించే పరిస్థితులు ఆయా ప్రభుత్వాలకు ఉంటాయి. అందులో ముఖ్యంగా ఈ వేళ గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, వెనకబడిన తరగతుల సంక్షేమం, Minorities Welfare, అదేవిధంగా మహిళ-శిశు వికలాంగుల సంక్షేమం. ఇవన్నీ ఈ ప్రభుత్వానికి ఒక జీవనాడి లాంటివి. వీటికోసం ప్రభుత్వం బడ్జెట్‌లో అత్యధికమైన మొత్తాన్ని ఈ

డిపార్ట్‌మెంట్స్‌కు కేటాయించడం, తద్వారా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేదరిక నిర్మూలనగానీ, సామాజిక అసమానతలను తొలగించే విషయంలో ఈ ప్రభుత్వానికి ఉన్నటువంటి ముందుచూపు గానీ, చిత్తశుద్ధి గానీ ప్రస్తుత బడ్జెట్‌లో చేసిన కేటాయింపుల ద్వారా మనకు అర్థమవుతుంది.

**12.30 PM (18)**

అందుచేత ఈ బడ్జెట్‌ని ప్రజెంట్ చేసిన మన పెద్దలు రాష్ట్ర ఆర్థిక శాఖా మాత్యులు గౌరవనీయులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు వారి చేతుల మీదుగా ఈ రాష్ట్రానికి, ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఎనిమిదవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వారు చేస్తున్న కృషిలో ఎనిమిదవ పర్యాయం ఈ బడ్జెట్‌ను ప్రజెంట్ చేయడం.

అంతేకాకుండా ఈ ఆంధ్రప్రదేశ్ కొత్తగా ఏర్పడిన తరువాత ఈ రాష్ట్ర భవిష్యత్తు మరీ ముఖ్యంగా ఈ రాష్ట్రంలోనున్న అత్యధిక బీదవర్గాల జీవన విధానంలో మార్పు తీసుకురావడం కోసం పడుతున్న తపన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, బహుశా వారి ఆలోచనకు అద్దం పట్టినట్లుగా ఈ రాష్ట్ర ఆర్థికమంత్రి గారు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం నిజంగా హర్షణీయమని ఈ సందర్భంగా మీ ద్వారా మనవిచేస్తున్నాను.

చాలామంది పెద్దలు చాలా సందర్భాలలో మాట్లాడుతూ ఈ బడ్జెట్‌పై ఉన్న అనేకానేక విషయాలపై మాట్లాడుతూ కొన్ని సందర్భాలలో ప్రభుత్వానికి సలహాలు ఇచ్చారు. ఈ బడ్జెట్‌ను రూపకల్పన చేసిన ఈ సామాజిక వర్గాల స్థితిగతులను మెరుగుపరచడం కోసం జరుగుతున్న లోపాలను కూడా ఎత్తిచూపారు. ఈ ప్రజాస్వామ్యంలో అది చాలా మంచిది. బడ్జెట్‌లోనున్న మంచి చెడులను గమనించి ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు నడుస్తుందన్న విషయం సోదరసభ్యులకు నేను మనవిచేస్తున్నాను.

ఈ సంవత్సరం సుమారు రూ.8,724 కోట్లు షెడ్యూల్డ్ కులాలకు మనం కేటాయించాం. ఇది 2015-16 సంవత్సరంలో కేటాయించిన మొత్తం కంటే 59 శాతం అధికం. సాంఘిక సంక్షేమం, షెడ్యూల్డ్ కులాల ప్రయోజనాలు బహుశా బడ్జెట్‌లో ఒక మూల స్థంభం లాంటిది. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి, సంక్షేమానికి, ఆ గ్రామాలలో అనేక తరతరాల నుంచి వస్తున్న ఆ వెనుకబాటుతనాన్ని తొలగించి ఈ సమాజంలో వారికి కూడా ఒక విలువైన ప్రయోజనకరంగా ఉండే రీతిలో ఉండే జీవన విధానాన్ని అందించే ఆలోచనలో ఈ కేటాయింపులు ఎంతో హర్షనీయం. వారి జీవన విధానంలో మార్పు వస్తున్నటువంటి మాట మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

అదేవిధంగా షెడ్యూల్డ్ ట్రైబ్స్ డిమాండ్స్ గురించి నాకన్నా ముందు షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు చెందిన సోదరులే డిమాండ్స్‌పై ఈసభలో మాట్లాడారు. ఈ సంవత్సరం వారికి కూడా రూ.3,100 కోట్లు కేటాయించారు. అది 2015-16 సంవత్సరానికి కన్నా ఈ సంవత్సరం 75 శాతం పెంచాం.

గడిచిన పది సంవత్సరాల కాలంలో షెడ్యూల్డ్ కులాల ప్రయోజనాలకు, అభివృద్ధికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తున్న అత్యధిక నిధులు, మరీ ముఖ్యంగా సామాజిక వెనుకబాటుతనం గానీ, అవసరాలు గానీ, ఆ షెడ్యూల్డ్ కులాల నుంచి వచ్చిన వారికే చాలావరకు అర్థం అవుతుంది. కానీ గడిచిన పది సంవత్సరాల కాలంలో షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన, సాంఘిక సంక్షేమానికి, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు సంబంధించిన బాధ్యతలు నిర్వహించే అవకాశాలు ఎప్పుడూ షెడ్యూల్డ్ కులాలకు రాలేదు.

ఈ నూతన రాష్ట్రంలో నూతనంగా ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు గారు మొట్టమొదటగా ఈ సామాజికవర్గ సభ్యులకే ఈ పదవులను, బాధ్యతలను అప్పగించడం వలన ఈరోజు యావత్తు షెడ్యూల్డ్ కులాల ప్రజలందరు కూడా ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

గడిచిన రెండు సంవత్సరాల కాలంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి గానీ, వారి భవిష్యత్తు తరాలకు ఒక మూల స్థంభంగా నిలిచి విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, నూతన పుంతలు త్రొక్కుతూ ముందుకు నడుస్తున్న ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

అత్యధిక జనాభా కలిగిన బీదవర్గాలు, సామాజికవర్గాలు, వెనుకబడిన వర్గాలుగా తరతరాల నుంచి ఏవిధమైన మౌలిక వసతులు లేని గ్రామాలలో ఉన్న ఈ దళిత గ్రామాలను ఇప్పుడిప్పుడే, నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో కూడుకున్న ఆ వాయువులు పీల్చుకొనే అవకాశాలు ఇవాళ మేము చూస్తున్నాం.

అదేవిధంగా బలహీనవర్గాలకు రూ.8,832 కోట్లు కేటాయించాం. పోయిన సంవత్సరంతో పోల్చితే 31.5 శాతం ఇవ్వాళ మనం నిధులను పెంచుకొని కేటాయించాం. అదే కాకుండా, షెడ్యూల్డ్ కులాల ప్రయోజనాల కోసం, వారి అవసరాల కోసం, ఇప్పటికీ షెడ్యూల్డ్ కులాలు ఉన్న గ్రామాలలో, షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఉన్న గ్రామాలలో సరైన వసతులు లేని పరిస్థితులలో సబ్‌ప్లాన్ ఒక వరం లాంటిది. ఇది ఒక కల్పతరువు లాంటిది. ఈ సబ్‌ప్లాన్‌ను త్రికరణసుద్ధిగా, ఏ ఒక్క రూపాయి బయటికి పోకుండా, ఆ నిధులను ఏ ఇతర ప్రయోజనాలకు మళ్లించకుండగా, కేవలం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కోసం

సబ్‌ప్లాన్ నిధులు కేటాయిస్తున్నామో, ఎవరి ప్రయోజనాల కోసం ఈ సబ్‌ప్లాన్ నిధులు రాజ్యాంగం ఆయా శాఖలు ఏవైతే ఉన్నాయో ఆ డిపార్ట్‌మెంట్స్ గురించి ఇక్కడ ఒక మాట చెప్పాలి అధ్యక్షా. డా.బి.ఆర్.అంబేద్కర్ గారు బ్రతికున్నప్పుడూ ఒక మాట చెప్పారు, ఆయన మరణించినపుడు కూడా లిఖితపూర్వకంగా ఇచ్చిన సందేశం. షెడ్యూల్డ్ కులాలు, సామాజికవర్గాలు అభివృద్ధి చెందాలంటే కేవలం ఉద్యోగాలలో రిజర్వేషన్లు, పొలిటికల్ రిజర్వేషన్లు కావాలన్నారు. మూడవది economically equation కావాలని ఆయన తపన పడ్డారు అధ్యక్షా.

ఉద్యోగాలు ఉన్నాయి. అటెండర్ దగ్గరి నుంచి ఐపీఎస్ వరకు ఆనాటి నుంచి ఈనాటి వరకు అమలుచేస్తున్నారు. అలాగే పొలిటికల్ రిజర్వేషన్లు కూడా అమలుచేస్తున్నారు. పంచాయితీ బోర్డు సభ్యుడి నుంచి పార్లమెంట్ సభ్యుడి వరకు అమలుచేస్తున్నారు. But, Economically Equation అనేది ఏదైతే డా.బి.ఆర్.అంబేద్కర్ గారి జీవితంలో అత్యంత ముఖ్యమైన మాటగా, ఈ మాటను అమలుచేయడం కోసం ఆయన పడిన శ్రమ, భారత జాతినంతా దళితవర్గాల వైపు తిప్పిన ఆ పోరాటాలు గానీ, ఆలోచన విధానం గానీ అభినందనీయం. కానీ చాలా ప్రభుత్వాలు చేయాలన్న తపన ఉన్నప్పటికి కూడా చేయలేని పరిస్థితులు గతంలో మేము చూశాం.

ఆర్థిక సమానత్వం ఈ సామాజిక వర్గాలకు ఉన్నప్పుడే సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం నా వాళ్లకు లభిస్తుంది. ఆర్థికంగా ఒక స్వేచ్ఛ, ఆర్థికపరమైన పరిపుష్టి ఈ దళిత వర్గాలకు ఏ రోజైతే వస్తుందో ఆరోజే నిజమైన వ్యక్తులుగా, మనుషులుగా గుర్తించే అవకాశాలు వస్తాయన్న ఆయన తపన ఏదైతే ఉందో ఇవ్వాళ తెలుగుదేశం ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు దానికి ఫస్ట్ ప్రయారిటీ ఇచ్చారు. అందుకే మేము గర్వపడుతున్నాం.

ఈరోజు సబ్‌ప్లాన్ నిధులు ఒక్క పైసా కూడా ఏరకమైన అవసరాలకు మళ్లించకుండా, ఇవాళ 90 శాతం, 93 శాతం సబ్‌ప్లాన్ నిధులను వినియోగించుకున్నాం. గ్రామాలకు వెళ్లినపుడు సామాన్యమైన ప్రజలు సబ్‌ప్లాన్ నిధులను అడుగుతున్నారు. అదేస్థాయిలో ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు పనిచేస్తున్నారో, పనిచేయిస్తున్నారో మంత్రిగారు కూడా ఆ మేరకు ఈ సబ్‌ప్లాన్ నిధులను మా ప్రయోజనం కోసం ఉపయోగిస్తున్న ఈ ప్రభుత్వాన్ని దళితవర్గాల పక్షాన నేను ముఖ్యమంత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

(బెల్)

ఒక్కమాట అధ్యక్షా. చాలమంది ఈ ప్రభుత్వం విధివిధానాల గురించి ప్రస్తావించారు. సాధారణంగా మనం మేనిఫోస్టోను పెట్టుకుంటాం. అందులో ఉన్న ఆంతర్యం తెలియక ప్రస్తావిస్తుంటారు. మన మేనిఫోస్టోను ప్రతిపక్షం చాలాసార్లు ఉదహరిస్తున్నారు, చదువుతున్నారు. చూపిస్తున్నారు.

**12.40PM. (19)**

నేను చేసిన అబ్జర్వేషన్స్ ప్రకారం ఈ ప్రభుత్వ అధినేత శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఈ మేనిఫోస్టోను ఒక భగవద్గీత లాగా, ఒక బైబుల్ లాగా, ఒక ఖురాన్ లాగా ఇదే నాకు సర్వసం, నేను మ్యానిఫెస్టో ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకి ఏ మాట అయితే అన్నానో ఆ మాటకుకట్టుబడి రైతుల రాజధాని అదేవిధంగా రైతు ప్రయోజనాలు అనేకానేక జనవనరులతో కూడుకున్నటువంటి కార్యక్రమాలు ప్రతీది, ఏదైతే ఆనాడు రుణాల మాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ అదేవిధంగా అనేక సామాజిక వర్గాల వారి యొక్క వెనుకబాటుతనాన్ని తీసి వాళ్లు కూడా సమాజంలో ముందుకు నడిచేలాగా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈరోజు కాపులున్నారు, మాకు తెలుసు మేము, మా కాపు సామాజికవర్గం అందరూ కూడా ఒకేచోట కలిసిమెలిసి ఉంటాం. వాళ్లలో కూడా చాలా వెనుకబాటుతనం ఉంది. చూడ్డానికి మేము పెద్ద కులం అని చెప్పుకోవడానికి కొన్ని సందర్భాలలో ముందుకి రాలేకపోతున్నారు. ఈరోజు చంద్రబాబునాయుడు గారు మ్యానిఫెస్టో ద్వారా ఈ సామాజిక న్యాయం అని మాట ఏదైతే అన్నారో (బెల్) నేను ముగించేస్తాను.

నేను ముందుగానే చెప్పాను. ఇలాంటిది ప్రభుత్వానికి ఒక జీవనాడిలాంటిది. సంక్షేమ కార్యక్రమాలు వెల్‌ఫేర్ స్కీమ్స్ ఒక డిపార్ట్‌మెంట్‌కి, ఒక సామాజికవర్గానికి కాదు. ఈ రోజు బ్రాహ్మణులు ఉన్నారు. ఈరోజు నేను నియోజకవర్గంలో తిరుగుతుంటే కోమట్లు కూడా వచ్చి ముఖ్యమంత్రిగారితో చెప్పి సూర్యారావు మీరు కూడా వీలైతే మా కోమట్ల సామాజిక వర్గం ఏదైతే ఉందో మమ్మల్ని కూడా బ్రాహ్మణుల వెల్‌ఫేర్‌కింద ఏవైతే రాయితీలు ఇవ్వాలనుకుంటున్నారో అందులో మమ్మల్ని కూడా చేర్చండని అడుగుతున్నారు. నిజమే చాలా గ్రామాలలో బ్రాహ్మణుల సామాజిక వర్గం కనుమరుగైపోతోంది. చెప్పుకోలేనటువంటి బాధ. ఇలాంటి బాధను చెప్పుకోలేనటువంటి సందర్భాలు ఉన్నటువంటి ఈ పరిస్థితుల్లో చంద్రబాబునాయుడు గారు, మన ముఖ్యమంత్రిగారు ఇది తెలుగుదేశం పార్టీయొక్క మౌలికమైనటువంటి సిద్ధాంతం, సామాజిక న్యాయం అనేటటువంటి మాటతో, వారి పాదయాత్రల ద్వారా కానీ, ఇతరత్రా కార్యక్రమాల ద్వారా కానీ ఒక చైతన్యాన్ని, ఒక ఆలోచనని

వీటన్నిటిని ప్రజలలో తీసుకురావడం అనేది అషామాషి కాదు. వాటన్నిటిని ఈ రోజు ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ రాష్ట్రానికి వాటన్నిటిని ఒకొక్కటి అమలు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అదేవిధంగా క్రిస్టియన్ మైనారిటీ వాళ్లకి కూడా సంక్షేమ చర్యలు చేపట్టి ఒక బలమైనటువంటి ఒక మంచి రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా  క్రైస్తవ సామాజిక వర్గానికి  కూడా చేస్తున్నటువంటి కృషిని మనం గుర్తించాలి.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కంక్లూడ్.....

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః నేను క్లోజ్ చేస్తాను సార్. అదేవిధంగా క్రైస్తవ సామాజిక వర్గానికి, క్రైస్తవ సోదరులందరికీ ఉపయోగపడేవిధంగా గుంటూరు జిల్లాలో రూ.10కోట్లలతో ఫౌండేషన్ వెయ్యడం, పని ప్రారంభించడం అనేది బహుశా నాకు తెలిసి, నాకు ఉన్నటువంటి ఈ 35సంవత్సరాల రాజకీయ జీవితంలో నేను చూసినంతవరకు  ఎక్కడా ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వాల హయాములో  ముందుకు సాగలేదు. అదేవిధంగా 1986లో నేను శాసనసభ సభ్యుడిగా, మంత్రిగా ఉన్నటువంటి ఆ రోజులలో కూడా పెద్దాయన డాక్టర్ ఎన్టీరామారావు గారు  అమలు చేసిన ఏవైతే  వెల్‌ఫేర్ స్కీమ్స్ ఉన్నాయో, డెవలప్‌మెంట్ స్కీమ్స్ ఉన్నాయో ఈ దళిత, గిరిజన సామాజిక వర్గానికి 50శాతం పైగా ఉన్న ఈ సామాజికవర్గం  యొక్క అభివృద్ధి సంక్షేమం కోసం ఈ  ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్న పరిస్థితి ఉంది.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కంక్లూడ్..

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః తప్పకుండా విధిగా ఖర్చుచేయాలనేటటువంటి ఆలోచనతో ఉన్నారు. ఆ విధంగా జీవోని కూడా విడుదల చేశారు. దరిమిలా  మళ్లీ జీవోని మార్చి ఏదో saturation అన్నటువంటి రీతిలో పరిగెట్టండి, పరిగెట్టేవాడికే నేను అన్నీ ఇస్తానంటే బలహీనుడు, బడుగువర్గాలకు చెందినటువంటి వాళ్లు పరిగెట్టలేం. ఎందుకంటే ఇది saturation అన్నప్పుడు అది ఒక ధర్మసత్రం లాగా అయిపోయింది. ఈ వెల్‌ఫేర్ స్కీమ్‌లు, డెవలప్‌మెంట్ ఇవన్నీ కూడా కుంటుపడ్డాయి. ఈరోజు ఉదాహరణకి ఈ రాష్ట్రంలో షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఉండేది. మేము గడిచినటువంటి 10,15సంవత్సరాల నుంచి అక్కడికి వెళ్లడం మర్చిపోయాం. ఈరోజు తిరిగి మళ్లీ రూ.1000కోట్లతో ఆ కార్పోరేషన్‌ని మళ్లీ రిస్టోర్ చేసుకున్నాం. ఇలాగే ప్రతీఒక్క సామాజికవర్గం యొక్క అభివృద్ధి కోసం ఆ

సామాజిక వర్గాలయొక్క వెనులు బాటు నుంచి తొలగించి వాళ్లకి ఒక ఉన్నతమైనటువంటి ప్రయోజనాలతో కూడుకున్నటువంటి సామాజిక వర్గాలుగా లేకపోతే ప్రజలు అందురూ ముందుకు సాగాలనేటటువంటి ధ్యేయంతో ఏర్పాటు చేసినటువంటి ఈ డిమాండ్స్‌ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇవి డిమాండ్స్ కనుక ఎక్కువ సమయం తీసుకోకూడదు. ఈ సమయం ఇచ్చినటువంటి మీకు ముఖ్యంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అత్యధిక భాగమైనటువంటి సామాజిక వర్గాల తరఫున.......

మిస్టర్ స్పీకర్: డా.ఆకుల సత్యనారాయణ గారూ..

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: ఈ బడుగు బలహీన వర్గాలయొక్క విశాలదృష్టిలో పెట్టుకుని ప్రజెంట్ చేసినటువంటి యనమల రామకృష్ణుడుగారిని, మా మంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: డా.ఆకుల సత్యనారాయణ గారూ..

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: వారిని నడిపిస్తున్నటువంటి ముఖ్యమంత్రిగారికి కూడా అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Akula Satyanarayana garu only10minutes please.

డా. ఆకుల సత్యనారాయణ(రాజమండ్రి నగరం): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదల సంక్షేమం కోసం ఏవిధంగా పనిచేస్తున్నదో, అలాగే కేంద్రప్రభుత్వం అయిన భారతీయ జనతా పార్టీ (NDA) ప్రభుత్వం, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వంలో మా మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ కానీ దేశంలోనే చూస్తే మొట్టమొదటిసారి రైతుల కోసం లేటెస్ట్‌గా వచ్చిన బడ్జెట్‌లో చూస్తే ఏవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన దగ్గర నుంచి నీమ్ కోటెడ్ యూరియా అంటే యూరియా ప్రొడక్షన్ దేశంలోనే ఫస్ట్ టైమ్ 2015లో highest production గా నమోదు అయ్యి, ఆ యూరియా పక్కదారి పట్టకుండా రైతులకి నేరుగా చేరేందుకు వీలుగా మరియువేరే కెమికల్ ఇండస్ట్రీస్‌లో పనికిరాకుండా చెయ్యడానికి గాను వేపపూత పెట్టేవిధంగా ఏదైతే నరేంద్రమోడీ గారు చర్యలు తీసుకున్నారో అందుకనుగుణంగానే ఈసారి రైతులకి ఎవరికీ కూడా యూరియా కొరత లేకుండా దేశంలోనే 2015లో highest production వచ్చింది. అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా ఖరీఫ్‌కి 1.5శాతం ప్రీమియంతో, రబీకి 2శాతం ప్రీమియంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం జరిగింది. అప్పట్లో weather based లేకపోతే ఒక

మండలం, ఒక కేంద్రం కింద అలాగే పంట నష్టం ఒక 50శాతం దాటితేనే వాళ్లకి ఇన్స్యూరెన్స్ అమౌంట్ వచ్చేవిధంగా ఉండేది. కానీ అటువంటివి అన్నీ కూడా తొలగించి ఈరోజు individual రైతు కూడా ఒక ఇన్స్యూరెన్స్ పథకం తీసుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు assist చేసి మొట్టమొదటిసారి రైతులకి నిజంగా పనికి వచ్చే ఇన్స్యూరెన్స్ కింద తీసుకువచ్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారిది. అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా దానిని పూర్తిగా అమలు చేసే దిశగా ప్రయాణం చేస్తోంది. ఏదైతే ఈరోజు పంట కోసిన తరువాత చేలో ఉండగా అనుకోని రీతిలో వర్షంకానీ, లేకపోతే ఇతరత్రా వాతావరణ రీత్యా ఇబ్బందులు వచ్చినా సరే పంట కోసిన 15రోజుల వరకూ post harvest కి కూడా ఏవిధమైన అడ్డంకులు లేకుండా ఇన్స్యూరెన్స్ వచ్చేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

అధ్యక్షా, మీ అందరికీ తెలుసు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళ్లు అయినా సరే బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానం జరుగకుండా సుమారు 40 నుండి 50శాతం పాపులేషన్ ఇవ్వాళ్టికి కూడా ఉన్న సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీగారు ఆనాడు జన్‌ధన్ యోజన అకౌంట్, జీరో బ్యాలెన్స్ అకౌంట్ ఏదైతే స్టార్ట్ చేశారో అది స్టార్ట్ చేసిన తరువాత సుమారు 12కోట్ల బ్యాంకు అకౌంట్లు ఆపరేషన్‌లోకి రావడం, దాని తరువాత పేదలకి ఒక భరోసా కల్గించడానికి వాళ్లకి భద్రత కల్గించడానికి ప్రధానమంత్రి జీవన్ సురక్ష యోజన కానివ్వండి, జీవనజ్యోతి యోజన కానివ్వండి ప్రపంచంలోనే అతి తక్కువ ప్రీమియం కేవలం నెలకి రూ.12లకి ఒక యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ పాలసీని పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిది. అలాగే సంవత్సరానికి రూ.330 లకి లైఫ్ ఇన్స్యూరెన్స్ ఇచ్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదే. అలాగే మీరు చూస్తే ఇంతకుముందు ప్రభుత్వాల మీద అపవాదులు, ఆరోపణలు ఉండేవి. కేవలం వీళ్లు ధనికులకి లేకపోతే ఇండస్ట్రీస్‌కి పనిచేస్తాయని, కానీ బడ్జెట్‌లో చూస్తే పూర్తిగా రైతుల పట్ల కానీ, కార్మికుల పట్ల కానీ, లేదా పేదవారి పట్ల ఏవిధంగా కూడా చర్యలు తీసుకుంటోందన్నది అర్థమవుతుంది.

అలాగే చిరువ్యాపారస్థుల కోసం గతంలో ఎప్పుడూ లేని విధానంగా ముద్రాబ్యాంక్ పెట్టి దేశవ్యాప్తంగా సుమారు లక్షా అరవైనాలుగు వేల మందికి ఏదైతే ముద్రాలోన్ ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థలో ఈరోజు కేవలం 12శాతం వడ్డీకి అంటే కేవలం నూటికి రూపాయి వడ్డీకి చిరువ్యాపారస్తులు, అంటే బ్యాంక్ గుమ్మం కూడా ఎక్కడానికి కష్టపడే వ్యక్తులకి ఏవిధమైన గ్యారెంటీ లేకుండా ముద్రాలోన్ చేసి ఈరోజు చిరువ్యాపారస్థుడికి మొన్న జరిగిన కాల్‌మనీ కానివ్వండి, లేకపోతే అత్యధిక వడ్డీ వసూలు చేసే వడ్డీవ్యాపారస్థుల బారినుంచి రక్షించిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదే అని తెలియజేస్తున్నాను.

అలాగే మన దేశవ్యాప్తంగా దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామ్ జ్యోతి యోజన కింద దేశంలో స్వాతంత్ర్యం వచ్చి 68సంవత్సరాలు అయిన తరువాత కూడా సుమారు 19000గ్రామాలకి ఈనాటికి కూడా కరెంటు లేని వైనం మీ అందరికీ తెలిసిన విషయమే. వాటన్నిటినీ కూడా, ప్రతి గ్రామానికి కూడా ఎలక్ట్రిసిటీ కనెక్షన్ ఉండేవిధంగా అలాగే power for all అంటే అధికారం కాదు, అందరికీ కరెంటు వచ్చేవిధంగా కూడా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ విద్యుదీకరణకి కేంద్రప్రభుత్వం సుమారు రు.1574కోట్లు అలాగే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏవైతే ఈరోజు వచ్చిన పథకాలన్నీ అందిపుచ్చుకొని  మన రాష్ట్రంలో ఉన్న రైతులకి కానివ్వండి, పేదవాళ్లకి కానివ్వండి, దానికి కొంచెం కలిపి కార్మిక సంక్షేమం కార్యక్రమం ఏదైతే ఉందో దానిని మన ముఖ్యమంత్రిగారు రాజమండ్రి పట్టణంలోనే స్టార్ట్ చేశారు. ఎవరైతే లారీడ్రైవర్స్ కానీ ఈ మెకానిక్ ఫీల్డ్‌లో ఉన్నవాళ్లందరికీ కూడా బెనిఫిట్ పొందే విధంగా రూ.5లక్షలు వచ్చే విధంగా చెయ్యడం జరిగింది.

12.50PM (20)

అలాగే చెరకు రైతులు  ఎన్ని కష్టాలు పడుతున్నారో, చక్కెర పరిశ్రమకు ఏవిధమైన ఇబ్బందులు ఉన్నాయో, అవన్నీ కూడా చూసి ethanol blended petrol compulsory చేసి చెరకు రైతుకు సానుకూలతను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలాగే 2015వసంవత్సరంలో దేశంలోనే మొట్ట మొదటిసారిగా  India's highest milk production జరిగింది. అంటే, గ్రామీణా ప్రాంతాలకు గానీ, రైతాంగం పట్ల ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏవిధంగా benefits చూపిస్తున్నాయి.  ఏవిధంగా ఫలితాలు కన్పిస్తున్నాయో కూడా తెలుస్తుంది. ఇంతకు ముందు దేశంలో గత ప్రభుత్వ కాలంలో, ఏడు రోజులకు మించి coal stock ఉండేది కాదు. ఇవాళ ఏదైతే ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక పారదర్శకమైన ఆక్షన్‌లో ప్రొడక్షన్ కూడా 2015లో అత్యధికంగా పెరిగింది. దానితోపాటు ఏ పవర్ ప్లాంట్‌కు కూడా coal shortage లేకుండా 24/7 కరెంటు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నాయి.

ఇంకొక విధంగా చూస్తే, అందరికీ ఆరోగ్యం, అందరికీ ఇళ్లు. దేశంలోనే ఇంతకుముందు ఎన్నడూ లేనట్టుగా కులం లేదు, మతం లేదు. ప్రతి పేదవాడికి గూడు ఉండాలని నరేంద్రమోడీ గారు ఒక స్కీమ్ తీసుకొని హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్ (ప్రధానమంతి ఆవాజ్ యోజన క్రింద)తీసుకొని దేశంలోనే ఇళ్లు లేని వాళ్లు ఉండకూడదని 2022వ సంవత్సరం వరకు అన్న నినాదంతో ముందుకు వచ్చారో మన రాష్ట్ర ప్రభుత్వానికి మన అధికారులు కానీవ్వండీ, మినిస్టర్లు కానీవ్వండీ, active గా ఉండటం వలన 1,93,436 ఇళ్లు మన రాష్ట్ర ప్రభుత్వానికి రావడం జరిగింది. (బెల్) దాని నిమిత్తం సుమారు

3,300కోట్లు రూపాయాలు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, "స్వచ్ఛ భారత్" అనే నినాదం తీసుకువచ్చి సుమారు కోటి 40లక్షల టాయిలెట్స్ కట్టిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని మీకు తెలియజేస్తున్నాను. అలాగే ఎవరైతే ఆడవాళ్లు ఇవాళ వంట చేసేటప్పుడు కట్టెల పోయ్యి మీద ఇబ్బందులు పడుతున్నారో దేశంలోనే మొట్టమొదటిసారిగా అత్యధిక గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చిన ఘనత కూడా ఇక్కడ దీపం కావచ్చు, సిఎస్ఆర్‌లో ఉన్న కేంద్రప్రభుత్వం స్కీమ్ కావచ్చు. మొత్తం అన్నీ కలిపి అత్యధిక గ్యాస్ కనెక్షన్ ఇచ్చినది ఈ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

( ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ నుంచి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

MR.SPEAKER : Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక శాఖ మరియు శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి)ః అధ్యక్షా, కోర్టులో నిన్నటి వరకు జరిగినటువంటి సంఘటన Arguments, counter arguments కు సంబంధించి ఇవాళ judgement ఇచ్చారనేటువంటి ఒక rumour వినిపిస్తున్నది. Because, ఈ హౌస్‌లో ఇచ్చినటువంటి రూలింగ్ మీద కాబట్టి judgement ఈ హౌస్‌కు తెలుసుకునేటువంటి అధికారం ఉంది. మీకు ఏమైనా సమాచారం ఉంటే, తమరు ఏమైనా ఈ హౌస్‌కు తెలియజేస్తే మెంబర్స్ అటు, ఇటు కూడా చాలా anxiety గా ఉన్నారు. ఆ సమాచారం హౌస్‌కు చెబితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ ః అంటే Details of the judgement పూర్తిగా నాకు రాకపోయినా single bench ఇచ్చినటువంటి జడ్జిమెంట్ set aside చేశారనేటువంటిది సమాచారం. (అధికార పక్షం నుంచి చప్పట్లు) ఏమైనప్పటికీ కూడా సమాచారం పూర్తి డిటెయిల్స్ రావల్సి ఉంది. ఏమైనప్పటికీ కూడా హౌస్‌లో ఉన్న అన్ని పార్టీలు అందరు సభ్యులు హౌస్ యొక్క గౌరవాన్ని సార్వభౌమ అధికారం కాపాడుకుంటూ వేరే వ్యవస్థలను గౌరవించుకుంటూ వారి చేత కూడా గౌరవించబడతూ మనం బిజినెస్ చేసుకోవాలి. పాతవి గతం గతః అని చెప్పి మనం ముందుకు సాగాలని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః విశ్వేశ్వర రెడ్డి గారూ. 10 minutes to you, please .

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి(ఉరవకొండ) ః అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ బడ్జెట్ ఒక ప్రధానమైనటువంటి భాగంగా ఉంది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం గురించి ఒక తీవ్రమైన చర్చ జరుగుతుంది. ఇటీవల కేంద్రప్రభుత్వం బడ్జెట్ పెట్టే సందర్భంగా గానీ, అనేక సందర్భాల్లో ప్రధాన మంత్రి మోడీ గారు కూడా దేశంలో తీవ్రమైనటువంటి వ్యవసాయ సంక్షోభం ఉందని,

వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెంచాల్సినటువంటి అవసరం ఉందని చెప్పారు. దీన్ని బట్టి ముఖ్యంగా తెలిసేదేమంటే వ్యవసాయదారులు ఆదాయాలను పెంపు చేసేటువంటి అవసరం ఉంది. వ్యవసాయ ఆదాయానికి ఒక రక్షణ కల్పించాల్సినటువంటి అవసరం ఉందని చెప్పి మాట్లాడటమే కాకుండా ఈసారి కేంద్ర బడ్జెట్‌లో కూడా దాదాపు 36వేల కోట్ల రూపాయలు వ్యవసాయానికి కేటాయించడం జరిగింది. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కూడా తీసుకురావడం జరిగింది. వీటికి కూడా అనేక పరిమితులు ఉన్నప్పటికీ గతంలో కంటే, కొంత వ్యవసాయానికి బడ్జెట్ పెంచడం అనేది చాలా సంతోషకరమైనటువంటి విషయం.

ఇటీవల కాలంలో రైతుల ఆత్మహత్యలకు సంబంధించి సుప్రీంకోర్టులో, హైకోర్టులో తెలంగాణా, ఆంధ్రరాష్ట్రాలకు సంబంధించి మరియు దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఆత్మహత్యలకు సంబంధించి కూడా కోర్టుల్లో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్స్ రావడం వాటికి సంబంధించి కూడా కోర్టులు ప్రభుత్వాలపై వ్యాఖ్యానించడం కూడా జరిగింది. ఈ సందర్భంగా మన ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని పరిరక్షించేటటువంటి విధంగా, వ్యవసాయ సంక్షోభాన్ని గట్టు ఎక్కించేటటువంటి విధంగా ఈసారి ఏమైనా బడ్జెట్ ప్రవేశపెడతారని అనుకున్నాం. ఎందుకంటే, రాష్ట్రంలో గత సంవత్సరం తీవ్రమైనటువంటి కరవు ఏర్పడింది. అంతకుముందు సంవత్సరం కూడా తీవ్రమైన కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. గత సంవత్సరమైతే అసాధారణమైన పరిస్థితులను ఈ రాష్ట్రంలో చూశాం. మొత్తం జీవనదులుగా ఉన్న ప్రాంతాలు వాటికి సాగు అయ్యేటటువంటి వ్యవసాయం కూడా పూర్తిగా దెబ్బతినేటువంటి పరిస్థితులు చూశాం. మనం గతంలో ఎప్పుడూ కూడా చూడని పరిస్థితులు చూశాం. రాష్ట్ర ప్రభుత్వమే దాదాపు 359మండలాలను కరవు, వరద పీడిత ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది. 500మండలాలకు పైగా కరవు తీవ్రంగా ఉంటే ప్రభుత్వం చాలా వడబోసి రెండు విడతలుగా కరవు మండలాలు ప్రకటించింది. రాష్ట్రంలో గ్రోత్ రేట్ల గురించి ఎంత మాట్లాడుకున్నా ఈరోజు సోషియో ఎకనమిక్ సర్వేలో కూడా వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, వ్యవసాయ రంగంలో పంటల సాగు దాదాపు 5లక్షల హెక్టార్లకు తగ్గిపోయిందని, ఇరిగేషన్‌కు సంబంధించి దాదాపు లక్ష నుంచి 2లక్షల హెక్టార్ల వరకు కూడా ఇరిగేటేడ్ ఏరియా తగ్గిపోయిందని, ఒక్క ఆహార ధాన్యాల్లోనే గత సంవత్సరం కంటే 22లక్షల టన్నుల దిగుబడి తగ్గిందని, actual గా మనం అంచనా వేసుకున్న దానికంటే 30లక్షల టన్నుల ఆహార ధాన్యాలు తగ్గిపోయాయని మనందరం కూడా ఒక వైపు అంగీకరిస్తూ ఉన్నాం. ఇంత తీవ్రమైన పరిస్థితి ఉంది. రాష్ట్రంలో దాదాపు 400మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునేటువంటి పరిస్థితి కళ్లముందు కన్పిస్తుంది. ఈ పరిస్థితులో అయినా కనీసం వ్యవసాయాన్ని గట్టెక్కించేటటువంటి

పద్ధతుల్లో, వ్యవసాయదారుల ఆదాయం పెరిగేటటువంటి పద్దతుల్లో ఏదైనా ఆలోచిస్తారేమో అని అనుకుంటుంటే అలా జరగకపోవడం చాలా బాధకరంగా ఉంది. ఈ ప్రభుత్వం కొత్తగా వచ్చినప్పుడు ఆ తొమ్మిది నెలల కాలానికి పెట్టిన వ్యవసాయ బడ్జెటును కూడా ఈరోజు కుదించేటువంటి పరిస్థితి ఉంది. ఈరోజు మొత్తం రాష్ట్ర బడ్జెట్ సైజు దాదాపు పెరిగినప్పటికీ వ్యవసాయానికి సంబంధించి కేవలం 6.82శాతం మాత్రమే అగ్రికల్చర్‌కు కేటాయించారు. అదేవిధంగా ఇరిగేషన్‌కు సంబంధించి కేవలం 7శాతం మాత్రమే కేటాయించడం జరిగింది. ప్రభుత్వం ఈరోజు రైతులకు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెబుతున్నారు. వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపారంగా తీసుకువస్తామని చెబుతున్నారు. అదేవిధంగా ఖర్చులు తగ్గిస్తామని చెబుతున్నారు. అయితే ఈ బడ్జెట్‌లో ఎక్కడ కూడా వ్యవసాయ అభివృద్ధికి అనుగుణంగా చర్యలు చేపట్టినటువంటి పరిస్థితి కనపడ లేదు. రాష్ట్రంలో చాలా దారుణమైనటువంటి పరిస్థితులు ఉన్నాయి. ముఖ్యంగా రైతులకు సంబంధించి ఈరోజు పంటలకు ధరలు రాని పరిస్థితి ఉంది. ఉత్పత్తి ఖర్చులకు సమానంగా ఈరోజు MSPలు లేనటువంటి పరిస్థితి ఉంది. ప్రభుత్వాన్ని నేను ఒక్కటే అడుగుతున్నాను. మన ముఖ్యమంత్రిగారు గానీ, రాష్ట్ర మంత్రులు గానీ దేశ దేశాలు తిరిగివచ్చారు. మరి ఎక్కడకు పోయినా వ్యవసాయ రంగంలో అక్కడ అనుసరిస్తున్న మంచి విధానాలను ఇక్కడ కూడా అనుసరించే చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను. జపాన్‌కు వెళ్లారు. ఈరోజు చైనాలో పెట్టుబడి వ్యయంలో 50శాతం అక్కడ సబ్సిడీగా ఇస్తున్నారు. అలాగే జపాన్‌లాంటి రాష్ట్రాల్లో ఈరోజు consumers కి ఏదైనా భారం పడిందంటే రెట్టింపు నష్టాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తున్నటువంటి పరిస్థితి. ఇట్లాంటివి రాష్ట్ర నాయకులు ఎక్కడైనా చూశారో లేదో గమనించారో లేదో అన్న అనుమానం వస్తుంది. ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసేది ఒక్కటే సార్.

ఈరోజు దాదాపు 1800రూపాయలు పెట్టుబడి ఖర్చు అవుతుందని చెప్పి రాష్ట్ర ప్రభుత్వమే అంగీకరిస్తుంది. కానీ, ఈరోజు MSP ఏమైనా పెరుగుదల జరుగుతుందనేటువంటిపైన రాష్ట్ర ప్రభుత్వం గమనంలోకి తీసుకోవడం లేదు. ఈరోజు శాంతకుమార్ కమిటీ సిఫార్స్‌ల తరువాత FCI సేకరించేటువంటి పద్దతి చూస్తుంటే...... (మైకు కట్ చేయబడింది)

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, మధ్యాహ్నం 1 O' clock అవుతు న్నది. గవర్నమెంట్ తరఫున స్టేట్‌మెంట్ ఇవ్వాలి. తరువాత 2'0 clock కి... రోజూ సాయంత్రం 5గంటల వరకు అంటే ఇబ్బందిగా ఉంది. మూడు రోజులు సెలవు. సభ్యులందరూ కూడా పెందలాడే వెళ్లాలి. ఇంచుమించు స్టేట్‌మెంట్‌కు మరియు ఈ డిమాండ్‌కు ఒకటే relation ఉంది కాబట్టి స్టేట్‌మెంట్ ఇప్పిస్తే బాగుంటుంది.

**మ.1.00 (21)**

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డిః ముఖ్యంగా ఈ రోజు గ్రోత్ రేట్స్ పెరగాలన్నా, అభివృద్ధి సాధించాలన్నా ఈ రాష్ట్రంలో 63 శాతం మంది ఆధారపడిన వ్యవసాయరంగంలో పెట్టుబడులు పెంచకుండా, వ్యవసాయరంగంలో ఆదాయం పెరగకుండా ఏ విధంగా రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందో నాకు అర్థం కావడం లేదు. ఇటువంటి ముఖ్యమైన సబ్జెక్ట్ మీద మాట్లాడడానికి ప్రధాన ప్రతిపక్ష సభ్యులకు తగిన సమయం కూడా ఇవ్వకూడదనుకోవడం చాలా బాధాకరం సార్.

మిస్టర్ స్పీకర్ః నో నో నో.... డోన్ట్ ఇంటరప్ట్ అండ్ డోన్ట్ మిస్ అండర్‌స్టాండ్.... గవర్నర్స్ అడ్రెస్‌పైన జరిగిన చర్చలో మాట్లాడారు. అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో మాట్లాడారు. బడ్జెట్‌పై చర్చలో మాట్లాడారు. ఇప్పుడు డిమాండ్స్ మీద జరుగుతున్న చర్చలో మాట్లాడుతున్నారు కాబట్టి ప్లీజ్ కన్‌క్లూడ్.....

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డిః అప్పుడే కన్‌క్లూడ్ చేయమంటే ఎలా సార్? ఇక ఎందుకు సార్ మాట్లాడడం?

మిస్టర్ స్పీకర్ః అందరు కూడా వాళ్లకిచ్చిన పది నిమిషాల టైమ్‌లో కన్‌క్లూడ్ చేశారు కదా? మీకు కూడా పది నిమిషాల టైమ్ ఇచ్చాం. ప్రతి అంశంపైనా గంటలకొద్దీ మాట్లాడాలనే అనుకుంటారు ఎవరైనా. బట్ ఉయ్ డోన్ట్ హేవ్ దట్ మచ్ ఆఫ్ టైమ్..

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డిః సార్ నేను ఒకటిరెండు ఉదాహరణలు చెప్పదలచుకున్నాను సార్....

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కన్‌క్లూడ్.....

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డిః సార్, ఎమ్ఎస్‌పీకి సంబంధించి ఈ రెండు సంవత్సరాల్లో వరిధాన్యంపై ఎంత పెంచిందనేదానిపై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ఇదేదో విమర్శించడానికి నేను చెప్పడం లేదు. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మనమందరం కన్‌సర్న్ చూపించాల్సిన అవసరముంది. ఇంత దారుణమైన వ్యవసాయ సంక్షోభముంటే, ఇంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే దాని గురించి మనం సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. నేను వెనుకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లా నుండి వచ్చాను. మొత్తం వేరుసెనగపైన ఆధారపడిన ఆర్థిక పరిస్థితి గల జిల్లా మాది. ఈ రెండు సంవత్సరాల కాలంలో వేరుసెనగ మీద ఎమ్ఎస్‌పీ రూ.30 పెరిగితే అంతకంటే ఎక్కువ పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడైనా కేంద్రానికి రెప్రజెంట్ చేసిన పరిస్థితి

ఉందా అని అడుగుతున్నాను. కేంద్రంలో కూడా రాష్ట్రానికి అనుకూలమైన పరిస్థితులున్నా ఒక్క రెప్రజెంటేషన్ అయినా ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి తీరికలేకుండా పోయిందా అని అడుగుతున్నాను. అలాగే ఈ రోజు కాటన్ రైతుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే గతరెండు సంవత్సరాల్లో కాటన్‌కు ఎమ్ఎస్‌పీ వందరూపాయలు మాత్రమే పెరిగింది.

కాని దాని ఉత్పత్తి వ్యయం ఎంత పెరిగిందో ఒకసారి గుర్తించాల్సిన అవసరముంది. అలాగే ఇన్‌ప్లేషన్ ఎంత పెరిగిందో కూడా గమనించాల్సిన అవసరముంది. దానికనుగుణంగా ఎమ్ఎస్‌పీని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద లేదా? దానిపై మనం స్పందిస్తున్నామా లేదా అని ఆలోచించాల్సిన అవసరముంది. ఈరోజు ఉన్న కరవు పరిస్థితుల్లో పత్తి పంట వేసుకున్న రైతులు ఎంతో మోసపోయారు. ఈ రోజు మోన్ శాంటో కంపెనీ యొక్క టెక్నాలజీ ఫెయిలైంది. అట్లాగే బోల్‌గార్డ్ కంపెనీ విత్తనాలను నిరోధించలేక నాలుగైదు వేల కోట్ల రూపాయల మేరకు ఈ రోజు రాష్ట్రంలోని రైతాంగం మోసపోతే మీరేం చేస్తున్నారు? ఇవాళ కర్నాటకలో రైతులు నష్టపోతే అక్కడి ప్రభుత్వం ఈ విషయాల మీద చర్చ చేసింది. దానిపై తీర్మానం చేసింది. కాని ఈ ప్రభుత్వం ఇక్కడ ఏం చేస్తున్నదని నేను అడుగుతున్నాను. అమరావతి గురించి తప్ప పత్తి పంట గురించి, పత్తి రైతుల గురించి గుర్తు రాదా అని నేనడుగుతున్నాను. సార్ నాకు టైమ్ ఇవ్వనంటున్నారు కాని ఒక ముఖ్యమైన విషయం గురించి చెప్పాల్సిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ః యు వర్ టోల్డ్ దట్ యువర్ టైమ్ ఈజ్ లిమిటెడ్....

శ్రీ వై. విశ్వేశ్వర రెడ్డిః అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయం గురించి చెబుతాను. సార్, ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు గురించి మా అనంతపురం జిల్లా పరిస్థితి చెప్పదలచుకున్నాను. మా అనంతపురం జిల్లాలో గత 16 సంవత్సరాల కాలంలో 14 సంవత్సరాలు కరువు వచ్చింది. సంవత్సరానికి మూడు పంటలు పండే జిల్లాలు కొన్ని వుంటే మా అనంతపురం జిల్లాలో 20 సంవత్సరాల కాలంలో రెండు సార్లే పంట పండిన పరిస్థితి ఉంది. ఇన్‌పుట్ సబ్సిడీ కింద ప్రభుత్వం రూ1100 కోట్లు ఇవ్వాలని ఆలోచిస్తున్నది. కాని సీజన్ దాటిపోయినప్పటికీ ఇప్పటివరకు 2014 సంవత్సరానికి సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. 2015సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి వచ్చిన నిధులకు కనీసం మ్యాచింగ్ గ్రాంట్ జతచేసి ఇచ్చే పరిస్థితి కూడా లేదు. మా జిల్లాలో నేను విచారిస్తే ఒక్క రూపాయి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చే పరిస్థితి లేదని చెబుతున్నారు.(బెల్) సార్, కారణమేమంటే ఎన్యూమరేషన్ కూడా చేయడం లేదు. సర్వే కూడా జరపడం లేదు. జిల్లాలోని 63 మండలాలను కూడా

కరువు మండలాలుగా ప్రభుత్వం గుర్తించినప్పటికీ ఇన్‌పుట్ సబ్సిడీ ఎందుకివ్వడం లేదని అడిగితే ఐదు సంవత్సరాల సగటులో 30 శాతం కంటే తక్కువొస్తేనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. (బెల్) సార్, నేను వేరే అంశాల జోలికి వెళ్లడం లేదు..... ఇది వ్యాస్ట్ సబ్జెక్ట్ కాబట్టి నేను అన్ని అంశాలలోకి వెళ్లడం లేదు. మా జిల్లాలో ఒక్క సంవత్సరం కరువు వస్తే కోలుకోవడానికి నాలుగు సంవత్సరాలు పడుతుంది. అలాంటిది 16 సంవత్సరాలలో 14 సంవత్సరాలు కరువు వస్తే కరువులో సగటు తీయడమేమిటి సార్? పోయిన ఐదేళ్లూ కరువు ప్రకటించారు. ప్రతిసంవత్సరం రెండు రెండు బ్యాగులిచ్చారు. మూడవ సంవత్సరం బ్యాగులివ్వకపోతే కరువు రానట్లా సార్? ఎట్లా తీసుకుంటారు సార్? కరువు ప్రాంతాలకు మినహాయింపు ఇవ్వాలి కద సార్? ఈ రాష్ట్రాన్ని కరువురహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామనేవాళ్లు ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో 30 శాతం సగటైనా తీసుకోండి. లేకపోతే రాష్ట్ర సగటైనా తీసుకోండి. లేకపోతే నేషనల్ యావరేజ్ అయినా తీసుకోండి. దానితో లెక్క కట్టండి. కనీసం రూ. ఏడెనిమిది వందల కోట్లైనా రావలసిన మా జిల్లాకు అది ఇవ్వనందువల్ల కేవలం ఇన్సూరెన్స్‌పైన, రుణమాఫీలపైన ఆధారపడవలసిన పరిస్థితి ఉంది. కరువు ప్రాంతాల దీనగాథలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయించవలసిన ఈ అంశం గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరముంది. అదేవిధంగా జిల్లాలో రైతు ఆత్మహత్యలు 400 జరిగితే రిపోర్టులో 45 అని ఇచ్చారు. అది కూడా జగన్ గారు మా జిల్లాలో తిరిగినందుకే ఇచ్చారు.(అధికారపక్షం వైపు నుంచి అభ్యంతరాలు ) మిగిలిన ఆత్మహత్యలకు సంబంధించి....( మైకు ఆగిపోయింది. )

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, తమరు ఇప్పుడే కోర్టు తీర్పును శాసన సభలో అనౌన్స్ చేశారు. ప్రతిపక్షనాయకులు, వారి పార్టీ వాళ్లు ఇంకా నల్లబ్యాడ్జీలను ధరించే వున్నారు. నాకు ఒక అనుమానమేమంటే ఈ తీర్పుకు వ్యతిరేకంగా ఆ నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలియజేస్తున్నారా లేక దేనికి నిరసన తెలియజేస్తునారో చెప్పాలనిమీ ద్వారా తెలియజేస్తున్నాను. (వైసీపీ సభ్యులచే అభ్యంతరాలు)

మిస్టర్ స్పీకర్ః ఓకె.... లీవిట్ టు దెమ్....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఎనర్జీ గ్రాంట్స్ మీద మాట్లాడడానికి పదే పది నిమిషాలు తీసుకుంటాను. ఎక్కువ టైమ్ తీసుకోను......

మిస్టర్ స్పీకర్ః నో.....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, లీడర్ ఆఫ్‌ది అపోజిషన్‌గా గ్రాంట్స్ మీద ఒక పది నిమిషాలు కూడా మాట్లాడనివ్వరా? పది నిమిషాలు టైమ్ కేటాయించకపోతే ఎట్లాసార్?

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ దయచేసి వినండి. మీ సభ్యులు మాకు ఎవరెవరు మాట్లాడతారన్నది పేర్లు ఇచ్చారు. నెక్స్ట్ వర్కింగ్‌డే రోజున మినిస్టర్స్ రిప్లై ఇచ్చేటప్పుడు మీకు అవకాశమొస్తుంది. అప్పుడు మాట్లాడొచ్చు. నేను మీవాళ్లకు చెప్పాను కదా.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః డిమాండ్స్ మీద చర్చను క్లోజ్ చెయ్యలేదు అధ్యక్షా. ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారు. ఆ తరువాత టైమ్ వుంటే డిమాండ్ల మీద మాట్లాడవచ్చు. లేకపోతే ఎల్లుండి మాట్లాడొచ్చు. ఇవాళ వాటర్ డే. చాలా ముఖ్యమైన ప్రపంచ జలదినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తారు. డిమాండ్స్ మీద చర్చను క్లోజ్ చేయలేదు కాబట్టి దయవుంచి ఆ స్టేట్‌మెంట్ తరువాత కూడా మాట్లాడే అవకాశముంటుంది కాబట్టి రేపు కాని, ఎల్లుండి కాని మీకు మాట్లాడడానికి అవకాశమొస్తుంది. దయవుంచి ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంటుకు అవకాశమివ్వాలని సభ్యులందర్నీ కోరుతున్నాను.(వైసీపీ సభ్యులచే అభ్యతరాలు )

మిస్టర్ స్పీకర్ః ఇవ్వాళ ప్రపంచ జలదినోత్సవం కాబట్టి ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఎల్లుండి చర్చ పెట్టినా అందులో ఎనర్జీ కూడా ఉంటుంది కదా? కచ్చితంగా ఉంటుంది కదా?

మిస్టర్ స్పీకర్ః మంత్రులు సమాధానం చెప్పేముందు మీరు మాట్లాడొచ్చు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః ఎనర్జీ కూడా ఉంటుంది కదా?

మిస్టర్ స్పీకర్ః ఉంది. ఈ రోజు ప్రపంచ జలదినోత్సవం. దీనిపైన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రభుత్వం తరఫున ఒక ప్రకటన చేస్తారు.

**మ.1.10 (22)**

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ ప్రపంచ జలదినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ రోజు ఒకసారి ఆలోచిస్తే చాలా సందర్భాలలో మనం అనేక ఉత్సవాలు జరుపుకుంటాం. ఉత్సవం అంటే పండుగ. అదే మాదిరిగా ఎన్నో అర్థాలున్నాయి. సంబరాలు, జాతర అని కూడా అంటాం. మనం సంక్రాంతి, శివరాత్రి పండుగలను ఘనంగా

జరుపుకుంటాం. పుట్టినరోజు, పెళ్లిరోజు చేసుకుంటాం. అలాగే చాలా వేడుకలు జరుపుకుంటాం. అయితే ఈ రోజు మనం చూస్తే ప్రపంచ జలదినోత్సవం మానవాళికి చాలా ముఖ్యం. దీని గురించి ప్రజలలో చైతన్యం తీసుకరావాల్సిన అవసరముంది. అలాంటి చైతన్యం రావాలనుకున్నప్పుడు ప్రతి ఒక్కరూ కూడా ప్రపంచ జల దినోత్సవంలో భాగస్వాములు కావాల్సిన, దీని గురించి మాట్లాడాల్సిన, ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన అవసరముంది. ప్రపంచ జల దినోత్సవం పుట్టుపూర్వోత్తరాలను ఒకసారి చూస్తే మార్చి 22వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ జల దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ దినోత్సవాన్ని మొట్టమొదటిసారిగా 1992లో బ్రెజిల్‌లోని రియో డీజెనిరియో నగరంలో పర్యావరణం, అభివృద్ధిపై చర్చించడంతో అక్కడనుంచి మార్చి 22వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జల దినోత్సవం జరుపుకుంటే బాగుంటుందని ప్రతిపాదన రావడంతో 1993 నుంచి 2015 వరకు వరుసగా, నగరాలకోసం జలాలు, మన జలవనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత, మహిళ–జలం, దాహార్తి నగరాల కోసం జలం, ప్రపంచ జలం సరిపడా ఉందా, భూగర్భ జలం–అదృశ్య వనరు, ప్రతి ఒక్కరు నదీ దిగువ ప్రవాహంలో జీవిస్తారు, 21వ శతాబ్దం కోసం జలం, ఆరోగ్యం కోసం జలం, అభివృద్ధి కోసం జలం, భవిష్యత్తు కోసం జలం, విపత్తుల కోసం జలం, జీవితం కోసం జలం 2005–2015, జలం, సంస్కృతి, జలం కొరతను అధిగమించడం, పారిశుద్ధ్యం, ట్రాన్స్ వాటర్స్, ఆరోగ్యకరమైన ప్రపంచానికి పరిశుభ్ర జలం, నగరాల కోసం జలం : పట్టణ సవాళ్లకు స్పందించడం, జలం – ఆహార భద్రత, జల సహకారం, జలం–ఇంధనం, జలం–సుస్థిర అభివృద్ధిగా నిర్ణయించారు. 2016 కోసం ఇతివృత్తం "జలం–ఉద్యోగాలు". ఈ కాన్సెప్ట్‌లు చూస్తే ఇవన్నీ కూడా నాగరికత చుట్టూ, అభివృద్ధి చుట్టూ తిరుగుతున్నాయి. అదే మాదిరిగా మనకు జీవితంలో అవసరాలకు, జీవనానికి నీటిపైనే ఆధారపడి ఉంటుందని చాలా స్పష్టంగా అర్థమవుతుంది. ఉద్యోగాలు కూడా ఈ జలం పైననే ఆధారపడుతున్నాయి. కానీ ఈరోజు మనమందరం ఇక్కడ దేశ ప్రజలందరూ కూడా ఆలోచించాలి. నీరు లేకపోతే ఒక్క రోజు కూడా జీవించి ఉండలేరు. స్నానం చేయాలన్నా నీరు కావాలి, పంటలు పండాలన్నా, పరిశ్రమలకు నీరు కావాలి. అన్నింటికీ నీరు కావాలి గానీ నీటిని మాత్రం పరిరక్షించడం, నీటిసంరక్షణ కోసం ఎవరూ పనిచేసే పరిస్థితి లేదు. నీటిని సంరక్షించాల్సిన, అందించాల్సిన బాధ్యత కేవలం ప్రభుత్వానిదేననే ఆలోచన ఉంది. ఇది సరైనది కాదు. మనం చేసే తప్పిదాలవల్లనే ఈరోజు మనం ఈ ఇబ్బందులు పడుతున్నాం.

ప్రపంచంలో నాగరికత నదుల పక్కనే ఎక్కడ మొదలైనది? సింధూ నాగరికత నుంచి. ఇతర నాగరికతలు కూడా నదుల పక్కనే మొదలాయ్యాయి. మన రాష్ట్రంలో బ్రిటీష్ పాలనలో ఆర్థర్ కాటన్ దొర గోదావరి నదిపై ధవళేశ్వరం వద్ద బ్రహ్మాండమైన బ్యారేజ్ కట్టారు. దానితో ఉభయ గోదావరి

జిల్లాలలో ప్రతి ఇంట్లో కాటన్ దొర విగ్రహాన్ని పెట్టి పూజిస్తారు. ఆ మహానుభావుడిని దేవుని లాగా కొలిచే పరిస్థితి ఉంది. అదే మాదిరిగా ప్రకాశం బ్యారేజ్ వల్ల కృష్ణా, గుంటూరు జిల్లాలలో నాగరికత పెరిగింది. నెల్లూరులో సంగం బ్యారేజ్, నెల్లూరు బ్యారేజ్‌వల్ల ఆ ప్రాంతమంతా అభివృద్ధి చెందింది. రాయలసీమలో బంగారంలాంటి పంటలు పండే పొలాలున్నాయి కానీ నీరు లేక ఎడారిగా మారిపోయే పరిస్థితి వచ్చింది. అనంతపురం జిల్లాలో కరవు గురించి మనమందరం మాట్లాడుతున్నాం. దేశంలో అత్యంత తక్కువ వర్షపాతం కురిసే జిల్లాలో రెండో జిల్లా అనంతపురం. అనంతపురంలో కరవు గురించి అందరూ ఎడారిగా మారిపోతుందని మాట్లాడుతుంటారు. కానీ ఎడారిగా మారిపోకుండా సస్యశ్యామలం చేయడానికి ఏమి చేయాలో అవి చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం (అధికారపక్ష సభ్యుల చప్పట్లు).

ప్రజలకు ఏదోదో చెప్పి వారిని బెదరగొట్టి పేద అరుపులు అరిస్తే లాభం లేదు. ఎవరైనా సరే సమస్య వచ్చినపుడు ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపించే దిశగా మనం కార్యక్రమాలు చేయగలిగితే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయి. ఈరోజు గర్వంగా చెబుతాను. అనంతపురం జిల్లాలోని ప్రతి పొలానికి నీరందిస్తే బ్రహ్మాండమైన పండ్ల తోటలు వస్తాయి. వరి ధాన్యం కంటె పండ్లతోటలకు ఎక్కువ ఆదాయం వస్తుంది. అలాంటి పండ్లతోటలు మనం సాగుచేయగలిగితే రైతులకు ఆదాయం పెరుగుతుంది. అదే మాదిరిగా వ్యవసాయాధారిత పరిశ్రమలు వస్తాయి. అందులో నాకు ఏమాత్రం అనుమానం లేదు. నేను చెప్పిన విధంగా ప్రజలు సహకరించగలిగితే రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా తయారై ప్రపంచానికే తలమానికంగా తయారవుతుంది. రైతాంగం సగర్వంగా కాలరెత్తుకొని తిరిగే పరిస్థితి వస్తుంది. అందుకని ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నేను కోరేదేమంటే ఈ రోజు నిర్దిష్టమైన ఆలోచనతో ఉన్నాను. ప్రపంచ జల దినోత్సవం కాబట్టి ఉపన్యాసాలు ఇచ్చి ఇంట్లో పడుకోవడమే కాకుండా నిర్దిష్టమైన ఆలోచనతో మనం అందరం పని చేసి మనం అనుకొన్న లక్ష్యాలను చేరుకోగలిగితే మనం ఒక చరిత్రను సృష్టించినవారమవుతాం.

మనం ఎపుడూ కూడా రాయలసీమ గురించి మాట్లాడుతూ వెనుకబడింది, మనం ఏమీ చేయకపోతున్నాం, ఇంకా వెనుకబడిపోతుందని మాట్లాడుతున్నాం. వాటన్నింటికీ పరిష్కార మార్గం, విరుగుడు నీరు మాత్రమే. నీటిని సక్రమంగా నిర్వహించుకోగలిగితే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. అందుకని ఈ ప్రభుత్వం నిర్దిష్టమైన ఆలోచనతో రాబోయే ఐదారు సంవత్సరాలలో రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా తయారుచేయడం ఈ ప్రభుత్వం ముందున్న ఏకైక

ధ్యేయం. ఫోకస్ అప్రోచ్‌తో ఎక్కడా దారి తప్పకుండా, దృష్టి మరల్చకుండా మనం అనుకొన్న పనులు తప్పకుండా చేసి మన వనరులను సృష్టించుకొని కాపాడుకుందాం.

ఆ విధంగా రాష్ట్రంలోని అన్ని పొలాలకు నీరందించాలనే లక్ష్యంలో భాగంగా రికార్డు స్థాయిలో గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేయాలనుకున్నాం. భారతదేశంలో ఏన్నో సంవత్సరాల నుంచి మాట్లాడుతున్నారు కానీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం (అధికారపక్ష సభ్యుల చప్పట్లు). గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం అసాధ్యమని గతంలో ఆలోచించగా ఇపుడు దానిని సాధ్యమని నిరూపించాం. రాబోయే రోజులలో కృష్ణా-పెన్నా నదులు, వంశధార-నాగావళి నదుల అనుసంధానం కూడా జరగాలి. ఒక్కో సంవత్సరం ఒక్కోనదిలో నీటి లభ్యత తక్కువగా ఉంటుంది. ఈ సంవత్సరం కృష్ణా నదిలో నీరు రాలేదు. అపుడు మనం బాధపడుతూ కూర్చుంటే లాభం లేదు. మన ఆలోచనా విధానంతో అవసర మైతే కరవును కూడా ఎదుర్కొని మనం ముందుకు వెళ్లే విధంగా చూడాలి.

అదే మాదిరిగా నీరు-చెట్టు కార్యక్రమం ప్రారంభించాం. ఈ కార్యక్రమం గురించి ప్రజలలో అవగాహన కల్పించి చెరువులలో పూడికతీత తీయడంతోబాటు చెక్‌డ్యామ్‌లు కట్టడం, కాంటూరు కందకాలు తవ్వడంద్వారా నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకున్నాం. దీనిని ఒక ఉద్యమంగా మనం నడిపించాలి. ఈ పథకం మనకు ఎంతో మంచి ఫలితాలు ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇందుకొక ఉదాహరణ ఇస్తున్నాను. చిత్తూరు జిల్లాలో గత 12 సంవత్సరాలుగా సరైన వర్షాలు లేక భూగర్భ జలాలు 1200 నుంచి 1400 అడుగుల లోతుకు పడిపోయాయి.

**1.20 pm (23)**

చిత్తూరు జిల్లాలో నీళ్లు లేక ప్రజలు అవస్త పడ్డారు. ఇటీవల చెరువుల్లో పూడిక తీసాం. చెరువులన్నీ cascading of tanks ఒక చెరువు నుంచి ఇంకొక చెరువుకు ఎక్కడైతే ఎంక్రోచ్‌మెంటు చేశారో అవన్నీ క్లియర్ చేశాం. ఇటీవల వర్షాలు పడితే 30 మీటర్ల లోతున్న భూగర్భ జలాలు, 9 నుంచి 10 మీటర్లకు వచ్చిందంటే 23 మీటర్ల పెరిగిందంటే అది తెలుగుదేశం పార్టీ చూపిన చొరవ.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (మైకు లేకుండా): స్టేట్‌మెంటులో లేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః స్టేట్‌మెంటులో అన్నీ ఉన్నాయి. మీరు మరలా చూసుకోండి. స్టేట్‌మెంటు యొక్క స్ఫూర్తి ముఖ్యం. స్టేట్‌మెంటులో అన్నీ ఉన్నాయి. ఆ లెక్కలు మీరు చూసుకుంటే అర్థమవుతుంది. పంట సంజీవని కార్యక్రమం తీసుకువచ్చాం. ఈ కార్యక్రమం క్రింద ఏవైతే పంట కుంటలు ఉన్నాయో అవన్నీ తీయమన్నాం. దాని వివరాలు కూడా నేను చెబుతాను. పంట సంజీవని క్రింద 5 లక్షల పంట కుంటలు (farm ponds) తవ్వాలని ఒక ప్రోగ్రామ్ క్రింద పెట్టుకోవడం జరిగింది. అయితే నేను గర్వంగా చెబుతున్నాను. 6,50,000 పంట కుంటలను మన రాష్ట్రంలో తవ్వడానికి కేంద్రం అనుమతి ఇచ్చింది. దీని వలన రూ.300 కోట్లు ఖర్చవుతుంది. మొత్తం పది లక్షలు తవ్వాలనుకుంటున్నాం. అందరూ ముందుకు వస్తే పది లక్షలు పూర్తి చేస్తాం. ఈ సంవత్సరం మార్చికి లక్ష పూర్తవుతాయి.

ఈ సభలో కరవు ప్రాంతంలో ఉండే ఎంఎల్ఏలను కోరుతున్నాను. ఒక సంవత్సరం మీరు కష్టపడండి. కరవును అధిగమిద్దాం. పేద అరుపులు వద్దు. నేను అందుకే ప్రతీ ఒక్క రైతు ఫార్మ్ పాండ్స్ తవ్వాలని కోరుతున్నాను. 5 ఎకరాలుంటే ఒకటి, రెండు తవ్వడం అవి కూడా మల్టీ పర్పస్‌లో చేయమంటున్నాం. అంటే 5x5x2, 8x8x2, 10x10x2 ఈ విధంగా మూడు సైజులిచ్చాం. ఎంత డబ్బులౌతుందో అంత డబ్బులిస్తాం. ఒకవేళ పగటిపూట ఎండగా ఉంటే అదే పని రాత్రిళ్లు చేసినా డబ్బులిస్తున్నాం. ఒకవేళ భూమి బాగా గట్టిగా ఉండి కుంటలు తవ్వడానికి కష్టమైతే నీళ్లు తీసుకు వచ్చి తవ్వుకునే వెసులుబాటు ఇస్తున్నాం. ఇవన్నీ చేయడం వలన రేపు రాబోయే వర్షాలను భూగర్భ జలాలుగా మార్చుకుంటారు. అధ్యక్షా, ఒక వినూత్నమైన కార్యక్రమానికి నాంది పలికాం. కొత్తగా రెయిన్ గన్ అని కాన్సెప్ట్ తీసుకుని వచ్చాం. కొంత మంది గన్‌ను మనుషులను చంపడానికి ఉపయోగిస్తుంటే, మేము మాత్రం పంటను కాపాడటానికి ఉపయోగిస్తున్నాం. అది పంట సంజీవని.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు)

కొంత మంది పంట సంజీవని వలన ఏమి జరుగుతుందంటున్నారు. పది లక్షల పంట కుంటలు తవ్వగలిగితే భూగర్భ జలాలు పెరుగుతాయి. అక్కడ నుంచి మొబైల్ పైపు పెట్టుకుని నీళ్లు ఈ కుంటలో వేసి కుంట ఎక్కడికక్కడ ఇంకిపోతుందనుకుంటే ఒక ప్లాస్టిక్ మల్చింగ్ వేసి, అందులో నీళ్లు పెట్టి రెయిన్ గన్ ద్వారా..... రెయిన్ గన్ అనేది మొబైల్ స్ప్రింక్లర్, దీని ద్వారా అంటే ఒక్కో రెయిన్ గన్ ద్వారా 5 నుంచి 6 ఎకరాలకు నీళ్లిచ్చే అవకాశం వస్తుంది. ఈ కాన్సెప్ట్‌ను ఈ సంవత్సరం ఖరీఫ్‌లో తీసుకున్నాం. కరవు వస్తున్నది. అనంతపురంలో కరవు 16 సంవత్సరాల్లో 14 సార్లు వచ్చింది. ఏ విధంగా రైతు

బ్రతకాలని బాధపడే పరిస్థితికి వచ్చాం. ఇది ముఖ్యంగా మెట్ట పైర్లకు ఉపయోగించాలనుకుంటున్నాం. లక్ష ఎకరాలకు అవసరమైన రెయిన్ గన్స్ ఎస్టాబ్లిష్ చేస్తాం. రోజుకి లక్ష ఎకరాలు, అంటే ఆ సీజనులో 40 విడతలు వాడగలిగితే 40 లక్షల ఎకరాలకు ఉపయోగపడుతుంది. ఒక్కొక్కసారి రెండు, మూడు సార్లు నీళ్లు ఇవ్వాల్సి వస్తుంది. ఇది కూడా ఆలోచిస్తే డ్రై స్పెల్..... ఒక నెలలో వర్షం పడుతుంది. మరొక నెలలో వర్షం పడదు. ఆ నెలలో పంట ఎండిపోతుంది. మూడో నెలలో మరలా వర్షం పడుతుంది. ఆ సమయంలో ఒక తడి గానీ, రెండు తడులు గానీనీళ్లివ్వగలిగితే పూర్తిగా పంట వచ్చే అవకాశం వస్తుంది. దాని కోసమే ఈ నూతన కాన్సెప్ట్‌ను తీసుకు వచ్చాం. ఈ ప్రభుత్వం ఒకటే ఆలోచిస్తున్నది. ప్రతీ ఒక్క నీటి బొట్టునూ సద్వినియోగం చేయాలి. మనకు పడే వర్షాన్ని మనం సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి.

రెండోది ఎక్కడికక్కడ నదుల అనుసంధానం జరగాలి. మూడోది నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ పెట్టుకోవడం, ఒక ఎకరాకు వాడే నీళ్లను 2.5 ఎకరాలు, 3 ఎకరాలకు ఉపయోగించే పరిస్థితి వస్తుంది. దేనికి, ఏ విధంగా ఖర్చు పెట్టామని అనుకున్నప్పుడు ఈ రెండు సంవత్సరాల్లో రూ.12,000 కోట్లు ఖర్చు పెట్టాం. రూ.2000 కోట్లు రూరల్ డెవలప్‌మెంటులో NREGA గానీ మిగిలినవి గానీ ఖర్చు పెట్టాం. రూ.14000 కోట్లు ఖర్చు పెట్టి ఇప్పటి వరకూ మేజర్ ఇరిగేషన్‌లో 14,26,000 ఎకరాలు అదనంగా తీసుకు వచ్చాం. గ్యాప్ ఆయకట్టు స్థిరీకరణ 13,08,000 ఎకరాలు చేశాం. కొత్తగా 1,18,000 ఎకరాల ఆయకట్టు తీసుకు రాగలిగాం. మైనర్ ఇరిగేషన్‌లో 0.28 లక్షల ఎకరాలు తీసుకు వచ్చాం. కరవు ఉన్నా దానిని అధిగమించాం. లిఫ్టు ఇరిగేషన్ కింద మొత్తం లిఫ్టులన్నీ రిపేర్ చేయించాం. 2,61,000 ఎకరాలు తీసుకుని వచ్చాం. మొత్తం కొత్తగా ఆయకట్టు గానీ, స్థిరీకరణ గానీ 17,15,000 ఎకరాలకు నీళ్లివ్వగలిగామని గర్వంగా ఈ సభద్వారా ప్రజలకు తెలియచేస్తున్నాను.

చేయవలసిన పని చాలా ఉంది. మొత్తం మన రాష్ట్రంలో సేద్యయోగ్యమైన భూములు 3 కోట్ల 95 లక్షల ఎకరాలున్నాయి. మొత్తం సాగు చేసుకునే పొలం 1 కోటి 99 లక్షల ఎకరాలున్నాయి. ఇప్పటివరకూ సాగునీటి సదుపాయం కల్పించిన పొలం ఒక కోటి లక్ష ఎకరాలు. వాటిలో కూడా చివరి భూములకు నీళ్లు పోకుండా ఇబ్బంది పడుతున్నారు. దానిని కూడా చేయవలసిన అవసరముంది. ఇంకా మనం సాగు చేసుకోవడానికి అవకాశం ఉండేది 98 లక్షల ఎకరాలు. దీనికోసం మన దగ్గర 40 భారీ, మధ్య తరహా, చిన్న తరహా నదులున్నాయి. గోదావరి, కృష్ణా, పెన్నా లాంటి నదులున్నాయి.

అంతర్‌రాష్ట్ర నదులున్నాయి. కొన్ని నీళ్లు కొన్ని సంవత్సరాల్లో సముద్రంలోకి పోతున్నాయి. ఈ సంవత్సరం శ్రీశైలంలో నీటి ఎద్దడి ఉంది. మొత్తం శ్రీశైలానికి 66 టిఎంసీలు వచ్చాయి. ఆ నీళ్లతో నాగార్జున సాగర్ గానీ, శ్రీశైలం గానీ కరవు ప్రాంతానికి నీళ్లు ఇవ్వాల్సిన అవసరముంది. తాగునీరు కూడా ఇవ్వాలి. చాలా ఇబ్బందులున్నాయి. ఆరోజు ఈ ప్రభుత్వం ఎన్నికైన సందర్భంలో ప్రధాన మంత్రిగా నరేంద్రమోడీ గారు ఎన్నికైన తొలిరోజునే ఆయనను కలిసి చాలా స్పష్టంగా రిక్వెస్ట్ చేశాం. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే ఏడు మండలాలు ఏవైతే ముంపుకు గురవుతున్నాయో అవి ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వాలని చాలా స్పష్టంగా ఆయనను కోరిన వెంటనే మొదటి కేబినెట్‌లో పార్లమెంటు సమావేశాలు నిర్వహించక ముందు ఒక ఆర్డినెన్స్ తీసుకు వచ్చి 7 మండలాలు మనకు ఇచ్చారు. కాబట్టి సీలేరు మనకు వచ్చే పరిస్థితి వచ్చింది. తద్వారా ఈ సంవత్సరం గోదావరి డెల్టాలో ఇబ్బంది ఉన్నా 8 లక్షల 69 వేల ఎకరాలకు నీళ్లిచ్చి ప్రతీ ఒక్క ఎకరా పంట పొలాన్ని కాపాడగలిగాం. పోయిన సంవత్సరం హంద్రీనీవా ద్వారా 16 టిఎంసీలు ఇచ్చాం. ఈ సంవత్సరం 8 టిఎంసీలు ఇచ్చాం. తోటపల్లి రిజర్వాయర్‌కు తేది 06.11.2003న నేనే ఫౌండేషన్ వేశాను. తిరిగి తేది.10.09.2015 లో నేనే మరలా ఇనాగరేట్ చేసి 70,000 ఎకరాలకు నీళ్లిచ్చాం. ఇంకా మిగిలిన పొలానికి ఈ సంవత్సరం పూర్తిగా నీళ్లిచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ సందర్భంగా ఈ సభ ద్వారా ప్రతీ ఒక్కరిని ఒకటే కోరుతున్నాను. ఈ ప్రభుత్వం ఒక దృఢసంకల్పంతో ఆలోచిస్తున్నది. ఆ దృఢ సంకల్పం ఏమిటంటే వర్షాకాలం కంటే ముందు భూగర్భ జలాలు -8 మీటర్లలో ఉండాలి.

**1.30 pm (24)**

వర్షాకాలం తర్వాత భూగర్భ జలాలు మైనస్ 3 మీటర్‌లో ఉండాలి. ఒక్క మీటర్ నీళ్లు గనుక పెంచుకోగలిగితే 90 టిఎంసి నీళ్లు అదనంగా భూమిలో పెంచుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి దీనిని ఒక ఉద్యమంగా తీసుకుపోవడం కోసం ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉంది. అందుకనే ఈరోజు మీరు ఆలోచిస్తే, గడచిన ప్రభుత్వాలు ఒక ప్రాధాన్యత లేకుండా పనులు చేశారు. ఎక్కడిక్కడ రాష్ట్రంలో పనులు మాత్రం కాలేదు డబ్బులు మాత్రం ఇచ్చారు. ఫలితాలు ఏ మాత్రం రాలేదు. అన్నీ ఇబ్బందులొచ్చాయి. ఈ ప్రభుత్వం ఒక ఫోకస్ అప్రోచ్ తీసుకున్నాం. ఏడు ప్రాజెక్టుల్ని, బిఆర్‌ఆర్ వంశధార ఫేజ్-2 స్టేజ్-2, తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టు, పోలవరం ఆర్‌ఎంసి, పోలవరం ఎల్‌ఎంసి, పట్టిసీమ ఎత్తిపోతల పథకం, పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, కెఆర్‌ఆర్ గుండ్లకమ్మ రిజర్వాయర్, జిఎన్‌ఎస్‌ఎస్ ఫేజ్-1 మరియు ఫేజ్-2, హంద్రీనీవా సుజల స్రవంతి. ఇవన్నీ కూడా ప్రాధాన్యతా క్రమంలో తీసుకున్నాము. ఈరోజు బిఆర్‌ఆర్ వంశధార ప్రాజెక్టును మీరు చూస్తే, దీనికి 33.70 కిలో

మీటర్ల దూరం తీయాలి. సింగిడి, పారాపురం దగ్గర రెండు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లతో దీనిని అనుసంధానం చేయాల్సిన అవసరం ఉంది. తొమ్మిది మండలాల్లో 225 గ్రామాల్లో 45 వేల ఎకరాలకు నీళ్లిచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు రూ.595 కోట్లు ఖర్చు పెట్టాము. 12/2016కి పూర్తి చేయాలనుకుంటున్నాం. ఇక్కడ కూడా ఇంతకు ముందున్న నాయకులు ఇష్టానుసారంగా చేసి ల్యాండ్ ఎక్విజిషన్ విషయంలో అవకతవకలు జరిగి, లేనిపోని సమస్యలు వచ్చాయి. మంత్రులను, జిల్లా కలెక్టర్‌ను నేను కోరాను, అక్కడ రైతుల భూమికి లిబరల్‌గా న్యాయమైన పరిహారాన్ని ఇచ్చి పూర్తిగా ల్యాండ్ తీసుకొని, వెంటనే ఈ ప్రాజెక్టును పూర్తి చేయగలిగితే, వెనుకబడిన ప్రాంతమైన శ్రీకాకుళం జిల్లా సస్యశ్యామలమవుతుంది, దానికి శ్రీకారం చుడతామని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. ఇది కంప్లీట్ అయితే హీర మండలం రిజర్వాయర్ ఉంది, హైలెవల్ కెనాల్ గానీ వంశధారనదికి క్రాస్ చేయగలిగితే, దీని మీద రూ.1070 కోట్లు ఖర్చు పెట్టాలి, 112 కిలో మీటర్ల కాలువ తీయాలి, ఒక 75 వేల ఎకరాలకు, సోంపేట ఇచ్చాపురం ప్రాంతాలకు నీళ్లిచ్చే పరిస్థితి వస్తుంది. దీనికి రెండు రిజర్వాయర్లు కావాలి. దీనికి సంబంధించి ఎస్టిమేషన్స్ కూడా చేశాం. పెద్దలొగిడి రిజర్వాయర్, హంససరళి రిజర్వాయర్ ఈ రెండు కూడా ఇప్పటికే ఇన్‌వెస్టిగేషన్ చేశాం. ఈ రెండు రాగలిగితే శ్రీకాకుళం జిల్లాకు ఎనలేని ప్రయోజనాలు చేకూరతాయి. తోటపల్లి గురించి ఇప్పుడే చెప్పాను. లక్షా 84 వేల ఎకరాలకు నీళ్లివ్వాలి. పోయిన సంవత్సరం 70 వేల ఎకరాలకు ఇచ్చాం. ఈ సంవత్సరం జూన్ లోపల అక్కడి కాలువలను పూర్తి చేసి ప్రతి ఒక్క ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. గజపతినగరం దగ్గర మాత్రం ఇంకొక ఆరు మండలాల్లో 15 వేల ఎకరాలు రావాలి దానిపైన కూడా ఒక నిర్దిష్టమైన టైమ్ బౌండ్ ప్రోగ్రాం ఇచ్చి, 10వ నెలకు పూర్తి చేయమని ఆదేశాలిచ్చాం.

అదే మాదిరిగా పోలవరంలో మీరు చూస్తే, ఆర్ఎంసి మొన్ననే మనం ఉపయోగించుకున్నాం. పట్టిసీమ నీళ్ల ద్వారా ఆర్ఎంసి టెంపరరీగా అన్ని పనులను పూర్తి చేసి 8 టిఎంసిలు కృష్ణానదికి తీసుకొచ్చాం. రూ.2500 కోట్లు విలువ చేసే పంటను మనం కాపాడుకోగలిగాము. అయితే ఈ సంవత్సరం 177 కిలో మీటర్లు ఉంది. దీనికి అన్నీ కూడా 251 స్రక్చర్లు ఉన్నాయి. ఇందులో 122 పూర్తయ్యాయి. జూన్ 2016కి పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. పోలవరం ఎడమ కాలువ, ఎందుకంటే ఇక్కడ లిఫ్ట్ ఉంది, అక్కడ లిఫ్ట్ రావడానికి, నీళ్లు రావడానికి కొంత లేటైనా పనులన్నీ పూర్తి చేయమన్నాం. 181 కిలో మీటర్లు ఉంది. ఇది పూర్తిగా ఈస్ట్ గోదావరి, విశాఖపట్నం పూర్తిగా చేయాల్సిన అవసరం ఉంది. అదే మాదిరిగా ఈరోజు చూస్తే 406 కట్టడాలకు 98 పూర్తయ్యాయి. ఇవి కూడా వీలైనంత తొందరలోనే ఈ సంవత్సరం చివరకు

గానీ, వచ్చే సంవత్సరానికి గానీ పూర్తి చేస్తాం. పట్టిసీమ 240 క్యూసెక్స్ 8500 క్యూసెక్స్ నీళ్లు, మొత్తం చూసినప్పుడు 24 పంపులు ఇవి, ఒక్కొక్క పంపు విడుదల చేసేది 10 క్యూసెక్స్ అంటే 354 క్యూసెక్స్ నీళ్లిస్తుంది. మొత్తం మార్చి లోపల పూర్తి చేయాలనుకున్నాం. ఇదొక చరిత్ర. మార్చి లోపల ఈ ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కింది. 85 టిఎంసిల నీళ్లు ఇన్ బిట్‌వీన్ వచ్చే నీళ్లు ఒక 15 నుండి 20 టిఎంసిలు ఉంటుంది. ఆ విధంగా 100 టిఎంసిల నీళ్లను కృష్ణా డెల్టాకు తీసుకొస్తే, కృష్ణా డెల్టాకు వాడే నీళ్లు నాగార్జున సాగర్ పై నుండి శ్రీశైలం, ఇక్కడ నిల్వ చేసుకొని, రాయలసీమలో ఉండే అన్ని రిజర్వాయర్లకు ఇవ్వగలిగితే, రాయలసీమ సస్యశ్యామలమయ్యే పరిస్థితి వస్తుంది. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తే ప్రకాశం జిల్లాకు ఉపయోగపడుతుంది. ఇక్కడ మీరు చూసినప్పుడు పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు. 05.03.1996లో నేనే ఫౌండేషన్ వేశాను. ఇంత వరకు ఈ ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ ప్రాజెక్టు వల్ల 30 మండలాల్లో 15.25 లక్షల మందికి నీళ్లొచ్చే అవకాశం ఉంటుంది. 4 లక్షల 47 వేల ఎకరాలకు నీళ్లొస్తాయ్. రూ.5150 కోట్లు ఖర్చు పెట్టాలి. ఇది గానీ సకాలంలో పూర్తి చేసివుంటే ప్రకాశం, నెల్లూరు, కడప ఈ మూడు జిల్లాలకు నీళ్లు వచ్చేవి. టన్నెల్స్‌లో కూడా సరిగ్గా పని చేయలేకపోయారు. దీనికి కూడా టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టాం. 1253 కట్టడాలకు గాను 200 లకు పైగా పూర్తి చేశాం. ఆ నీళ్లొచ్చే లోపలే అన్ని పనులను పూర్తి చేయాలనుకుంటున్నాం. టన్నెల్-1 ద్వారా 12.82 కిలో మీటర్లు టన్నెల్ తీయాలి, ఇప్పటికే 12.75 కిలో మీటర్లు పూర్తయ్యింది. టన్నెల్-2 అయితే 18.82 కిలో మీటర్లకు గాను 9.35 కిలో మీటర్లు పూర్తి చేశాం. రెండుమూడు మెషిన్లను పంపడానికి వీల్లేదు. ఆ మెషిన్‌నే స్ట్రీమ్‌లైన్ చేసి వీలైనంత తొందరలో దీనిని పూర్తి చేయాలని చూస్తున్నాం. 2017-18 సంవత్సరానికి దీనిని పూర్తి చేయాలనే ఒక నిర్ధిష్టమైన టార్గెట్‌ని పెట్టుకున్నాం. అదేమాదిరిగా గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టును 19.11.2003లో, రూ.600 కోట్ల ప్రాజెక్టు, ఆరోజు చేస్తే 80 వేల ఎకరాలకు నీళ్ళొచ్చేవి. ఇప్పటివరకు పూర్తి కాకుండా ఉంటే, పోయిన సంవత్సరం 60 వేల ఎకరాలకు నీళ్లిచ్చాం. ఈ సంవత్సరం పూర్తి చేస్తున్నాం. గాలేరునగరి ద్వారా 640 గ్రామాలకు నీళ్లొస్తాయి 5 లక్షల మందికి త్రాగేదానికి నీళ్లిచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో దీనికి నీళ్లిచే అవకాశం ఉంది. 38 టిఎంసీల నీళ్లను తీసుకుపోయే అవకాశం ఉంది. మొదటి దశ 35 వేల ఎకరాలు రెండో దశ 2 లక్షల 25 వేల ఎకరాలకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. మొదటి దశ 88 శాతం పూర్తయ్యింది. రాబోయే సంవత్సరంలో ఎట్టి పరిస్థితుల్లో ఈ నీళ్లు గండికోట రిజర్వాయర్‌కి వెళ్లవలసిన అవసరం ఉంది. తప్పకుండా నీళ్లు తీసుకుపోయే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఇది పూర్తయితే చాలావరకు కడప జిల్లా బాగుపడుతుంది. కడప జిల్లాలో చాలా ప్రాంతాల్లో కరువు ఉంది. గాలేరు నగరి మొదటి ఫేజ్ గనుక

పూర్తయితే కడప జిల్లాకు చాలావరకు ఉపయోగపడే పరిస్థితి వస్తుంది. ఫేజ్-2ను తీసుకుపోతే తిరుపతి నుంచి గాలేరునగరి వరకు నీళ్లు పోయే అవకాశం ఉంది. దానికి కూడా కృషి చేస్తామని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. హంద్రీనీవా 1987లో నందమూరి తారక రామారావు గారు ఆ రోజు ఫౌండేషన్ వేసిన ప్రాజెక్ట్ ఇది. ఈరోజు ఈ ప్రాజెక్టులన్నీ వచ్చాయంటే దూరదృష్టితో ఆ మహానాయకుడు చూపించిన స్ఫూర్తి. 09.07.1999 నాడు నేనే ఉరవకొండ దగ్గర మళ్లా ఒక ఫౌండేషన్ వేసినా ఆ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. 40 టిఎంసిల వరద నీరు రాయలసీమ నాలుగు జిల్లాలకు తీసుకెళతాం. 6 లక్షల ఎకరాలకు నీళ్లిచే అవకాశం వస్తుంది. 33 లక్షల మందికి త్రాగునీరు ఇచ్చే అవకాశం ఉంది. ఇది కూడా 120 రోజులు, వరద రోజుల్లో ఈ నీళ్లు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. ఈ ఎత్తిపోతలను మీరు చూస్తే 369 మీటర్లు మొత్తం మనకు ఎత్తిపోతలు ఉన్నాయి. మొదటి దశలో 8 స్టేజీల్లో తీసుకుపోవాలి. రెండో దశలో 4 స్టేజీల్లో తీసుకెళతాం. ఇవన్నీ కూడా చూస్తే కొన్ని టన్నెల్స్ ఉన్నాయి. అయిదు టన్నెల్స్ 13.05 కిలో మీటర్లు ఉంది. 8 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను కూడా నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది. 565 కిలో మీటర్ల కాలువను కూడా తీసుకుపోవాల్సిన అవసరం ఉంది.

**మ.1.40, (25)**

ఎనిమిది బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్‌ను కూడా నిర్మించుకోవాల్సిన అవసరముంది. కాలువ కూడా 555 కిలోమీటర్లు, 565 కిలోమీటర్ల దూరంలో కాలువ నిర్మాణం కూడా చేయవల్సిన అవసరముంది. మొదటి దశ క్రింద పనులు చాలా ముమ్మరంగా పూర్తయినాయి. కృష్ణగిరి రిజర్వాయర్ గానీ, పత్తికొండ రిజర్వాయర్ గానీ, జీడిపల్లి రిజర్వాయర్ గానీ, గొల్లపల్లి, మారాల, చర్లపల్లి, శ్రీనివాసపురం మరియు అడవిపల్లి. ఇవన్నీ కూడా పూర్తిచేశాం. రాబోయే సంవత్సరం చివరి భూములకు నీరిచ్చే పరిస్థితి ఉంటుంది. చిత్తూరు జిల్లానే కాదు, అక్కడి నుంచి కుప్పం ఇంకో ప్రక్కన అనంతపురం జిల్లాలోని మడకశిరకు కూడా హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీళ్లు తీసుకుపోయే బాధ్యత, తద్వారా కరవు ప్రాంతాలను ఆదుకునే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

(ఆ సందర్భంలో సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

అదే విధంగా ఆ ప్రాజెక్టు వల్ల కల్గే లాభాలను కూడా మీరు చూసినట్లైతే, మొదటి విడతగా కర్నూలు జిల్లాకు సంబంధించి 80 వేల ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంది. రెండవ విడత ప్రాజెక్టు పనులను సకాలంలో పూర్తిచేసి అనంతపురం జిల్లాలో

2,27,000 ఎకరాలు, కడపలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 4,04,500 ఎకరాలకు నీళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఇవన్నీ కూడా సత్వరమే పూర్తిచేయాల్సిన అవసరముంది. అనుకున్నట్టుగానే నిర్మాణ పనులను కూడా పూర్తిచేస్తామనే విషయాన్ని మీకు నేను తెలియజేస్తున్నాను. ఆ విధంగా సకాలంలో నిర్మాణ పనులు పూర్తికావించి, అన్ని చెరువులకు కనుక నీళ్లివ్వగల్గితే భూగర్భ జలాలు విపరీతంగా పెరుగుతాయి. కరవు ప్రాంతమైన రాయలసీమకు కరువును తట్టుకునే శక్తి వస్తుంది. నీళ్లుంటే రైతాంగం బ్రహ్మాండంగా ముందుకుపోయే పరిస్థితి వస్తుంది. ఒకప్రక్కన ఈ ప్రాజెక్టును ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తూనే, "నీరు - చెట్టు" కార్యక్రమాన్ని ఒక ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఎక్కడికక్కడ చెరువులన్నింటిని అనుసంధానం చేశాం. ఎక్కడికక్కడ "నీరు - చెట్టు" కార్యక్రమం క్రింద పెద్దయెత్తున కార్యక్రమాలను మనం నిర్వహించాం. ఒకప్రక్కన చెరువులకు మరమ్మత్తులు చేయడం, చెక్ డ్యామ్‌లు రిపేర్ చేయడం జరుగుతోంది. గతంలో ఒకసారి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రూ.11 వేల కోట్లు ఆనాడు ప్రభుత్వం ఖర్చు చేసి సమైక్యంగా ఉన్న రాష్ట్రంలో 29 లక్షల ఎకరాల భూమికి సాగునీటిని అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిది.

(ఆ సందర్భంలో సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

అధ్యక్షా, ఈరోజున ఏం చేశారంటే, మొత్తం వ్యవస్థను భ్రష్టు పట్టించారు. వ్యవస్థను సర్వనాశనం చేశారు. అసలు నీటి విషయానికొస్తే, ఈ పది సంవత్సరాలు వర్షాలు పడినప్పటికి కూడా వీళ్లు సరైన శ్రద్ధపెట్టలేదు కాబట్టి నీటికి ఇబ్బందులు వచ్చాయి. ఈరోజున మనం ఆలోచించేది వర్షాలు తక్కువ పడినా తట్టుకునే విధంగా కార్యక్రమాలు చేపట్టడం కోసం ఈ ప్రభుత్వం ముందుకుపోతోంది. రూ.1,224.00 కోట్లు "నీరు - చెట్టు" కార్యక్రమంలో ప్రభుత్వం ఖర్చు చేసింది. అందులో భాగంగా అనేక పనులను చేయడం జరిగింది. నీటి సంరక్షణకు సంబంధించిన కట్టడాలను పెంచడం, అదే విధంగా చెట్లు పెంచే కార్యక్రమం చేయడం, చెక్ డ్యామ్‌లను కొత్తగా నిర్మాణం చేయడం, ఇంకో ప్రక్కన ఊట చెరువులకు మరమ్మత్తులు చేయడం వంటి అనేక కార్యక్రమాలను చేసి ముందుకు పోగల్గాం. ఈరోజున రాష్ట్ర వ్యాప్తంగా 27,207 చెక్ డ్యామ్‌లను రిపేర్లు చేశాం, 98,554 నీటి కుంటలు రాష్ట్ర వ్యాప్తంగా త్రవ్వడం జరిగింది. ఇతర నీటి సంరక్షణ కట్టడాలు 82,029 చేయడం జరిగింది. 167 సాగునీటి ఎత్తిపోతల పథకాలకు రూ. 277.00 కోట్లు ఖర్చు పెట్టి 1,29,950 ఎకరాలకు నీరిచ్చిన ఘనత ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిది.

అధ్యక్షా, ఒక ఆస్తిని క్రియేట్ చేస్తే, ఆ ఆస్తిని ఉపయోగించాలి. వీళ్లు చేసిన పని ఏమిటంటే, ఆస్తిని క్రియేట్ చేస్తే, వీళ్లకు ఎక్కడ ఆదాయం వస్తుందో అక్కడే పనులను చేసి, అసలు లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద పనులు చేయకపోతే, వాటి గురించి పట్టించుకోకపోతే, మళ్లీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటికి మరమ్మత్తులు చేయడం జరిగింది.అయినప్పటికి ఇంకా కొన్ని మిగిలి ఉన్నాయి. ఈ సంవత్సరంలో వాటిని కూడా రిపేర్లు చేయడం జరుగుతుందనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేశాం. 02.05.2015 తేదీ నుంచి 11.05.2015 తేదీ వరకు "నీరు - చెట్టు" కార్యక్రమం నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 11,730 అవగాహన సదస్సులను ఏర్పాటు చేశాం. అదే విధంగా "నీరు - ప్రగతి" కార్యక్రమాన్ని 02.10.2015 తేదీ నుంచి 28.12.2015 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులను ప్రభుత్వం నిర్వహించింది. తద్వారా ప్రజల్లో ఒక చైతన్యం తేవడం కోసం ఎన్ని విధాలుగా ప్రయత్నం చేయాలో, అన్ని విధాలుగా ప్రయత్నం చేసే పరిస్థితికి రావడం జరిగింది.

అధ్యక్షా, భూగర్భ జలాలపైన పెద్దయెత్తున రియల్ టైమ్‌లో మానిటర్ చేసే మెకానిజమ్ తీసుకువచ్చాం. ఆ రియల్ టైమ్‌లో మీరు చూస్తే, రాష్ట్ర వ్యాప్తంగా 1,250 ఫిజియో మీటర్లను ఏర్పాటు చేశాం. నేను ఆ విషయంలో గర్వంగా చెబుతున్నాను. ప్రపంచంలో ఎక్కడైనా ఇటువంటి వ్యవస్థ ఉందా అని మా వాళ్లు వెతికారు. ఈరోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1,250 ఫిజియో మీటర్లను ఉంచి ఏ ఊరిలో ఎంత లోతులో గ్రౌండ్ వాటర్ ఉందో రియల్ టైమ్‌లో గంట గంటకు తెలుసుకునే నిమిత్తం ఆన్‌లైన్‌లో వివరాలను ఉంచడం జరుగుతోంది. ఈ విధానం ప్రపంచంలో ఎక్కడా లేదు. టెక్నాలజీని ఉపయోగించుకుని భూగర్భ జలాలు ఏ మేరకు ఉన్నాయో మెజర్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

అధ్యక్షా, ఈరోజు డేటా ఇది. (ఆ సందర్భంగా సభా నాయకుడి దగ్గర ఉన్న కాగితాలు సభా స్థానం వైపు చూపించారు). 22.03.2016 వ తేది ఉదయం 9.00 గంటల సమయానికి ఉన్న డేటా చెబుతున్నాను. ఈ డేటా చూసినప్పుడు చిత్తూరు జిల్లాలో 30.34 మీటర్ల లోతులో నీరుంటే మే మాసం, 2015న, అదే ఈరోజున 9.00 గంటలకు వచ్చిన డేటా చూస్తే, 2016, మార్చి మాసంలో చూసినట్లైతే 12.09 మీటర్లు స్థాయికి నీటి మట్టాన్ని తీసుకురావడం జరిగింది. అంటే, 18.25 మీటర్లు భూగర్భ జలాలను పెంచగల్గాం. అదేవిధంగా కడప జిల్లాలో 12.23 మీటర్ల మేరకు భూగర్భ జలాలను పెంచగల్గినాం. రాయలసీమలో 9.71 మీటర్లు భూగర్భ జలాలను పెంచాం. కోస్టల్ ఆంధ్రప్రదేశ్‌లో minus 6.1 మీటర్లు భూగర్భ జలాలు వచ్చే పరిస్థితికి వచ్చింది. మొత్తం ఆంధ్రప్రదేశ్ చూస్తే, 2.57 మీటర్లు

మనం పెంచే పరిస్థితికి వచ్చాం. అంటే, ఒక conscious గా మనం ఉండగల్గితే వీటన్నింటి వల్ల ఫలితాలొస్తాయి. ఈరోజున మీరు చూసినప్పుడు రాష్ట్రం మొత్తం మీద 38% ఏరియాలో 3 నుంచి 8 మీటర్ల మేరకు గ్రౌండ్ వాటర్ లభ్యత ఉంది. 13% ఏరియాలో 3 మీటర్ల కంటే తక్కువ గ్రౌండ్ వాటర్ ఉంది. అదే విధంగా 49% ఏరియాలో 8 మీటర్ల కంటే ఎక్కువ గ్రౌండ్ వాటర్ ఉండే పరిస్థితికి వచ్చింది. కొన్ని కొన్ని జిల్లాలను నేను చూశాను. ఈ సంవత్సరం చిత్తూరు జిల్లాలో వర్షాలు కురిసినప్పటికి కూడా జిల్లాలోని పుంగనూరు ప్రాంతాన్ని చూస్తే ఇప్పటికి కూడా దగ్గర దగ్గర 69 మీటర్ల లోతులో నీళ్లు ఉండే పరిస్థితి వచ్చింది. ఒక్కోసారి బాధేస్తోంది. కొన్ని ప్రాంతాల్లో అశ్రద్ధ వల్ల పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వస్తోంది. నెల్లూరు, చిత్తూరు మరియు కడప వంటి మూడు జిల్లాల్లో ఈ సంవత్సరం బాగా excess rain fall వచ్చింది. మరో నాలుగు జిల్లాల్లో శ్రీకాకుళం, గుంటూరు, ప్రకాశం మరియు కర్నూలు జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. మిగిలిన జిల్లాల్లో నార్మల్‌గా వర్షపాతం పడే పరిస్థితి వచ్చింది. నేనందుకనే ఈరోజున ఒకటి ఆలోచించింది. భూగర్భ జలాలను పెంచడమనేదాన్ని ఒక ఉద్యమ స్ఫూర్తితో ఈ ప్రభుత్వం తీసుకోవడం జరుగుతోంది. మనం surface water ను పెంచడమే కాదు. surface water పెంచగల్గిన తరువాత రిజర్వాయర్‌ను నిర్మించుకోగల్గితే కొంత వరకు ఉపయోగపడుతుంది. భూగర్భ జలాలు పెంచగల్గితే, ఉదాహరణకు పదిమీటర్లు పెంచగల్గితే 900 టి.ఎం.సి. నీళ్లు భూమిలో మనం నిల్వ చేసుకునే పరిస్థితి వస్తుంది. అది పెద్దయెత్తున ఉపయోగపడే పరిస్థితి వస్తుంది.

అధ్యక్షా, అదేవిధంగా నదుల అనుసంధానం వల్ల చాలావరకు ఫలితాలు వస్తున్నాయి. దీన్ని ఇంకా ముందుకు తీసుకుపోవాల్సిన అవసరముంది. కడప జిల్లాలోని రాజంపేట నియోజకవర్గం ఇప్పుడే నేను చూస్తున్నాను. ఎమ్మెల్యే తీసుకుని వచ్చి నాకు చూపిస్తే చాలా సంతోషం కల్గింది. కోదండరామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పర్యవేక్షించే నిమిత్తం నేను లాస్ట్ టైమ్ పోయినప్పుడు అక్కడ ప్రజలు అడిగారు. ఒంటిమిట్ట ప్రాంతానికి వెళ్లాం. ఆ రోజున ఆ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శాంక్షన్స్ ప్రభుత్వ పరంగా ఇచ్చిన కారణంగా ఆ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఒక సంవత్సరం లోపు పూర్తిచేసి చూపిస్తామని చెప్పడం జరిగింది. రూ.34.00 కోట్ల విలువచేసే లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అది. దీని వల్ల 17 గ్రామ పంచాయతీలకు లాభం చేకూరుతుంది. తద్వారా 1,500 ఎకరాలకు నీళ్లు వచ్చే పరిస్థితి ఉంటుంది. Indirect గా 3 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈరోజుకు మంజూరు చేసి సంవత్సరం కాకముునుపే ఆ కోదండరామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేసి నిన్నే ట్రయల్‌రన్ వేశారని పేపర్లలో వార్తా కథనాలు వెలువడినప్పుడు నేను చాలా సంతోషపడ్డాను. అందుకు గాను నేను చాలా గర్వపడుతున్నానని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. ఏ ప్రాజెక్ట్ అయినా ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ క్రింద తీసుకుని

నిర్మాణం పూర్తిచేయగల్గితే, కాలపరిమితిలో పనిచేస్తే, పెట్టిన డబ్బులు సద్వినియోగమవుతాయి. తద్వారా మనకు మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది.

అదేవిధంగా ఈరోజు రాష్ట్రంలో ఒకవైపున నదుల అనుసంధానం చేసే కార్యక్రమం చేయడం, మరో వైపున నీటి సంరక్షణ కట్టడాలు పెంచడం, ఏవైతే నిర్మాణాలు, కట్టడాలున్నాయో, వాటిని సకాలంలో నిర్వహించడం జరుగుతోంది. Cascading of tanks, ఒక చెరువు నుంచి ఇంకో చెరువుకు connectivity గానీ, చెరువుల్లో ఉండే పూడికను తీసి, నీళ్లు సులభంగా బయటకు వచ్చే విధంగా చేయడం, ఇంకో వైపున చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, ఎక్కడ నీళ్లుంటే అక్కడ చెక్‌డ్యామ్‌ల నిర్మాణాన్ని చేపట్టడం అవసరం. అలాగే sub surface dams ను నిర్మించడం వంటి పనులు జరగాల్సి ఉంటుంది. ఇంకుడు గుంతలను కూడా ఎక్కువగా త్రవ్వి ఎక్కడికక్కడ భూగర్భ జలాలు భూమిలో ఇంకేట్టుగా చేయడం వంటివి ప్రధానం. పంట సంజీవని క్రింద దగ్గర దగ్గర 10 లక్షలు అని అనుకుంటున్నాం. కనీసం ఈ సంవత్సరం లేదా రాబోయే సంవత్సరంలో 10 లక్షలు టార్గెట్ పెట్టుకుని ఎట్టి పరిస్థితులోనైనా achieve చేయగల్గితే చాలా వరకు ఉపయోగపడుతుంది. రెయిన్‌గన్స్ వంటి ఆధునిక పరికరాలను ఉపయోగించి పెద్దయెత్తున కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరముంది. ఇదే కాకుండా ఈరోజున ఎన్.టి.ఆర్. జలసిరి ద్వారా 1.35 లక్షల బోర్‌వెల్స్‌కి ప్రాధాన్యతనిచ్చాం. అందుకు గాను ప్రభుత్వానికి రూ. 1,830.00 కోట్లు ఖర్చు అవుతుంది.

**1.50PM (26)**

జలఫిరంగులు (రెయిన్‌గన్స్) ద్వారా పెద్దఎత్తున ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. ఇదేకాకుండా ఈరోజు ఎన్‌టి.ఆర్ జలసిరి ద్వారా 1.35లక్షల బోర్‌వెల్స్‌కు ప్రాధాన్య ఇచ్చాం ఇందుకు రూ.1831కోట్లు ఖర్చు అవుతుంది. దీనివల్ల 6.75లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చే పరిస్థితి వస్తుంది. ఇది కాకుండా 7.5లక్షల ఎకరాల్లో స్ప్రింక్లర్ ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్‌ను రాష్ట్రంలో పెద్దఎత్తున ముందుకు తీసుకుపోవాలనుకుంటున్నాం. నిన్ననే బ్యాంకర్స్ మీటింగ్‌లో చర్చించాం. ఈ సంవత్సరం రెండు లక్షల ఎకరాలు ఉంటే, సుమారు ఐదు లక్షల ఎకరాలకు పెంచి స్ప్రింక్లర్ కాని డ్రిప్ ఇరిగేషన్ గాని Dry spell mitigation కోసం, Equipment సిద్ధంగా ఉంచుకోవడం ఎక్కడ వర్షాభావం ఉంటుందో అక్కడ నీళ్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకోగలిగితే, పంటలు పూర్తిగా కాపాడుకునే పరిస్థితులు వస్తాయి. ఇటువంటి కార్యక్రమాలు చేయాలనే ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది.

రాష్ట్రంలో వంశధారా–నాగావళి నదులను అనుసంధానం చేసుకునే అవకాశం ఉంది. మహానది గోదావరి వస్తే మనకు ఉపయోగపడుతుంది. గోదావరి–కృష్ణ, కృష్ణా–పెన్నా, గోదావరి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా అక్కడ మళ్లీ వంశధారా–నాగావళి నదులను అనుసంధానం చేసే పరిస్థితి వస్తుంది. కృష్ణా–పెన్నా కలిపి అక్కడ నుండి పాలార్‌కు, అక్కడ నుండి ఇంకా దిగువకు వెళ్లే అవకాశం వస్తుంది. Smart Water Grid, నేను ఒక్కటే మీ అందరినీ కోరుతున్నాను. ఈరోజు నదుల అనుసంధానం, లిఫ్ట్ ఇరిగేషన్ చాలా ఖర్చుతో కూడుకున్న పని ఎగువ భాగాన వర్షాలు కురిస్తే, ఆ నీటిని దిగువకు తీసుకుపోయి మళ్లీ అక్కడ నుండి ఎగువకు లిఫ్ట్ చేసి తీసుకుపోవాలంటే చాలా energy అవుతుంది.

ప్రతిఒక్కరూ ఆలోచించాల్సింది ఏమంటే ఎక్కడికక్కడ వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలి. అందుకు మనం శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉంది. ఎక్కడికక్కడ అన్ని చెరువుల్లో పూడిక తీయాలి, అన్ని చెరువులకు మరమ్మత్తులు చేయాలి. గొలుసు చెరువుల కింద ఒక చెరువు నుండి ఇంకొక చెరువుకు (Cascading of tanks) నీళ్లు తీసుకొని పోవడం వంటి పనులు చేయగలిగితే చాలా వరకు ఒక చెరువు నిండిన తరువాత మిగిలిన చెరువులన్నీ నిండుతాయి. దానివలన చాలా లాభం వస్తుంది. అయితే, నేను ఒకటే ఆలోచించాను.

మనం నదుల ద్వారా నీళ్లు తీసుకువెళ్లేది ఒక లెవల్‌కు వచ్చిన తరువాత హయ్యస్ట్ లెవల్‌లో ఉండే చెరువుకు నీళ్లు పెట్టుకోగలిగితే, అక్కడ నుండి గ్రావిటీతో ఒక చెరువు నుండి ఇంకొక చెరువుకు నీళ్లు తీసుకుపోగలిగితే అన్ని చెరువులు నిండే పరిస్థితి వస్తుంది. అదే టార్గెట్ ఇరిగేషన్‌కు ఇచ్చాం, ఈ సంవత్సరం ఏ చెరువులో కూడా నీళ్లు లేవనుకోకుండా అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చే బాధ్యత జలవనరుల శాఖను తీసుకోమని చెప్పాం. మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ఉండే ప్రతిఒక్క చెరువుకు నీళ్లు ఇద్దాం. దానివల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. ఆ పనులు పూర్తయిన తరువాత మళ్లీ ఇరిగేషన్‌కు నీళ్లు కావాలంటే పంట కాలువలతో నీరు ఇవ్వచ్చని కూడా చాలా స్పష్టంగా ఆదేశాలిచ్చాం. ఒక స్మార్ట్ గ్రిడ్‌గా తయారు కావాలి. స్మార్ట్ వాటర్ గ్రిడ్‌గా తయారు కావాలి. అందుకు నదుల అనుసంధానం అవసరం. కాని మనకు పడిన ప్రతిఒక్క వర్షపు నీటి చుక్కనూ భూగర్భ జలాలుగా మార్చుకోవాలి. ఏ ఊరిలో వర్షపు నీటిని ఆ ఊరులోనే పొదుపు చేసుకొనే పరిస్థితి రావాలి. పొదుపు చేయగలిగితే నిజమైన స్మార్ట్ వాటర్ గ్రిడ్ తయారవుతుంది. దానివలన మన ఇబ్బందులు పూర్తిగా తొలుగుతాయని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

ఇవన్నీ చేసి రాబోయో సంవత్సరం, రెండు మూడు సంవత్సరాలు మనం కష్టపడితే ఎన్నో సంవత్సరాలుగా బాధపడుతున్న కరువును సమర్ధవంతంగా ఎదుర్కొన్న వాళ్లమవుతాము. నేను ఈ సభద్వారా ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. కరవును చూసి భయపడటం కాదు. మనల్ని చూసి కరవు భయపడే చర్యలు మనం చేపట్టాల్సిన అవసరం ఉంది. ఇది అసాధ్యం కాదు, ఇది సాధ్యమే. ప్రజలకు కావల్సింది ఒకస్ఫూర్తినిచ్చే నాయకత్వం కావాలి. శాసనసభ్యులుగా ఉండే ప్రతి ఒక్కరూ అలాగే స్థానిక ప్రజాప్రతినిధులుగా ఉండే ప్రతిఒక్కరూ ఎక్కడికక్కడ మీరు నిలబడి చెప్పగలిగితే దానివల్ల ప్రజల్లో కూడా చైతన్యం వస్తుంది. నేను అదే ఆశిస్తున్నాను. డబ్బులు ఖర్చుపెట్టడం, విజన్ ఇవ్వడం ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన. నేను అందుకే చెప్పాను పది లక్షల Farm Ponds (పంటసంజీవనిలు) త్రవ్వడానికి, అందుకు అవసరమైన డబ్బులు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఒక ఎకరాపంట ఎండిపోకుండా dry spell వచ్చినా కాపాడటానికి సిద్ధంగా ఉన్నాం.

నదుల అనుసంధానం అన్నది పట్టిసీమ ద్వారా గోదావరి–కృష్ణ నదులను అనుసంధానం చేశాం. అదే స్ఫూర్తితోనే కృష్ణా నుండి పెన్నా నదికి కూడా నీరు తీసుకెళ్లేందుకు ఆలోచిస్తున్నాం. ఇవన్నీ చేయగలిగితే చాలా flexibility వస్తుంది. ఈరోజు ప్రపంచ జల దినోత్సవం, ఈ సందర్భంగా మనందరం ఒక ప్రతిజ్ఞ కూడా చేయవల్సిన అవసరం ఉంది. ప్రతిజ్ఞ చేసి ఆ ప్రతిజ్ఞను మనం అమలు చేయడం కోసం మనం పనిచేయగలిగితే, చాలావరకు ఫలితాలు వస్తాయి. నాకు అన్ని విషయాల కంటే, భవిష్యత్తులో ప్రతిఒక్క గ్రామాన్నీ ఒక స్మార్ట్ వాటర్ గ్రిడ్‌గా తయారు చేసి ఎప్పుడైతే వర్షానికంటే ముందు–8 meters, వర్ష పడిన తరువాత –3 meters నీటి స్థితిని ఉంచుకొని కరవు రహిత రాష్ట్రంగా తయారు చేసి, కరవు పీడిత ప్రాంతాలు ఏమాత్రం ఇబ్బంది పడకుండా చేసి, రైతుల జీవితాల్లో వెలుగును చూడగలిగిన రోజునే నాకు నిజమైన సంతోషం ఉంటుందని మీకు తెలియజేస్తున్నాను. అందుకోసమే ఎక్కడికక్కడ రిజర్వాయర్స్ దగ్గరకు వెళ్లి పడుకున్నాను. నాస్వార్థం కోసం కాదు, పనిని ముమ్మరం చేయడం కోసం ఫోకస్ ఇవ్వడం కోసం, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం కోసం, ప్రజలలో చైతన్యం తీసుకురావడం కోసం, ఈ కార్యక్రమాలు చేశాం. మనందరం బాధపడుతూ కూర్చోవడం కాదు, బాధపడుతూ ఆలోచించడం కాదు, ఇవన్నీ మన చేతుల్లోనే ఉన్నాయి. సమిష్టిగా పనిచేసి చైతన్యంతో ముందుకు పోగలిగితే, శాశ్వతంగా ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

ఈరోజు రైతులకు కావల్సింది లాభసాటిగా వ్యవసాయం ఉండాలి. లాభసాటిగా వ్యవసాయం ఉండాలంటే మంచి విత్తనాలు ఉండాలి. Soil testing, Extension జరగాలి. రైతులు పండించిన పంటల్ని గిట్టుబాటు ధరకు అమ్ముకోగలగాలి. ఒకప్పుడు ఎరువులతోపాటు అన్ని సమస్యలుండేవి. ఆ

సమస్యలన్నింటిని పరిష్కారం చేయగలిగాం. ఇటీవల కేంద్రప్రభుత్వం ఇచ్చిన బీమా పథకం సాయంతో రైతుకు మరికొంత వెసులుబాటు వస్తుంది. ఇవన్నీ చూస్తే నీళ్లు ఒక ఎత్తు. నీళ్లు లేకపోతే వ్యవసాయం జరుగదు. పంటచేతికిరాదు, పంటలు వేసినా మధ్యలో ఎండిపోతే, పెట్టిన పెట్టుబడులు పోతాయి. అందుకోసమే మనందరం ఒక ప్రతిజ్ఞ చేసి ఎంత తొందరగా మనం చేయగలిగితే, రాష్ట్రంలోని ప్రజానీకం కూడా చైతన్యంతో కలిసివస్తే, అంత తొందరగా ఈ సమస్యకు పరిష్కారమార్గం దొరుకుతుంది. దానికి పూర్తిగా సహకరించాల్సిందిగా ప్రతి ఒక్కరినీ కోరుకుంటున్నాను. ఏప్రిల్, మే, జూన్ నెలలోనే పనులు చేసుకోగలుగుతాం, జూన్ తరువాత వర్షాలు పడితే పనులు చేసుకోలేం.

ఎండలున్నా పూర్తిగా పంట కుంటలు త్రవ్వుకోవటం, ఈ సీజన్ లోనే పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసుకోవడం వంటి పనులు పూర్తిచేసుకోగలగాలి. రాబోయే సంవత్సరంలో ముందస్తు అంచనాల మేరకు వర్షాలు పడుతాయి కాని అతివృష్టి కాని, అనావృష్టి కాని ఉండొచ్చు అంటున్నారు. Frequencies పెరిగే అవకాశం ఉంటుందంటున్నారు. ఏ మాత్రం ఇబ్బందులు వచ్చినా కూడా మనం ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. దానికి అందరూ కలసి రావాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటూ "ప్రపంచ జల దినోత్సవం" సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలి. మనందరం ఎన్నో పండుగలు చేసుకుంటున్నాము కాని మానవాళి మనుగడకు ముఖ్యమైన పండుగ ఈ జలదినోత్సవం. దీనిలో అందరూ భాగస్వాములు కావాలని మరొక్కసారి కోరుకుంటూ, భాగస్వాములౌతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, World Water Day సందర్భంగా చర్చ జరుగుతున్నది. ముఖ్యమంత్రి గారు చాల సుదీర్ఘంగా చెప్పారు. నిజంగా ఆయన మాటలు నేను విన్నప్పుడు ఆశ్చర్యం అనిపించింది. ఎందుకంటే ఆయన ప్రాజెక్టుల గురించి చెప్పారు.

**2.00 am (27)**

పులిచింతల ప్రాజెక్టు గాని, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు గాని, పోలవరం కుడి కాలువ గాని, తోటపల్లి గాని, పుష్కరం గాని, వంశధార గాని, తాడిపూడి గాని, గాలేరు నగరి గాని, హంద్రీనీవా గాని, ఈ ప్రాజెక్టులన్నీ కూడా నేను చూసినప్పుడు, చంద్రబాబునాయుడిగారి నోటిలోంచి మాటలు వస్తున్నప్పుడు నిజంగా ఆశ్చర్యమనిపిస్తుంది. (ఈ సందర్భంలో అధికారపక్షం వాళ్లు నీకు అన్నీ ఆశ్చర్యమే అనిపిస్తాయని అన్నారు.) ప్రాజెక్టులు కట్టినవాడు గొప్పవాడా లేకపోతే ప్రాజెక్టులన్నీ పూర్తి అయిపోయిన తర్వాత ప్రాజెక్టుల దగ్గర నీళ్లు ఉన్నప్పుడు గేట్లు ఎత్తుతారు చూడండి ఆ లష్కరు గొప్పవాడా అనేది నాకు అర్థం

కాలేదు. కారణం ఏమంటే అధ్యక్షా, వంశధార ప్రాజెక్టుకు చంద్రబాబునాయుడిగారి హయాంలో రూ.44 కోట్లు ఖర్చు పెడితే రాజశేఖరరెడ్డిగారి హయాంలో రూ.657 కోట్లు ఖర్చు పెడితే దాని తర్వాత రాజశేఖరరెడ్డిగారి మరణాంతరం రూ.138 కోట్లు ఖర్చు పెట్టారు. దాని అంచనా వ్యయం రూ.1242 కోట్లు. తోటపల్లి ప్రాజెక్టుకు అంచనా వ్యయం రూ.527 కోట్లు అయితే, చంద్రబాబునాయుడిగారి హయాంలో పెట్టింది ఎంత అంటే, ఆయనే వెళ్లి శంకుస్థాపన చేశానని కూడా చెప్పుకొచ్చారు, ఆయన హయాంలో పెట్టింది రూ.3 కోట్లు మాత్రమే. తోటపల్లి ప్రాజెక్టుకు అంచనా వ్యయం రూ.527 కోట్లు అయితే, చంద్రబాబునాయుడిగారి హయాంలో 9 సంవత్సరాల కాలంలో ఆయన పెట్టింది రూ.3 కోట్లు. రాజశేఖరరెడ్డిగారి హయాంలో ఖర్చు పెట్టింది రూ.398.88 కోట్లు. (ప్రతిపక్ష సభ్యులచే చప్పట్లు) రాజశేఖరరెడ్డిగారి మరణాంతరం రూ. 51.9 కోట్లు ఖర్చు పెట్టారు. (మైకు నిలిపివేయబడింది.)

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ, ఇదేమి అన్యాయమని, నాకు అర్థం కావడం లేదని, అధికారపక్షం వాళ్లయితే గంటసేపు మాట్లాడవచ్చునా అని వ్యాఖ్యానించారు.)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు తమ సీట్ల వద్ద లేచి నిలబడి, తమ నాయకుడికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

MR.SPEAKER: Yes, Minister for Irrigation.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు(మైలవరం)ః అధ్యక్షా, పని చేసే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ప్రాజెక్టులు ప్రారంభం చేసి, పూర్తి చేసి ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే...

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. Wait for a minute..

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుః ఇవాళ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ ఒక్కళ్లు కూడా దీంట్లో భాగస్వాములవ్వాలని, ఒక పాజిటివ్ దృక్పథంతో ముందుకెళ్లాలని, ఒక మంచి సమాచారంతో గౌరవ ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్‌ను ప్రవేశపెడితే, ఇవాళ లష్కర్లుగా పని

చేస్తున్నారని... అంటే ఎంత చిన్న చూపు అధ్యక్షా? ఇవాళ మీ ఇష్టారాజ్యంగా అవినీతి చేస్తే, ఇవాళ ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా, prioritize చేసుకుని, ప్రాజెక్టులు పూర్తిచేసి, నీళ్లిచ్చిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానిది, నారా చంద్రబాబునాయుడిగారిది.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

MR.SPEAKER: Please be seated.. Please. దయచేసి కూర్చోండి.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుః రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా వాళ్లు కార్యక్రమాలు పెట్టి అవినీతి చేస్తే, మేము ప్రాజెక్టులు పూర్తిచేసి, నీళ్లు ఇచ్చిన చరిత్ర చంద్రబాబునాయుడిగారిదని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, పుష్కరం అంచనా వ్యయం రూ.608 కోట్లు అయితే, చంద్రబాబునాయుడిగారి 9 సంవత్సరాల హయాంలో ఆయన పెట్టింది ఎంతా అంటే రూ.7.6 కోట్లు. రాజశేఖరరెడ్డిగారి హయాంలో రూ.538 కోట్లు, రాజశేఖరరెడ్డిగారి మరణాంతరం రూ. 61.77 కోట్లు. తాటిపూడి అంచనా వ్యయం రూ.467 కోట్లు అయితే, చంద్రబాబునాయుడిగారి 9 సంవత్సరాల హయాంలో ఆయన పెట్టింది రూ.3.23 లక్షలు. అదే రాజశేఖరరెడ్డిగారి హయాంలో రూ.384.64 కోట్లు. రాజశేఖరరెడ్డిగారి మరణాంతరం రూ. 55.19 కోట్లు. వెంకటనగరం అంచనా వ్యయం రూ.124 కోట్లు, రాజశేఖరరెడ్డిగారి హయాంలో రూ.75.54 కోట్లు. రాజశేఖరరెడ్డిగారి మరణాంతరం రూ.8.14 కోట్లు. ముసురుమిల్లి అంచనా వ్యయం రూ.207 కోట్లు, రాజశేఖరరెడ్డిగారి హయాంలో రూ.148.97 కోట్లు, చంద్రబాబునాయుడిగారి హయాంలో పెట్టింది ఏమీ లేదు అధ్యక్షా, పెట్టింది సున్న. రాజశేఖరరెడ్డిగారి మరణాంతరం మళ్లీ రూ.44.58 కోట్లు అక్కడ పెట్టడం జరిగింది. భూపతిపాలెం అంచనా వ్యయం రూ.146 కోట్లు అయితే, చంద్రబాబునాయుడిగారి హయాంలో 9 సంవత్సరాల కాలంలో పెట్టింది ఎంత అంటే రూ.4.98 కోట్లు. రాజశేఖరరెడ్డిగారి హయాంలో రూ.124.34 కోట్లు. (మైకు నిలిపివేయబడింది)

(ఈ సందర్భంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ కాలువ శ్రీనివాసులు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి మైకు లేకుండా వాళ్లకు మాటిమాటికీ మైకు ఎందుకు ఇస్తున్నారని అన్నారు.)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు తమ సీట్ల వద్ద లేచి నిలబడి, తమ నాయకుడికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః కాలువ శ్రీనివాసులగారు.

శ్రీ కాలువ శ్రీనివాసులు(రాయదుర్గం)ః అధ్యక్షా, ఇవాళ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఒక మంచి చర్చ జరుగుతోంది.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. Please wait for a minute..

శ్రీ కాలువ శ్రీనివాసులుః జగన్మోహన్‌రెడ్డిగారికి అంత ఉబలాటం ఉంటే, జలయజ్ఞం మీద చర్చ పెడదాం, శాసన సభ లోపలైనా సరే, బయటైనా సరే. (అధికార పార్టీ సభ్యుల చప్పట్లు) రాజశేఖరరెడ్డిగారి హయాంలో ఈ రాష్ట్రంలో జలయజ్ఞం పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనం ఏ విధంగా దోపిడీ అయ్యిందో, CAG ఎన్నిసార్లు అక్షింతలు వేసిందో, రూ.26,000 కోట్లు ప్రజా ధనాన్ని అప్పనంగా దోపిడీ చేసిన పెద్ద మనుషుల వారసులు ఈరోజు వచ్చి ఈ శాసనసభ సాక్షిగా మేము అంత చేశాం, మేము ఇంత చేశామంటున్నారు. మీ తండ్రిగారు ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చారో ఒకసారి చెప్పండి. ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు? రూ.50,000 కోట్లు ఖర్చుపెట్టి, ఈ రాష్ట్రంలో మీరు అదనంగా తీసుకొచ్చిన సాగు ఎంత అంటే కేవలం 11 లక్షల ఎకరాలు. రూ.58,000 కోట్లు ఎక్కడ? 11 లక్షల ఎకరాల ఆయకట్టు ఎక్కడ? నీళ్లు పారని కాలువల్లో కేవలం అవినీతిని పారించి, ఈరోజు వేల కోట్ల రూపాయలు దోపిడీ చేసి.. పవిత్రమైన ఈరోజు మనం భూగర్భ జలాలను ఎట్లా సంరక్షణ చేసుకోవాలి, నీటిని ఎట్లా సద్వినియోగం చేసుకోవాలి, వెనుకబడిన రాయలసీమని ఎట్లా అభివృద్ధి చేసుకోవాలని మంచి సలహాలు ఇవ్వడం పోయి, ఇవాళ కూడా మళ్లీ పాడిందే పాడి, పాడి, పాడి, పాడి, పాడి మళ్లీ ఆ రోత కథని, పాత కథని మళ్లీ ఒకసారి జనాలకు గుర్తుచేయడం చూస్తే, ఇంతకంటే దారుణం మరొకటి ఉండదు. ప్రతిపక్ష నాయకుడికి నేను దయచేసి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక పవిత్రమైన రోజు, మంచి రోజు, ప్రపంచ జల దినోత్సవం రోజైనా మంచి మాటలు, మంచి సలహాలు ఇవ్వడానికి ఆలోచన చేస్తే బాగుంటుందని మీద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఒక్కొక్కసారి అధికార పక్షం వాళ్ల మాటలు వింటే నాకు ఆశ్చర్యమనిపిస్తోంది. నిజంగా కాంట్రాక్టర్లకు అవసరం లేకపోయినా కూడా EPC Contract ప్రకారం కాంట్రాక్టర్లకు రేట్లు పెంచుకునే వెసులుబాటు లేకపోయినా కూడా జి.ఒ.22, జి.ఒ.63 ఇచ్చేసి, selectively contractors కు లబ్ది చేసే కార్యక్రమం ఎవరు చేశారో అందరికీ తెలుసు. (మైకు నిలిపివేయబడింది)

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ, తను మాట్లాడి 5 నిమిషాలు కూడా కాకముందే అధికారపక్షం వాళ్లకు మైకు ఇస్తున్నారని, మంచి, మానవత్వం ఏమీ లేవా అని అన్నారు.)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు తమ సీట్ల వద్ద లేచి నిలబడి, తమ నాయకుడికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

MR.SPEAKER: Yes, Minister for Irrigation.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు: అధ్యక్షా, ఇష్టా రాజ్యంగా అంచనాలు పెంచి, ప్రాజెక్టులన్నీ గాలికి వదిలేస్తే, జీ.ఒ. నెం.13 కూడా రెండు సంవత్సరాలు గాలిలో పెడితే..

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు: జీ.ఒ. నెం.22, జీ.ఒ. నెం.63 తీసుకొచ్చి, ప్రాజెక్టులన్నీ కూడా క్రమ పద్ధతిలో పెట్టి, ప్రాజెక్టులు పూర్తి చేస్తుంటే, తట్టుకోలేకపోతున్నారు. నేను straight గా అడుగుతున్నాను. జగన్మోహన్‌రెడ్డిని గుండెల మీద చెయ్యేసుకుని దీనికి సమాధానం చెప్పమనండి అధ్యక్షా. ప్రాజెక్టులకు ఎలా అడ్డం పడుతున్నాడో, ఇది మీకు చదివి వినిపిస్తాను.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు: (ఒక పేపర్‌ని చేతిలో పట్టుకుని చదువుతూ) " అధ్యక్షా, ఈరోజు అనగా తేది: 20.02.2016న ఉదయం సదరు గ్రామాన్ని ఖాళీ చేయించటానికి నియమించబడ్డ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మరియు ప్రత్యేక సిబ్బంది సదరు గ్రామ నిర్వాసితుల్ని నూతన ఆర్ అండ్ ఆర్ కాలనీలకి తరలిస్తుండగా శ్రీ తెల్లం బాలరాజు, మాజీ శాసనసభ్యులు మరియు వైఎస్సార్ సిపి నాయకులు మరియు వారి అనుచరులు రామయ్యపేట వెళ్లి, మా సిబ్బందిని ఆపి, మీరు గ్రామాన్ని ఖాళీ చేయించటానికి మేము ఒప్పుకోం. కాదంటే, మీరు ఉద్యోగం ఎలా చేస్తారో చూస్తాం". అధ్యక్షా, పోలవరం పోలీస్ స్టేషన్‌లో ఒక రెవెన్యూ ఎమ్మార్వో ఏదైతే ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వైపు చూస్తూ) నీ మాజీ శాసనసభ్యుడు, నీ పార్టీ తరపున పోటీ చేసిన వ్యక్తి, అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు డ్యామ్ దగ్గర, ఈ పేపర్‌ను మీ దగ్గరకు పంపిస్తున్నాను, (సంబంధిత పేపర్‌ను గౌరవ సభాపతికి అందజేయడమయినది) రికార్డుల్లో ఉండాలి, ఎందుకంటే పోలవరం ప్రాజెక్టు తెలుగువాళ్ల గుండె చప్పుడు. పోలవరం ప్రాజెక్టు పూర్తి అవ్వాలని ప్రతీ ఒక్కరం కూడా కోరుకొంటున్నాము. ఇవాళ ప్రతిపక్షనాయకుడిగా, ఇవాళ రెవెన్యూ సిబ్బందిని ఆ డ్యామ్ సైట్లలో గ్రామాలను ఖాళీ చేయించకుండా సిబ్బందికి అడ్డం పడి, వాళ్లమీద దాడిచేసే ప్రయత్నం చేస్తే, పోలవరం పోలీసు స్టేషన్‌లో కేసు పెడితే, మొన్న నేను చర్చ సందర్భంగా మాట్లాడితే కనీసం సమాధానం చెప్పకుండా పారిపోయిన ఉత్తర కుమారుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, గుండ్లకమ్మ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.592 కోట్లు.

**2.10pm (28)**

అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు తొమ్మిదేళ్ళ కాలంలో ఖర్చు పెట్టింది ఎంత అంటే... (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ ః జగన్మోహన రెడ్డి గారూ, ఒక్క నిమిషం ఉండండి. Please listen. ఇవాళ World Water Day. వాటర్‌ను ఎలా సేవ్ చేసుకోవాలి. సేవ్ చేసుకోవడానికి మార్గాలేమిటని ప్రభుత్వం ప్రకటించింది. వాటర్ డే గురించి మాట్లాడండి, లేకపోతే దాని విధానాల గురించి మాట్లాడండి, లేకపోతే సలహాలు చెప్పండి. దీని మీద చర్చ చేయాలంటే చర్చను ప్రత్యేకంగా పెట్టుకుందురు గానీ. వాటర్ డే పవిత్రతను పోగొట్టవద్దు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః (మైకు లేకుండా) అధ్యక్షా, ఇవన్నీ Water Day కిందకు రావా?

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అభ్యంతరాలు వ్యక్తం చేయబడ్డాయి)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో బిజెపి సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు తమకు మాట్లాడే అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ప్రపంచ జల దినోత్సవం నాడు కూడా రాజకీయ పరమైన కోణంలో ప్రభుత్వం మీద బురద జల్లే కార్యక్రమం చేయడమనేది కరెక్టు కాదు. ఈరోజు ప్రపంచ జల దినోత్సవం. నీటిని ఎంత పవిత్రంగా మనం అభివృద్ధి చేసుకోవాలి? ఎంత పవిత్రంగా దాన్ని చూసుకోవాలి, ఎంత పవిత్రంగా మనం దాన్ని save చేసుకొని.., future generations కి ఉపయోగపడేటట్లు చూసుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరి మీదా ఉంది. అది కాకుండా ప్రాజెక్టు వ్యయం గురించి... ఇప్పుడు ఈ ప్రభుత్వం ఇంత ఖర్చు పెట్టింది, మా ప్రభుత్వం టైమ్‌లో ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టారు... అని వ్యయం ఒక్కటే చెప్తున్నారు గానీ, వారు చేసిన అవినీతి గురించి మాట్లాడడం లేదు. గౌరవ విప్, కాలవ శ్రీనివాసులు గారు అవినీతి గురించి చెప్పడం జరిగింది. అవసరమనుకుంటే, వేరే ఒక ప్రత్యేక ఫోరమ్‌లో దాని గురించి ప్రత్యేకంగా డిస్కస్ చేసుకోవచ్చు. అంతేగానీ, ఈ ప్రపంచ జల దినోత్సవం నాడు ఇటువంటి కార్యక్రమం కాకుండా, నీటి పవిత్రతను గురించి, నీరు భవిష్యత్తులో ఎంత అవసరమో దాని గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి గారిని నేను అభినందిస్తున్నాను. మనం చేయవలసిన ప్రతిజ్ఞను ప్రతీ ఒక్కరూ చేయవలసిన అవసరముందని నేను మీ ద్వారా అందరికీ తెలియజేసుకుంటున్నాను.

(వెల్ మరియు పోడియం వద్దకు వచ్చిన ప్రతిపక్ష సభ్యులు పది నిమిషాలు సమయం ఇవ్వండి సార్, పది నిమిషాల సమయమిస్తే సరిపోతుంది కదా సార్, అంటూ పదే పదే గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు.)

మిస్టర్ స్పీకర్ : పది నిమిషాలు, పదిహేను నిమిషాలు టైమ్ అనేది కాదండీ, please understand, ఇవాళ subject... ప్రపంచ జల దినోత్సవం. అంటే ఇంకా ఎలా ఎక్కువ వాటర్ సేవ్ చేసుకోవచ్చో... మీ సలహాలివ్వండి. నీటిని ఎలా ఉపయోగించుకోవచ్చు అనే సలహాలివ్వండి తప్పితే, subject deviate అయ్యి, ఇంకోరకంగా మాట్లాడితే ప్రజలకు తప్పుడు సంకేతం వెళ్తుంది. మీరు నిజంగా ప్రాజెక్టుల మీద మాట్లాడాలనుకోండి, ప్రత్యేకంగా సబ్జెక్ట్ తీసుకుందామని ఇరిగేషన్ మినిస్టర్ గారు చెప్పారు. దానిమీద తీసుకోండి. నాకు అభ్యంతరం లేదు. కానీ, ఈ ప్రపంచ జల దినోత్సవాన్ని మీరు dilute చేసే విధంగా చేయకూడదని, నేను మీకు సలహా చెప్తున్నాను. Please follow that. World Water Day లో వాటర్‌ను ఎలా వినియోగించుకోవాలి, ఎలా సేవ్ చేసుకోవాలి అనేది మీరు మాట్లాడితే, సూచన చేస్తే బాగుంటుంది.

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మైకు ఇవ్వవలసిందిగా తమ స్థానంలో నిలబడి గౌరవ సభాపతిని కోరసాగారు)

(ఆ సందర్భంలో వెల్ మరియు పోడియం వద్దకు వచ్చిన ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్ళి కూర్చున్నారు)

(అదే సందర్భంలో అధికార పక్ష సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు తమకు మాట్లాడే అవకాశమివ్వాల్సిందిగా కోర సాగారు)

MR. SPEAKER: Yes...

(అధికార పక్ష సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారికి మైకు కనెక్ట్ చేయబడింది)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, ఏ రకంగా ఇస్తున్నారు. ఇంత కంటే అన్యాయమేమైనా ఉందా? ఇంత కంటే మానవత్వం లేని సభ ఏదీ ఉండదు.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు : అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు ఏ పార్టీకి వారసుడు? ఏ ప్రభుత్వానికి వారసుడు? యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. రాజశేఖర రెడ్డి గారు కాంగ్రెస్

ప్రభుత్వానికి ప్రతినిధి, మరి ఏ రకంగా ఇతను ఆ ప్రభుత్వాన్నీ, ఆ ప్రభుత్వ కార్యక్రమాల్నీ మన ప్రభుత్వంతో బేరీజు వేస్తాడు?

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వాళ్ళకు (అధికార పక్షం) సమయమిస్తున్నారు, మాకు మాత్రం సమయం ఇవ్వడం లేదు, ఏంటి అధ్యక్షా ఇది అని గౌరవ సభాపతితో మాట్లాడసాగారు)

ఇది టీ.డి.పి. ప్రభుత్వం. ఆనాడు అది(కాంగ్రెస్) ఒక దోపిడీ ప్రభుత్వం. ప్రజలు గమనిస్తున్నారు.... (మైకు కట్ చేయబడింది)

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి మైకు కనెక్ట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : (ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారినుద్దేశిస్తూ) సమయం ప్రశ్న కాదు. దయచేసి అర్థం చేసుకోండి. మీరు దేని మీద మాట్లాడుతున్నారు? అది relevant? or irrelevant? మీరు ఏ సిగ్నల్ ఇస్తున్నారో కూడా ఆలోచించుకోవాలి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇది relevant కాకుండా ఎలా పోతుంది?

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రాజెక్టుల మీద మాట్లాడారనుకోండీ, ఇరిగేషన్ మినిస్టర్ గారు మాట్లాడుతున్నారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : చంద్రబాబునాయుడు గారు చేసిన కేటాయింపులూ అన్యాయమే. ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తరువాత చేస్తున్న కేటాయింపులూ అన్యాయమే. మరి, ఏరకంగా ఇది రిలవెంట్ కాకుండా పోతుందో నాకైతే అర్థం కావడం లేదు. పోలవరం ప్రాజెక్టు గురించి ఆయన ఇందాక చెప్పారు. చివరకు పట్టిసీమ ప్రాజెక్టుకు సంబంధించిన ఖర్చు కూడా పోలవరం ప్రాజెక్టులోకే చూపెడతారు. చివరకు పట్టిసీమకు ఇంత డబ్బు సపరేటుగా ఖర్చు పెట్టామని కూడా చూపించుకోలేని అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నారు. పట్టిసీమ ఖర్చును కూడా పోలవరం ప్రాజెక్టులోకే చూపెడతారు. మరి అన్యాయం కాకుండా ఎలా పోతుంది? పోలవరం ప్రాజెక్టు పూర్తయితే storage capacity వస్తుంది. Storage capacity పూర్తి అయితేనే, వరద సమయంలో నీళ్ళు store అవుతాయి. వరద సమయంలో

నీళ్ళు store అయితేనే నీళ్ళు లేని సమయంలో కిందకు నీళ్ళు ఇవ్వొచ్చు. ఇది అందరికీ తెలిసిన విషయమే. (బెల్) అప్పుడే కృష్ణా డెల్టా బాగుపడుతుంది. కింద శ్రీశైలంకు నీళ్ళు ఇవ్వొచ్చు.

మిస్టర్ స్పీకర్ ః నో ప్లీజ్, దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః ఏ రకంగా చూసినా అంతే, గాలేరు-నగరి ప్రాజెక్టు, హంద్రీ-నీవా ప్రాజెక్టు... చంద్రబాబునాయుడు గారి కేటాయింపులన్నీ.., పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. హౌస్‌లో ఉన్న సభ్యులందరికీ ఒక నియమం చెప్పాలి. హౌస్‌లో ప్రభుత్వం తరపున ఒక స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు దాని మీద చర్చ ఉండదు. ప్రత్యేక పరిస్థితుల్లో దానిపైన ఒక క్లారిఫికేషన్ అడగడానికి అవకాశం ఉంటుంది. అలా కాకుండా దీన్ని వేరే మార్గంలో చర్చకు తీసుకుపోవడం అనేది కరెక్టు కాదు. మీరు చర్చకు తీసుకువెళ్ళాలంటే ఇరిగేషన్ మినిస్టర్ గారు రెడీగా ఉన్నారు. మీరు ఒక ఫామ్‌లో నోటీసు ఇవ్వండి. దాన్ని చర్చకు తీసుకుందాం. అంతేగానీ, irrelevant గా దీనిమీద చర్చ అనేది సాధ్యం కాదు. ఏదైనా సూచన చెప్పాలంటే చెప్పండి. Otherwise, Oath taking కు వెళ్దాము.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః (మైకు లేకుండా-తమ స్థానంలో లేచి నిలబడి ) అధ్యక్షా, మైకు ఇవ్వండి.

MR. SPEAKER: Yes, confined to the Rule, please.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా, సలహాలు అడుగుతున్నారు... ప్రాజెక్టుల గురించి ఇంతకు ముందు చెప్పాను. ఏరకంగా ఎవరు ఖర్చు పెట్టారన్నది....... ప్రతీ ప్రాజెక్టులోనూ చంద్రబాబు నాయుడు గారు చేసిన ఖర్చును ఇంతకు ముందు చెప్పాను. (మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER: That is O.K. Now, we will go for the Oath taking.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు తమ స్థానంలో నిలబడి మైకు లేకుండా మాట్లాడడం కొనసాగించారు)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి అందరూ చేతులు ముందుకు చాచండి.

(ఆ సందర్భంలో శాసనసభలోని అధికార, ప్రతిపక్ష సభ్యులందరూ తమ తమ స్థానాల్లో లేచి నిలబడి, ప్రమాణం చేయుటకు చేతులు ముందుకు చాచి గౌరవ సభాపతి పలుకులను అనుసరించి ఈ క్రింది విధంగా ప్రతిజ్ఞ చేశారు)

**జల సంరక్షణ ప్రతిజ్ఞ**

**నేను సకల జీవరాశుల మనుగడకు జనవనరులే ప్రాణాధారమని గుర్తించి ప్రతి నీటి బిందువును నా ఆత్మబంధువుగా భావించి నీటి పొదుపులో భాగస్వామినవుతానని, ఒక్క నీటి బిందువును కూడా వృధా చేయనని, భావి తరాల భవిష్యత్ కోసం జల సంరక్షణకు నా వంతు కృషి చేస్తూ, కరవు రహిత రాష్ట్ర నిర్మాణం కోసం పాటుపడతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను.**

MR SPEAKER: Now, the House is adjourned to meet again on Saturday at 9.00 A.M.

(The House then adjourned at 2.17 P.M. to meet again at 9.00 A.M. on Saturday, i.e. 26th March, 2016).